ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
ప్రకాశం 3
జిల్లా వార్తలు
గురువారం 2, మే 2024

రమణీయం.. చెన్నయ్య రథోత్సవం..

మార్కాపురం పట్టణం జై చెన్నకేశవ.. జైజై చెన్నకేశవ.. నామస్మరణతో మార్మోగింది. అంతటా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిభావం ఉప్పొంగింది. శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి రథోత్సవం బుధవారం రమణీయంగా సాగింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాది మంది భక్తులు దేవదేవుడి దివ్యమంగళ రూపాన్ని తిలకించి తరించారు. రథాన్ని లాగి భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా నాలుగు మాడవీధులు భక్తజనులతో నిండిపోయాయి. పలువురు అధికారులు, ప్రముఖులు రథోత్సవంలో పాల్గొన్నారు. - మార్కాపురం వన్‌టౌన్



మార్కాపురంలో రథోత్సవానికి హాజరైన భక్తజనం (ఇన్‌సెట్‌లో) రథంపై శ్రీదేవి, భూదేవి సమేత చెన్నయ్య

ఎండప్రచండం

- నిప్పులకొలిమిలా జిల్లా
- మండిన పశ్చిమం
- అనేక చోట్ల 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రత
- వెలిగండ్లలో 45.93 నమోదు
- అది రాష్ట్రంలోనే రెండో స్థానం
- ఉధృతమైన వడగాడ్పులు
- మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా రోడ్లు



ఒంగోలు (కలెక్టరేట్), మే 1 :వేసవి తారెత్తిస్తోంది. ఉష్ణోగ్రతలు అమాంతం పెరిగిపోతున్నాయి. వడగాడ్పులు ఉధృతమయ్యాయి. రోహిణి కార్తెకు ముందే భానుడు భగభగ మండుతున్నాడు. ముఖ్యంగా పశ్చిమప్రాంతంలో ఎండల తీవ్రత అధికంగా ఉంటోంది. బుధవారం మరింత మండిపోయింది. వెలిగండ్లలో 45.93 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతల్లో అది రెండో స్థానం. దీంతోపాటు జిల్లాలోని ఎక్కువ మండలాల్లో 45 డిగ్రీల వరకూ ఎండ కాచింది. ఒంగోలులో 40 డిగ్రీలు దాటింది. ఉదయం 10 నుంచే సుర్రుమని పిస్తున్న సూర్యుడు మధ్యాహ్నానికి మంటపుట్టిస్తున్నాడు. దీంతో ప్రజలు గడప దాటి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. ఈలోపు పనులను చక్కబెట్టుకుని ఇళ్లకు చేరుతున్నారు. దీంతో ప్రధాన పట్టణాల్లో రోడ్లు మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండల తీవ్రతకు వడగాడ్పులు కూడా తోడవడం, ఉక్కపోత అధికమవడంతో ప్రజలు విలవిల్లాడుతున్నారు.




బుధవారం మధ్యాహ్నం నిర్మానుష్యంగా ఉన్న లాయర్‌పేటలోని ఇందిరాగాంధీ బొమ్మ సెంటర్

అనేక చోట్ల 45 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

జిల్లాలోని అనేక ప్రాంతాల్లో బుధవారం గరిష్ఠ ఉష్ణోగ్రత 45 డిగ్రీలు దాటింది. మాలెపాడులో 45.70, నిప్పట్లపాడు (చీమకుర్తి)లో 45.70, పెద్దబొమ్మలాపురం (దోర్నాల)లో 45.62, అర్వరాయినిపాలెం (కొనకనమిట్ల)లో 45.59, కంభాలపాడు (పొదిలి)లో 45.59, వెస్ట్‌గంగవరం (కురిచేడు)లో 45.50, బోదవాడ (పామూరు)లో 45.50, దర్శిలో 45.49, వెస్ట్ కట్టకిందపల్లి(పామూరు)లో 45.40, మేకలవారిపల్లి (తర్లుబాడు) 45.17 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సీఎస్‌పురంలో 45.15, కనిగిరిలో 45.09, దేకనకొండ(కురిచేడు)లో 45.0, పొదిలిలో 45.09 డిగ్రీల ఎండ కాచింది. అనేక ప్రాంతాల్లో 42 నుంచి 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

4న దర్శిలో చంద్రబాబు సభ



దర్శి, మే 1 : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఈనెల 4వతేదీన దర్శి నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. కూటమి దర్శి అసెంబ్లీ అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వచ్చే శనివారం ఉదయం 9 గంటలకు దర్శిలో బహిరంగసభ నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ తెలిపారు. ఈ సభకు అధికసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని వారు విజ్ఞప్తి చేశారు.

వైద్యశాఖలో డిప్యుటేషన్లు రద్దు

- సూపరింటెండెంట్‌తోపాటు పలువురు ఉద్యోగులు మాతృశాఖకు

ఒంగోలు(కలెక్టరేట్), మే 1 : జిల్లా వైద్యారోగ్యశాఖలో డిప్యుటేషన్‌లను ఉన్నతాధికారులు రద్దు చేశారు. దీంతో డీఎంహెచ్‌వో కార్యాలయ సూపరింటెండెంట్‌తోపాటు పలువురు ఉద్యోగులు తిరిగి మాతృశాఖకు వెళ్లిపోయారు. వైద్యశాఖకు అనుబంధంగా ఉన్న వివిధ విభాగాలకు చెందిన పలువురు ఉద్యోగులు కొన్నేళ్లుగా డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. అయితే కొంతకాలంగా వైద్యశాఖలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులు ఉన్నతాధికారులకు వెళ్లాయి. అయినా వారు డిప్యుటేషన్‌పై కొనసాగుతూ వచ్చారు. డీఎంహెచ్‌వో రాజ్యలక్ష్మీ మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈనేపథ్యంలో సూపరింటెండెంట్ పయ్యావుల శ్రీనివాసరావు మాతృశాఖ అయిన లెప్రసీ కార్యాలయానికి, ఇతర ఉద్యోగులు వారి శాఖలకు వెళ్లిపోయినట్లు తెలిసింది.

ఏడిపింఛన్



- బ్యాంకు ఖాతాల్లో జమ విషయం తెలియక సచివాలయాలకు లబ్ధిదారుల క్యూ
- మండుటెండలో పండుటాకుల పాట్లు
- ఖాతాలో వేశారో లేదో తెలియక గందరగోళం
- మేడే సెలవు కావడంతో తొలిరోజు అందని వైనం
- ఇంటింటికీ వెళ్లి ఇచ్చింది అరకొరే!

ఒంగోలు నగరం, మే 1 : ప్రభుత్వం పింఛన్ల పంపిణీ విషయంలో నెలకోవిధంగా వ్యవహరిస్తోంది. లబ్ధిదారులను ఏడిపిస్తోంది. అవ్వాతాతలు మండుటెండలో మలమల మాడేలా చేస్తోంది. పింఛన్ ఇంటింటికీ అందకపోవడానికి ప్రతిపక్షమే కారణమని చిత్రీకరించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు వికృత క్రీడ ఆడుతోంది. వైసీపీ ప్రభుత్వ అమానవీయానికి పింఛన్‌దారులు అల్లాడుతున్నారు. ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్ తీసుకొని అవసరాలు తీర్చుకునే వారు ఇప్పుడు మానసిక ఆందోళనకు గురవుతున్నారు.

సమాచారం లేక సచివాలయాలకు..

గతంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్ సొమ్మును అందజేసిన వలంటీర్లను ఎన్నికల నేపథ్యంలో ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వం పక్కనపెట్టింది. గత నెలలో సచివాలయాల్లో పింఛన్ సొమ్మును అందజేసిన ప్రభుత్వం ఈనెలలో బ్యాంకు ఖాతాలకు జమ చేయాలని మూడు రోజుల క్రితమే నిర్ణయించింది. ఈవిషయమై లబ్ధిదారులకు ముందస్తు సమాచారం లేదు. వారంతా గత నెలలో మాదిరిగానే ఈసారి కూడా సచివాలయాల్లోనే పంపిణీ చేస్తారనుకున్నారు. మండుటెండలో ఇబ్బందులు పడి అక్కడికి చేరుకున్న వారికి బ్యాంకుల్లో నగదు జమ అవుతుందని సచివాలయ సిబ్బంది చెప్పడంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. కొంతమంది ప్రభుత్వానికి శాపనార్థాలు పెడుతూ వెనుదిరిగారు.

అంతా గందరగోళం

ప్రభుత్వం అనుసరించిన విధానంతో పింఛన్ పంపిణీ ప్రక్రియ గందరగోళంగా మారింది. అసలు ఏబ్యాంకు ఖాతాకు తమ ఆధార్ కార్డు లింక్ అయ్యిందో, ఏబ్యాంకులో పింఛన్ సొమ్ము జమ చేశారో తెలియక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఆందోళనకు గురయ్యారు. సమీపంలోని బ్యాంకులకు వెళ్లి కనుక్కుందామంటే మేడే సందర్భంగా బుధవారం సెలవు. గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి మండల కేంద్రాల్లోనే ఒకటి లేదా రెండు బ్యాంకుల శాఖలు ఉన్నాయి. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వాటి వద్దకు వచ్చి పింఛన్ తీసుకోవాలంటే ఒకరోజు వేచి ఉండాల్సిందే. అలాగే సమీప పట్టణ ప్రాంతంలోని బ్యాంకుల్లో ఖాతాలు ఉండి ప్రభుత్వం వాటికి పింఛన్ సొమ్మును జమ చేస్తే అది లబ్ధిదారుల చేతికొచ్చే సరికి వారం పట్టే అవకాశం ఉంది. ఒక వైపు బ్యాంకులకు సెలవు కావడం, మరోవైపు సచివాలయ సిబ్బంది సరైనా సమాచారం ఇవ్వలేకపోవడంతో లబ్ధిదారులకు మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు.



ఇంటింటికీ పంపిణీ అరకొరే!

బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింకు కాని వారికి, మంచంలో ఉన్న వృద్ధులు, నడవలేని దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి మాత్రమే ఈనెలలో పింఛన్ సొమ్మును ఇంటికి అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో మొత్తం 2,92,522 మంది లబ్ధిదారులు ఉండగా ఇందులో 69,918 మందికి ఇంటికి వెళ్లి పింఛన్ సొమ్ము ఇవ్వాల్సి ఉంది. బుధవారం ఉదయాన్నే సచివాలయ సిబ్బంది వాళ్ల ఇంటి తలుపు తట్టి పింఛన్ అందిస్తారని ప్రభుత్వం ప్రకటించగా, జిల్లాలో మధ్యాహ్నం వరకూ పంపిణీ ప్రారంభం కాలేదు. ఆతర్వాత మొదలు పెట్టినా తొలిరోజు 69శాతం మందికి మాత్రమే ఇచ్చారు.

బ్యాంకుల్లో జమకాని సొమ్ము

లబ్ధిదారులకు సంబంధించిన పింఛన్ సొమ్ము ఇప్పటి వరకూ బ్యాంకులకు జమ కాలేదని తెలుస్తోంది. గురువారం లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వం వద్ద తగినన్ని నిధులు లేకపోతే వారం రోజులపాటు ఈ జమ చేసే ప్రక్రియ కొనసాగే అవకాశం లేకపోలేదని వారు అంటున్నారు. ప్రభుత్వం ఖాతాలకు జమ చేసి అది ఏ బ్యాంకులో, ఏఖాతాలో పడిందో తెలుసుకొని దాన్ని తీసుకొనేందుకు అవ్వాతాతలు ప్రయాసకు గురికావాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ప్రభుత్వం పింఛన్ల పంపిణీని ఎన్నికల స్టంట్‌గా వాడుకుంటూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు నరకం చూపుతున్నదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

పొరుగు మద్యం పరవళ్లు

ఎన్నికల వేళ పొరుగు రాష్ట్రాల మద్యం పరవళ్లు తొక్కుతోంది. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వరుసగా కేసులకొద్దీ బయటపడుతోంది. గోవా, పుదుచ్చేరి, కర్ణాటక నుంచి భారీగా జిల్లాకు అధికార పార్టీ వారు దిగుమతి చేసుకున్నట్లు స్పష్టమవుతోంది. మంగళవారం టంగుటూరులో ముఖ్యమంత్రి సభకు హాజరైన వైసీపీ నాయకుల కార్లలో గోవా మద్యం దొరకడం అందుకు నిదర్శనం. చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు, టంగుటూరు మండలం జమ్ములపాలెం, కొండపి వద్ద పొరుగు రాష్ట్రాల మద్యం పట్టుబడటం.. అవి మంత్రులు పోటీచేస్తున్న నియోజకవర్గాలు కావడం చర్చనీయాంశమైంది. నెల్లూరు జిల్లా కందుకూరులో పట్టుబడిన గోవా మద్యంతో అప్రమత్తమైన అధికారులు జిల్లాలో తనిఖీలు చేసి కొంతమేర పట్టుకోగలిగారు. అయితే పొరుగు మద్యం ఎలా జిల్లాకు చేరుతుంది, ఎవరు ఈ దుస్సాహసానికి పాల్పడుతున్నారు అన్నది తేలాల్సి ఉంది. అధికారపార్టీ నాయకులకు మాత్రమే సరఫరా జరగడం అనుమానాలకు తావిస్తోంది.

ఒంగోలు (క్రైం), మే 1 : జిల్లాలో పొరుగు మద్యం ఏరులై పారుతోంది. ఒకపక్క ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏకపక్షంగా కబ్జా చేసిన అధికార వైసీపీ నాయకులు ఇంకా చాలదన్నట్లు పక్క రాష్ట్రాల మద్యాన్ని కూడా నాలుగైదు కంటైనర్లలో జిల్లాకు తెచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. ఇందుకు ఎక్సైజ్ శాఖ, అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఎన్నికల చెక్‌పోస్టులలో కొనసాగుతున్న తనిఖీల తీరు చూస్తే పొరుగు రాష్ట్రాల నుంచి మద్యాన్ని ఎలా జిల్లాలోకి తీసుకొస్తున్నారనేది ఎవరికీ అర్థం కావడం లేదు. జిల్లా నలుమూలల 18 చెక్‌పోస్టులు ఉన్నాయి.

మర్రిపూడి మండలంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు వాహనాలలో 26 బాటిళ్ల పుదుచ్చేరి మద్యం దొరికింది. వాటిని సీజ్ చేసి ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అలాగే మరో మంత్రి మేరుగ నాగార్జున పోటీచేస్తున్న ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గం చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడులోని పశువుల షెడ్‌లో ఇటీవల నిల్వ ఉంచిన 1,001 బాటిళ్ల గోవా మద్యంను అధికారులు సీజ్ చేశారు. ఇలా మంత్రుల ఇలాకాలో పొరుగు మద్యాన్ని భారీగా సీజ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మద్యం షాపుల్లో రేషన్ విధించడంతో పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా దిగుమతి చేసుకున్నట్లు

ని చెప్పిన అధికారులు ఆ దిశగా ముందుకెళ్లిన దాఖలాలు లేవు. టంగుటూరులో గోవా మద్యం వైసీపీ నేతల వాహనాల్లో దొరికింది. అందుకు సంబంధించి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారికి అర్ధరాత్రి మద్యం సరఫరా చేసిన వ్యక్తిని విచారించడానికి కూడా పోలీసులు వెనకాడుతున్నారు. మంత్రి వద్ద కీలకంగా వ్యవహరించే వ్యక్తి కాల్‌డేటా అధికారులకు అందింది. అయినా అతనిని విచారించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. సీఎం సభ కోసం కొండపి నియోజకవర్గంలో మండలానికి 50 పెట్టెల గోవా మద్యం పంపిణీ చేసినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినప్పటికీ విచారణకు వెనకడుగు వేస్తున్నారు.

అంతేకాకుండా జిల్లాకేంద్రమైన ఒంగోలు శివారుతోపాటు నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో కూడా చెక్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారపార్టీ వారి కోసం పొరుగు మద్యం దిగుమతి కావడం తనిఖీలపై అనుమానాలకు తావిస్తోంది.

మంత్రుల ఇలాకాలోనే భారీగా..

కొండపి నియోజకవర్గంలో అధికారపార్టీ అభ్యర్థిగా మంత్రి సురేష్ పోటీచేస్తున్నారు. మంగళవారం టంగుటూరులో జరిగిన ముఖ్యమంత్రి సభకు హాజరైన వైసీపీ నేతల కార్లలో 114 బాటిళ్ల గోవా మద్యం పట్టుబడింది. ఆదేక్రమంలో మంగళవారం రాత్రి కొండపి నియోజకవర్గంలోని

అధికారులు అనుమానిస్తున్నారు.

అడుగు ముందుకు పడని విచారణ

పొరుగు నుంచి భారీగా దిగుమతి చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచిన కేసుల విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎర్రగుడిపాడు తరహాలోనే చీమకుర్తి మండలంలో 15 గ్రామాలకు 20 కేసుల చొప్పున సరఫరా చేసి ఉండవచ్చని తెలుస్తోంది. ఇప్పటికీ ఎర్రగుడిపాడు వైసీపీ నేత వెంకట్రావుపైన మాత్రమే కేసు నమోదు చేశారు. అక్కడ వైసీపీ మండల కన్వీనర్ దగ్గర ఉండి ఆయా గ్రామాలకు మద్యం పంపిణీ చేసినట్లు ఆధారాలు దొరికినప్పటికీ విచారణలో ఒక్క అడుగు ముందుకు వేయలేదు. కాల్‌డేటా ఆధారంగా విచారణ చేపడతామ

- మంత్రుల ఇలాకాలో డంప్‌లు
- సీఎం సభకు హాజరైన వారికి పంపిణీ
- ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు
- పట్టుబడిన కీలకవ్యక్తులపై చర్యలు శూన్యం
- విషయం తెలిసినా మూలాలపై సారించని దృష్టి



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న గోవా మద్యం

మద్యం అక్రమ రవాణా, నిల్వలపై ఫిర్యాదులు చేయవచ్చు

జిల్లాలో మద్యం అక్రమంగా నిల్వ, రవాణా చేస్తుంటే కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 08592-222275 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి పీఎస్.మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇప్పటివరకు 17 మందిపై కేసులు నమోదు చేశామని చెప్పారు.

సీఎం సభకు వచ్చిన వాహనాల్లో గోవా మద్యం

- తొమ్మిది మంది అరెస్టు, ఆరు కార్లు సీజ్, 114 బాటిళ్లు పట్టివేత

టంగుటూరులో మంగళవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్న సభకు హాజరై వెళుతున్న వాహనాలలో గోవా మద్యాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ గుర్తించింది. సభకు హాజరై వెనుదిరిగి వెళుతున్న వాహనాలను తనిఖీ చేయగా ఆరు కార్లలో 114 క్వార్టర్ బాటిళ్లు దొరికాయి. వాటిని సీజ్ చేసినట్లు ఒంగోలు ఎక్సైజ్ సీఐ జి.సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆరు కార్లను స్వాధీనం చేసుకున్నామని, వాటిలో ఉన్న తొమ్మిది మందిని అరెస్టు చేశామని తెలిపారు. తనిఖీలలో ఎక్సైజ్ ఎస్‌ఐ సిహెచ్.గీత, సిబ్బంది పాల్గొన్నారు.



చీరాలలో జరిగిన బహిరంగ సభకు హాజరైన ప్రజానీకం (ఇన్‌సెట్‌లో) వేదికపై చంద్రబాబు, టీడీపీ అభ్యర్థులు

లోపలి పేజీల్లో.

గెలుపు ఓకే.. మంచి మెజార్టీ రావాలి

- అశ్రద్ధ.. ప్రచారంలో అలుపునకు తావు లేదు
- పాత, కొత్త వారితో సమన్వయం విషయంలో జాగ్రత్త
- పార్టీ అభ్యర్థులతో టీడీపీ అధినేత చంద్రబాబు
- బాపట్ల లోక్‌సభ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లపై సమీక్ష





ఘనశ్యాంకు పార్టీ కండువా వేసిన మాగుంట, దామచర్ల

టీడీపీలోకి భారీగా చేరికలు

ఒంగోలు(కలెక్టరేట్), మే 1: ఒంగోలు నగరానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. స్థానిక రామనగర్‌లోని మాగుంట కార్యాలయంలో బుధవారం ఏపీసీ మాజీ చైర్మన్ అయినాబత్తిన ఘనశ్యాంకు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఘనశ్యాం అనుచరులు సుమారు వందమందికి పైగా టీడీపీలో చేరారు. కార్యక్రమంలో నాయకులు తాతా ప్రసాద్, బెల్లం సత్యనారాయణ, కండె శ్రీనివాసులు, పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, మిరియాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఒంగోలులో బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు

హాజరుకానున్న దామచర్ల, మాగుంట • నిర్వహణకు భారీ ఏర్పాట్లు

జిల్లావ్యాప్తంగా కదలిరానున్న బ్రాహ్మణులు

ఒంగోలు(కల్చరల్), మే 1: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులకు మద్దతుగా రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి ఆధ్వర్యంలో శుక్రవారం బ్రాహ్మణ ఆత్మీయ సదస్సు ఒంగోలులో జరుగనున్నది. ఇందుకోసం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సమితి నాయకులు బుధవారం తెలిపారు. స్థానిక కొత్తపేట పోలేరమ్మ గుడి దగ్గర ఉన్న గోల్డ్‌మర్చంట్స్ అసోసియేషన్‌లో జరిగే ఈ సదస్సుకు కూటమి ఒంగోలు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి దామచర్ల జనార్దన్, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. ఆదివిధంగా సాధికార సమితి రాష్ట్ర నాయకులు సైతం పాల్గొంటారని సమితి నాయకుడు టీవీశ్రీరామమూర్తి తెలిపారు. జిల్లావ్యాప్తంగా పెద్దసంఖ్యలో బ్రాహ్మణులు ఈ సదస్సులో పాల్గొనే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే సదస్సులో సాంస్కృతిక కార్యక్రమాలు, బ్రాహ్మణులు తెలుగుదేశం పార్టీ కూటమికి ఎందుకు మద్దతు ఇవ్వాలో తెలియజేసేవిధంగా ప్రసంగాలు, తెలుగుదేశం పార్టీ పాలనలో బ్రాహ్మణ సంక్షేమానికి తీసుకున్న చర్యలు మొదలైన వాటిపై చర్చ ఉంటాయన్నారు. కనుక జిల్లావ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులు సదస్సులో పాల్గొనాలని ఆయన కోరారు.

లార్డ్‌కృష్ణ అకాడమీలో సమ్మర్ బ్యాడ్మింటన్ కోచింగ్

ఒంగోలు(కార్పొరేషన్), మే 1: ఒంగోలు నగరం మంగమూరురోడ్డులోని లార్డ్ కృష్ణ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ అందిస్తున్నట్లు ఫౌండర్, ప్రెసిడెంట్ అడ్డంకి మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 1 నుంచి 31వ తేదీ వరకు 6 సంవత్సరాల నుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థినీ, విద్యార్థులకు శిక్షణ ఇస్తామన్నారు. బేసిక్స్‌తోపాటు, ఇంటర్మీడియట్, అడ్వాన్స్ ట్రైనింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి రోజూ ఉదయం 6 గంటల నుంచి మూడు సెషన్లలో శిక్షణ ఉంటుందని, నగర ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఇతర వివరాలకు సెల్ నంబర్లు 9398260109, 8328268419 ద్వారా సంప్రదించాలన్నారు.

ప్రత్యేక హోదా కాంగ్రెస్‌తోనే సాధ్యం



తిమ్మసముద్రంలో ప్రచారం చేస్తున్న జేడీ.శీలం

నాగులుప్పలపాడు, మే 1: కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా లభిస్తుందని ఆ పార్టీ బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి జేడీ.శీలం, సంతనూతలపాడు నియోజకవర్గ అభ్యర్థి పాలపర్తి విజేష్‌రాజు సూచించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో సీపీఎం నాయకులతో కలిసి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు టీ.శ్రీకాంత్, జి.బసవపున్నయ్య, యు.వెంకటేశ్వర్లు, ఎన్.రామారావు, కె.శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్‌రాజు, శ్రీపతి ప్రకాశం, తుమ్మల సుబ్బారావు, గూడూరు ఆదినారాయణ, సన్నె కృష్ణ మూర్తి, నలూరి రమేష్ పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

ఒంగోలు(క్రైం), మే 1: రైలు కింద పడి సుమారు 50 ఏళ్ళ వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒంగోలు- కరవది మధ్యలో బుధవారం జరిగింది. మృతదేహం వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీకాంత్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు.

రానున్న ఎన్నికల్లో టీడీపీదే విజయం

- తెలుగుదేశం కూటమి అభ్యర్థి బీఎన్
- వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవని ధ్వజం
- జోరుగా ఎన్నికల ప్రచారం

సంతనూతలపాడు, మే 1: రాష్ట్రంలో వైసీపీ నాయకులు నియంతల్లాగా మారి అందిన కాడికి దోచుకుని ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా దక్కవని టీడీపీ కూటమి అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ విమర్శించారు. బుధవారం సంతనూతలపాడు మండలం కామేపల్లివారిపాలెంలో బీఎన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్ధిని చూసి ఓటువేయాలని కోరారు. ఎన్నికలు మరికొద్ది రోజుల్లో ఉన్నందున ప్రజలు వైసీపీ మాయమాటలకు మోసపోవద్దని కోరారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలో అన్నివర్గాలకు ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ కూటమి విజయం సాధించడం ఖాయమని, వైసీపీని శాశ్వతంగా ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు తన్నీరు శ్రీను, ఆర్.అంకారావు, కె.వెంకటేశ్వర్లు, జె.శ్రీను, చలమయ్య, సుమతి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

50ఏళ్లకే రూ.4వేల పింఛన్

చీమకుర్తి: టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 50ఏళ్లకే పింఛన్ అందిస్తామని అభ్యర్థి బీఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఇలపావులూరు గ్రామంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎన్ విజయ్‌కుమార్, ఆయన సోదరుడు బొమ్మాజీ అనిల్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే యామినీబాలకు గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ఇంటింటా తిరుగుతూ సూపర్‌సిక్స్ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. యువతకు పెద్దఎత్తున ఉపాధి కోసం, మహిళా అభ్యున్నతి కూటమి గెలుపుతోనే సాధ్యమని వారు పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు మన్నం ప్రసాద్, గొట్టిపాటి రామారావు, వేల్పుల శ్రీను, కాట్రగడ్డ రమణయ్య, గమిని ప్రసాద్, కరిచేటి హరికిషోర్, మణిమేల ఆంజయ్య, గోనెపల్లి ఏడుకొండలు, నారిపెద్ది వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



కామేపల్లివారిపాలెంలో ప్రచారం చేస్తున్న విజయకుమార్



ఇలపావులూరులో ఓటర్లకు నమస్కరిస్తున్న బీఎన్ తదితరులు

చినరావిపాడులో చేరికలు

చీమకుర్తి మండలంలోని చినరావిపాడు గ్రామంలో వైసీపీని వీడి పలుకుటుంబాలు టీడీపీలో చేరాయి. గ్రామానికి చెందిన దాసరి లక్ష్మీనారాయణ, గురవాల వెంకట్రావు తదితరులున్నారు. వారికి బీఎన్ కండువాలు వేసి స్వాగతించారు. కార్యక్రమంలో గొట్టిపాటి రామారావు, గాలి వెంకటసుబ్బయ్య, శ్రీహరి, దాసరి సుబ్బారావు, గాలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

దామచర్ల కుటుంబం ప్రజాసేవకే అంకితం

టీడీపీ కూటమి ఒంగోలు అభ్యర్థి దామచర్ల • 34వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం • మద్దతుగా నిలిచిన భారీ జనం



ప్రజలకు అభివాదం చేస్తున్న దామచర్ల జనార్దన్



దామచర్ల ప్రచారానికి మద్దతుగా విచ్చేసిన ప్రజలు

ఒంగోలు(కార్పొరేషన్), మే 1: అవినీతి లేకుండా ప్రజాసేవకే అంకితమైన దామచర్ల కుటుంబాన్ని ప్రజలు ఆదరించి గెలిపించాలని టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఒంగోలు నగరంలోని 34వ డివిజన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా దామచర్ల మాట్లాడుతూ తన తాత ఆంజనేయులు స్ఫూర్తితో రాజకీయాలలో అడుగుపెట్టిన దామచర్ల కుటుంబం ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేస్తుందన్నారు. తనను 2014 ఎన్నికలో గెలిపించి, ఒంగోలును అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి, మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. యువత, మహిళలు, మధ్యతరగతి వారికి, అలాగే బడుగు, బలహీన వర్గాలతోపాటు వృద్ధులు, దివ్యాంగుల పింఛను పెంపుచేస్తు ప్రజల ముందుకు వచ్చిన టీడీపీని ఆశీర్వదించాలని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నపుడు నియోజకవర్గంలో రూ.2600 కోట్లు కేటాయించి అభివృద్ధి చేశామని చెప్పారు. ఆ తర్వాత ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక్క పనికూడా చేయలేకపోయిందన్నారు. అవినీతి, భూ కబ్జాలు, అక్రమాలు, దోచుకోవడం, దాచుకోవడమే పనిగా వైసీపీ పాలకులు వ్యవహరించారని విమర్శించారు. తనపై నమ్మకముంచి, గతంలో తాను చేసిన అభివృద్ధిని గుర్తించి ఈ ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా ఉన్న తనకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని మహిళలు దామచర్లకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, బీజేపీ నాయకులు యోగయ్యయాదవ్, టీడీపీ నాయకులు, జీవీఆర్, దాయనేని ధర్మ, గొర్రెపాటి రాజేంద్ర, కోలా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి మత్స్యకార గ్రామాల్లో ఎన్యుమరేషన్

ఒంగోలు నగరం, మే 1: సముద్రంలో చేపల వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు జీవన భృతిని అందించేందుకు ఈ నెల 3వ తేదీ నుంచి ఎన్యుమరేషన్ నిర్వహించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆవుల చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఒంగోలులోని మత్స్యశాఖ కార్యాలయంలో ఎన్యుమరేషన్‌పై మత్స్యశాఖ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని మత్స్యకార గ్రామాల్లో మత్స్యకారుల కుటుంబాలను గుర్తించేందుకు ఎన్యుమరేషన్ నిర్వహించాలన్నారు. ప్రభుత్వం సముద్ర చేపల గుడ్లు పెట్టే సమయంలో వేటను నిషేధించిందని ఆయన చెప్పారు. ఈ నిషేధం 61 రోజుల పాటు ఉంటుందన్నారు. ఈ సమయంలో చేపల వేట జీవనాధారంగా ఉన్న మత్స్యకార కుటుంబాలు ఇబ్బందులు పడకుండా తగిన భృతిని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ అనుమతి కూడా తీసుకుందని తెలిపారు.

చంద్రబాబుకు బ్రాహ్మణుల కృతజ్ఞతలు



మాట్లాడుతున్న సమితి నాయకులు

ఒంగోలు(కల్చరల్), మే 1: టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలో బ్రాహ్మణ సంక్షేమానికి పెద్దపీట వేసిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర బ్రాహ్మణ సాధికార సమితి జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఒంగోలు నగరం లాయర్‌పేటలోని సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సమితి రాష్ట్ర కో కన్వీనర్ టీవీశ్రీరామమూర్తి మాట్లాడుతూ టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు తగినన్ని నిధులు కేటాయించి పూర్వవైభవం కల్పిస్తామని మేనిఫెస్టోలో చెప్పారన్నారు. అదేవిధంగా హిందూ దేవాలయాలు, సత్రాలు ఆస్తుల పరిరక్షణకు హిందూ ఎండోమెంట్ బోర్డు ఏర్పాటు, ప్రయివేటు దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు కనీస వేతనం, వార్షిక ఆదాయం రూ.50 వేలు పైన ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకుల వేతనం రూ.15 వేలకు పెంపు, అంతకన్నా తక్కువ ఉన్న వారికి రూ.10 వేలకు పెంపు వంటివి మేనిఫెస్టోలో ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ కో ఆర్డినేటర్ కామరాజుగడ్డ కుసుమకుమారి మాట్లాడుతూ పురోహితులు, వంట బ్రాహ్మణులను ఆదుకుంటామని, బ్రాహ్మణుల్లో పేదల సంక్షేమం కోసం కృషి చేస్తామని చెప్పడం ద్వారా వారికి అనేక పథకాలు అందుబాటులోకి వస్తాయన్నారు. తిరుపతి సహా అన్ని దేవాలయాల ట్రస్ట్ బోర్డులో బ్రాహ్మణులను స్థానం కల్పించనున్నట్లు మేనిఫెస్టోలో పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒక బ్రాహ్మణ అపరకర్మల భవన నిర్మాణం, వేదవిద్యను అభ్యసించిన నిరుద్యోగ యువతకు నెలకు రూ.3 వేల భృతి ప్రకటించటంపై హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో పొన్నలూరు శ్రీనివాసరావు, గంజాం శ్రీరంగనాథ్, చీమకుర్తి రామహేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్‌కు సత్కారం



లోకేశ్‌కు కాలువతో సత్కరిస్తున్న రఘురెడ్డి

ఒంగోలు(కలెక్టరేట్), మే 1: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేశ్‌ను తెలుగుదేశం యువనేత, ఎంపీ మాగుంట తనయుడు రాఘవరెడ్డి సత్కరించారు. యువగళం సభస్థలిలో పాల్గొనేందుకు మంగళవారం రాత్రి ఒంగోలు వచ్చిన లోకేశ్‌ను రాఘవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు బొకే అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

శ్రీచైతన్య విద్యార్థులకు సత్కారం



విద్యార్థులకు జ్ఞాపికలను అందజేసిన ఏఆర్ ఎస్పీ దామోదర్

ఒంగోలు(కలెక్టరేట్), మే 1: ఒంగోలు నగరం లాయర్‌పేటలోని శ్రీచైతన్య పాఠశాలలో చదువుతున్న పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఏఆర్ఎస్పీ దామోదర్, డీఎస్పీ విక్రమ్ శ్రీనివాస్‌లు అభినందించారు. బుధవారం స్థానిక ఏఆర్ఎస్పీ కార్యాలయంలో అత్యధిక మార్కులు సాధించిన లాస్య నిలిమేష, హనిహిపారిక, సాహితీలు పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించడంతో సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జోసెఫ్ తంబి, ఆర్ఐ అనిల్‌కుమార్, నమ్మనయుత్యు శ్రీనివాస్, డీన్ బాలసుబ్రహ్మణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ఒంగోలు(కల్చరల్), మే 1: ఒంగోలులోని ప్రాంబ్రెడ్ హాన్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. స్థానిక రంగారాయుడు చెరువు ఎదురుగా ఉన్న అసోసియేషన్ కళ్యాణ మండపం ఆవరణలో ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని మేడే సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు కురపాటి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో సభ్యులు పాల్గొన్నారు.



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సత్యనారాయణ

భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

ఒంగోలు(కల్చరల్), మే 1: ఒంగోలులోని శ్రీగిరి కుర్తాళం పీఠపాలిత శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో బుధవారం స్వామివారి ఆస్థానం భక్తిశ్రద్ధలతో జరిగింది. శ్రవణా నక్షత్రం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థాన చైర్మన్ ఆలూరు యానాదిరావు, అర్చక సేవల దర్శకర్త జ్వాలా రామారావు, దర్శకర్తలు వెంకటేశ్వర్లు, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

5న ఆర్యవైశ్య సమ్మేళనం



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న ఆహ్వాన కమిటీ నాయకులు

ఒంగోలు(కల్చరల్), మే 1: ఒంగోలులోని ఎం.ఎస్.కళ్యాణమండపంలో ఈ నెల 5వ తేదీన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆహ్వాన కమిటీ సభ్యులు తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్‌ను బుధవారం స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉదయం 10 గంటల నుంచి సమ్మేళనం ప్రారంభం అవుతుందని, కనుక జిల్లాలోని ఆర్యవైశ్యులు కుటుంబసమేతంగా సహా సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కార్మిక హక్కులను కాపాడుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 1: ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కాపాడుకునేందుకు సన్నద్ధం కావాలని సీపీఐ సీనియర్ నేత నల్లూరి వెంకటేశ్వర్లు(ఉన్న) పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఒంగోలులోని సీపీఐ జిల్లా కార్యాలయం వద్ద ఎర్రజెండాను ఆవిష్కరించారు. ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు ఎస్‌డీ.సర్దార్ అధ్యక్షతన జరిగిన సభలో నాయకులు ఎంఎల్‌నారాయణ, పీవీఆర్.చౌదరి, శ్రీరామ్ శ్రీనివాసులు, ఎస్‌డీ. సర్దార్, కరవది సుబ్బారావు, కందుకూరి సుబానాయుడు, ఉప్పుటూరి ప్రకాశరావు, సీహెచ్.వెంకటేశ్వర్లు, సలార్, చెన్నకేశవులు, గంగయ్య, కాటంరాజు, హనుమంతరావు, మారుతి, ఎద్దు రమేష్, గురవయ్య, సూదనగుంట శ్రీనివాసరావు, రత్తయ్య, నరసింహారావు, విశ్వనాథ్, మధుసూ పాల్గొన్నారు.

- స్థానిక సీపీఎం జిల్లా కార్యాలయంలో మేడేను ఘనంగా నిర్వహించారు. జిల్లా కార్యదర్శి సయ్యద్‌హనీఫ్, వై.సిద్ధయ్య, కంకణాల ఆంజనేయులు, జాలా అంజయ్య, చీకటి శ్రీనివాసరావు, ఎస్‌కేమాబు పాల్గొన్నారు.
- అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య(న్యూ), ఏఐఎఫ్‌టీయూ(న్యూ) ల ఆధ్వర్యంలో స్థానిక ఈమనిసీతారామయ్య భవన్‌లో మేడేను నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యదర్శి డీవీఎన్.స్వామి, ఎస్.లలితకుమారి, విజయసారథి, కత్తి పేరయ్య, కోటేశ్వరరావు, ఏసుదాసు పాల్గొన్నారు.
- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదురుగా ఉన్న మంచి పుస్తకం కార్యాలయం వద్ద మేడే సందర్భంగా ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్‌రావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మందూరి రంగారావు, పేరయ్య, బి.సుబ్బారావు, కొంగర నరసింహం, కరవది సుబ్బారావు, దాసరి సుందరం, ఎన్.ఆర్, ఆవుల సుబ్రహ్మణ్యం, సామ్యేల్, టి.వెంకటస్వామి, కొమ్మూ రాజేంద్ర, యోహాను, అంకయ్య, సుబ్బారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడులో...

సంతనూతలపాడు: స్థానిక టీడీపీ కార్యాలయంలో బుధవారం టీఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు మండవ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మద్దినేని హరిబాబు, నాయకులు రంగనాయకులు, శ్రీనివాసరావు, సురేష్, శ్రీరామ్మూర్తి, హరికృష్ణ, బోసు, సుబ్బనరావ్, జంపాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

మద్దిపాడులో...

మద్దిపాడు : మేడే వేడుకలను మండల కార్మిక సంఘ నాయకుడు ఉబ్బ వెంకటేశ్వర్లు, ఉబ్బా ఆదిలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాకుమాను సుబ్బారావు, కనపర్తి సుబ్బారావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే స్వామి సమక్షంలో పార్టీలో చేరినవారు

20 కుటుంబాలు టీడీపీలోకి చేరిక

జరుగుమల్లి (కొండపి), మే1: టీడీపీలోకి వలసల హోరు కొనసాగుతూనే ఉంది. కొండపి నియోజకవర్గ అభివృద్ధి కోసం, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం కోసం టీడీపీకి మద్దతు పలకాలన్న కొండపి ఎమ్మెల్యే స్వామి నినాదంతో బుధవారం ఉదయం మండలంలోని కె. బిట్రగుంట గ్రామానికి చెందిన 20 కుటుంబాలవారు తూర్పు నాయుడుపాలెంలోని స్వామి ఇంటి వద్ద టీడీపీలో చేరారు. బిట్రగుంట గ్రామానికి చెందిన యువకులు ఎద్దు గోపి, ఖమ్మం భాగ్యరాజు, కసుకుర్తి నవీన్, ఏల్చూరి రాజు, డోలా శ్యామ్, దర్శి బాలకోటయ్య, చుండిరి మాధవ, చోడబత్తిన కిషోర్, తుమ్మసాయి, గుంతోటి గాంధీ, దేవరపల్లి నటరాజన్, దేవరపల్లి అశోక్, పేరబత్తిన తోటయ్య (కార్తీక్), బొడ్డు రమేష్‌లతోపాటు పలువురు పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ అండగా ఉంటుందని స్వామి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కట్టుబడివారిపాలెం మహేంద్ర పాల్గొన్నారు.



ముప్పరాజుపాలెంలో ప్రచారంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం

కొండపి, మే1: టీడీపీ మేనిఫెస్టోపై ఇంటింటి ప్రచారం నిర్వహించాలని ఆపార్టీ ఒంగోలు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గొర్రెపాటి రామయ్య చౌదరి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రాత్రి మండలంలోని ముప్పరాజుపాలెం, మూగచింతల, పెట్లూరు గ్రామాల్లో పార్టీ గ్రామ కమిటీలు, అనుబంధ విభాగాలు, బూత్ కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలతోపాటు, వైసీపీ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే జరిగే నష్టాలను వివరించాలని ఆయన సూచించారు. ప్రధానంగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల రైతులు, కూలీలకు మరింత నష్టం వాటిల్లుతుందని ఆయన అన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డపాటి యల్లమంద నాయుడు మాట్లాడుతూ పోలింగ్ వరకు ప్రతి కార్యకర్త అప్రమత్తంగా ఉండి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ బీసీసెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బత్తుల నారాయణస్వామి, పార్టీ సీనియర్ నాయకులు చాగంరెడ్డి నరసారెడ్డి, తిప్పారెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొర్రపాటి వసంతరాయుడు, దామా మురళి, చింతల వెంకటరావు, ముప్పరాజుపాలెం గ్రామ నాయకులు వేజెండ్ల రవీంద్ర, మన్నెం వెంకటేశ్వర్లు, రావూరి సురేష్, రామూరి పెదనాగేశ్వరరావు, కోళ్ల కోటేశ్వరరావు, పెట్లూరు, మూగచింతల నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నీనానిగమ్

అభ్యర్థుల ఎన్నికల ఖర్చుపై మరింత దృష్టి పెట్టాలి

● ఎన్నికల వ్యయ స్పెషల్ అబ్జర్వర్ నీనానిగమ్

ఒంగోలు(కలెక్టరేట్), మే 1 : ఎన్నికలలో నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చు చేయకుండా వారి వ్యయాలపై మరింత దృష్టి సారించాలని ఎన్నికల వ్యయ స్పెషల్ అబ్జర్వర్ నీనా నిగమ్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో బుధవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, అభ్యర్థులు చేస్తున్న ఖర్చుపై నిరంతరం నిశిత పర్యవేక్షణ అవసరమన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ జరగకుండా పటిష్ట నిఘా ఉంచాలని చెప్పారు. అనుమానిత ఆర్థిక లావాదేవీలను బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి తేవాలని స్పష్టం చేశారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియాలలో వస్తున్న ప్రకటనలు, పెయిడ్ ఆర్టికల్స్‌ను గమనిస్తూ వాటిపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. చెక్ పోస్టులలో తనిఖీలను ముమ్మరం చేసి ప్రైవేటు వాహనాలతో పాటు ఆర్టీసీ బస్సు డ్రైవరు, కండక్టర్ సీట్లను కూడా తనిఖీ చేయాలని ఆదేశించారు. తనిఖీల సమయంలో ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. నిరంతర నిఘా ద్వారా ఎన్నికలు శాంతి యుతంగా జరిగేలా చూడాలని ఆమె సూచించారు. అనంతరం కలెక్టర్ దినేష్‌కుమార్ జిల్లాలో తీసుకుంటున్న చర్యలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల వ్యయ పరిశీలన కోసం ఎఫ్‌ఎస్‌టీ, ఎస్‌ఎస్‌టీ, వీవీటీ అకౌంటింగ్ బృందాలను, సహాయ వ్యయ పరిశీలకులను నియమించి వారికి అవసరమైన శిక్షణ ఇచ్చామని తెలిపారు. వివిధ నియోజకవర్గాలలో ఇప్పటి వరకు అభ్యర్థులు చేసిన ఖర్చును, నిఘా బృందాలు స్వాధీనం చేసుకున్న డబ్బు, మద్యం, ఇతర వస్తువులను వివరించారు. ఎస్పీ గరుడ్ సుమిత్ మాట్లాడుతూ జిల్లాలో అక్రమంగా మద్యం సరఫరా కట్టడికి తీసుకున్న చర్యలు, చెక్‌పోస్టుల వద్ద తనిఖీ చేస్తున్న తీరును వివరించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల నుంచి లిక్కర్ పక్కదారి పట్టకుండా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరిగిన ఒక బార్ అండ్ రెస్టారెంట్ లైసెన్సును కూడా రద్దు చేశామని చెప్పారు. ఆయా అంశాలపై నినానిగమ్ స్పందిస్తూ డబ్బు, మద్యంతో పాటు ఏ రూపంలోనూ ఓటర్లను రాజకీయ పార్టీలు ప్రలోభ పెట్టకుండా అడ్డుకోవాలన్నారు. ఎన్నికల ఖర్చులో ముందంజలో ఉన్న నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్ ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. సమావేశంలో వ్యయ పరిశీలకులు రోహిత్ ఇండోర్, సాతే సందీప్ ప్రదీప్‌రావు, ద్యూక్ బిశ్వాస్, కన్నయ్య పోద్దార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ బధిరుల పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభం

ఒంగోలు(విద్య), మే 1: ఒంగోలులోని ప్రభుత్వ బధిరుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి 1నుంచి 10వ తరగతి వరకుఅడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలబాలికలు ప్రవేశాలకు వినికిడిలోపం ఉన్నట్లు సదరం సర్టిఫికెట్లు, పాఠశాల టీసీ, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం మొదటి పేజీ కాపీతో ప్రిన్సిపాల్‌ను సంప్రదించాలన్నారు. వివరాల కోసం 9000872305, 9441943071 సెల్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి రెమ్యునరేషన్ పెంచాలి

ఒంగోలు(విద్య), మే 1: జిల్లాలో ఈనెల 13న జరగనున్న ఎన్నికల విధులకు హాజరవుతున్నత సిబ్బందికి పెరిగిన ధరలకు అనుగుణంగా రెమ్యునరేషన్ పెంచాలని యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఓ.వీ.వీరారెడ్డి, డి.వీరాంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఎన్నికల విధులకు హాజరవుతున్న మహిళా సిబ్బందికి వీలైనంత దగ్గరగా విధులు కేటాయించాలన్నారు.

ప్రజలను ఆకట్టుకున్న కూటమి మేనిఫెస్టో

టీడీపీ ఉమ్మడి అభ్యర్థి స్వామి

టంగుటూరు, మే 1 : సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీడీపీ కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలను ఎంతగానో ఆకట్టుకుందని కొండపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మండలంలోని అలకూరపాడు, అనంతవరం, తాళ్లపాలెం, వెలగపూడి, పసుకుదురు, జయవరం, కాకుటూరివారిపాలెం, జయవరంలో బుధవారం ఇంటింటికీ తెలుగుదేశం శంఖారావం ప్రచార సభ జరిగింది. ఈసందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాల వలన ప్రజలకు ఎంతో మేలు జరుగనుందని వెల్లడించారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తీసుకున్న అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రం అధోగతి పాలయిందని విమర్శించారు. వైసీపీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజావ్యతిరేకతను మూటకట్టుకుందని, అదే నయవంచన, అదే మోసాలకు ప్రతి రూపంగా మారిందన్నారు. అందులో అమ్మఒడి ఉంది, నాన్న బుడ్డి ఉంటుంది, చేయూత ఉంది, కరెంట్ బిల్లులు పెంపు, విద్యాదీవెన ఉంటుంది, నిత్యావసరాల ధరలకు రెక్కలు వంటివి ఉన్నాయని చమత్కరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే 100 శాతం వికలత్వం ఉన్న వారికి రూ. 15వేలు పెన్షన్ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. సాధారణ వికలాంగులకు పెన్షన్ రూ. 6వేలు, వృద్ధులకు రూ. 4వేలు ఏప్రిల్ నెల నుంచే ఇవ్వనున్నట్లు స్వామి వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎటువంటి కోతలు లేకుండా ఇంట్లో ఎంతమంది చదువుకునే బిడ్డలుంటే అంతమందికి ఏడాదికి రూ. 15వేలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20వేలు పెట్టుబడి సాయం అందివ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, ఉద్యోగాలు వచ్చేంతవరకు నెలకు రూ.3వేలు నిరుద్యోగ భృతి చెల్లించనున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి పెద్ద మొత్తంలో పెట్టుబడులు రాబట్టి పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు ఎమ్మెల్యే స్వామి వివరించారు. ఇదే తెలుగుదేశం పార్టీ దృఢ సంకల్పం అన్నారు.



అలకూరపాడు ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి



వెలగపూడిలో జరిగిన గృహ నిర్మాణ శంకుస్థాపనలో ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు చంద్రశేఖర్, జయంత్‌బాబు

వలస పక్షిని వెంటాడుతున్న ఓటమి భయం

కొండపి ఎన్నికల బరిలో దిగిన వలస పక్షిని ఓటమి భయం వెంటాడుతోందని ఎమ్మెల్యే అన్నారు. మంగళవారం టంగుటూరులో జరిగిన ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఈవిషయాన్ని నిర్ధారిస్తుందన్నారు. ముఖ్యమంత్రి సిద్ధం సభను చూసిన జనం అసహ్యించుకుంటున్నారని, సీఎం సభ పేరుతో చెట్ల నరకివేతలు, అడ్డగోలు ట్రాఫిక్ ఆంక్షలు, అక్రమ కరెంటు కోతలు జనాన్ని నానా అవస్థలపాలు చేశాయన్నారు. ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలో మీ ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసులరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వామి కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదలవాడ చంద్రశేఖర్, సీనియర్ నాయకుడు బెజవాడ వెంకటేశ్వర్లు, జనసేన, బీజేపీ మండల అధ్యక్షులు రాంబాబు, బెల్లం కోటేశ్వరరావు, గ్రామీణ తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మేడే వేడుకలు

కొండపి, మే1: కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో కార్మికులు బుధవారం ఎర్ర జెండాలు ఎగురవేశారు. కొండపిలోని విద్యుత్ కార్యాలయం వద్ద యునైటెడ్ ఎంప్లాయీస్ యూనియన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. శివనాగబాబు కార్యక్రమానికి అధ్యక్షత వహించగా సీపీఎం మండల కార్యదర్శి కేజీ మస్తాన్ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు వందనం, గడ్డం పూర్ణయ్య, శివ పాల్గొన్నారు.



కొండపి ఆర్టీసీ బస్టాండ్ వద్ద మే డే వేడుకల్లో పాల్గొన్న నేతలు



తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎర్రజెండాకు వందనం సమర్పిస్తున్న వివేకానంద

న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో...

సీపీఐ ఎంఎల్ న్యూడె మోక్రసీ ఆధ్వర్యంలో మేడే వేడుకలు కొండపిలోని బస్టాండ్ సెంటర్‌లో బుధవారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా నాయకుడు వైవీ కృష్ణారావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. రైతుకూలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. నాగరాజు, భారతి, మాణిక్యరావు, రమణయ్య, శేషయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, రంగారావు, సిసింద్రి బుజ్జి పాల్గొన్నారు.

టంగుటూరులో

టంగుటూరు : టంగుటూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం వీఆర్‌ఏల ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వీఆర్‌ఏల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు వివేకానంద మేడే జండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ హక్కుల సాధనకు ఐక్య ఉద్యమాలే శరణ్యం అన్నారు కార్యక్రమంలో వీఆర్‌ఏల మండల నాయకులు సుందరరావు, రవి, నారాయణ, ప్రభాకర్, మల్లెల, కృష్ణశ్రావణి పాల్గొన్నారు.

గెలుపు ఓకే.. మంచి మెజార్టీ రావాలి

● అశ్రద్ధ.. ప్రచారంలో అలుపునకు తావు ఉండకూడదు

● పాత, కొత్త వారితో సమన్వయం విషయంలో జాగ్రత్త

● బాపట్ల లోక్‌సభ అభ్యర్థులతో చంద్రబాబు

● ప్రతి అసెంబ్లీపై సమీక్ష

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'బాపట్ల లోక్‌సభ పరిధిలోని అన్ని స్థానాల్లో మనం గెలుస్తాం.. ఏ విషయంలోనూ అశ్రద్ధ వహించకూడదు.. ప్రచారంలో అలుపు అనే మాటే రాకూడదు.. గెలుపు ఒక్కటే కాదు.. మంచి మెజార్టీలు వస్తేనే గుర్తింపు వస్తుంది' అని టీడీపీ కూటమి అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పారు. ఆయా నియోజకవర్గాల వారీ పరిస్థితిని కూడా క్షుణ్ణంగా సమీక్షించారు. బుధవారం సాయంత్రం చీరాల వచ్చిన ఆయన ముందుగా తన వాహనంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా అన్ని స్థానాల్లో పరిస్థితి బాగుంది.. గెలుపు అవకాశాలు పూర్తిగా ఉన్నాయి.. కానీ మంచి మెజార్టీ రావాలంటే మీరింకా కష్టపడాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల వారీ సమీక్షించి కొన్ని జాగ్రత్తలను వారికి చెప్పినట్లు తెలిసింది. భారీగా వలసలు పెరిగాయి. పార్టీలో కొత్తగా వచ్చిన వారిని మొదట నుంచి ఉన్న వారిని సమన్వయం చేసుకోవడంలో ఓర్పు, నేర్పు అవసరమని సూచించారు. అద్దంకి, పర్చూరులో భారీగా జరిగిన చేరికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని నియెజకవర్గాల్లో ఫిరాయింపులపైనా సమీక్ష చేసి సూచనలిచ్చారు. జనసేన, బీజేపీ నేతలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వాలి, ఎలా సమన్వయం చేసుకోవాలనే విషయాలపైనా మాట్లాడారు. బాపట్ల, చీరాల నియోజకవర్గాలపై కొన్ని ప్రత్యేక సూచనలు చేసినట్లు తెలిసింది. జనసేన ద్వారా మద్దతు తెలుపుతున్న సామాజికవర్గం వారిని కూడా ఎలా కలుపుకొని పోవాలో సూచించినట్లు తెలుస్తోంది. చీరాలలో దూకుడు పెంచాలని వివరించినట్లు సమాచారం. రేపల్లె, అద్దంకి అభ్యర్థులైన ఎమ్మెల్యేలు సత్యప్రసాద్, రవికుమార్‌లు కొన్ని అంశాలను ప్రస్తావించగా, స్థానికంగా అందరి అభ్యర్థులు ఎప్పటికప్పుడు మాట్లాడుకోవాలని చెప్పారు. ఒక నియోజకవర్గంపై మరొకరికి తెలిసిన సమాచారాన్ని పంచుకుని సమన్వయం చేసుకోవాలని సూచించారు. లోక్‌సభ అభ్యర్థి అసెంబ్లీ అభ్యర్థులతో సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించినట్లు తెలిసింది. అసెంబ్లీ అభ్యర్థుల సూచనలకు అనుగుణంగా ఆయా నియోజకవర్గాల్లో పర్యటించాలని లోక్‌సభ అభ్యర్థికి సూచించారని సమాచారం. ఇతర పార్టీలు, పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థుల విషయంలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు టీడీపీ విషయంలో చేసిన మోసాలను కార్యకర్తలకు వివరించి ఏమైనా అపోహలుంటే తొలగించాలని సూచించారు. ఆ తర్వాత సభలో చంద్రబాబు తన ప్రసంగంలో చీరాలలో పోటీలో ఉన్న వైసీపీ, స్వతంత్ర అభ్యర్థులపై నిప్పులు చెరిగారు. ఆ స్వార్థపరులను దగ్గరకు రానివ్వదని స్పష్టం చేశారు. సభ అనంతరం లోక్‌సభ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రత్యేకంగా భేటీ అయ్యా చంద్రబాబు చేసిన సూచనలపై సమీక్ష చేసుకున్నారు. లోక్‌సభ అభ్యర్థి కృష్ణప్రసాద్‌తోపాటు సత్యప్రసాద్, ఆనంద్‌బాబు, వర్మ, కొండయ్యయాదవ్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, బీఎన్ విజయ్‌కుమార్‌తోపాటు లోక్‌సభ ఎన్నికల కో ఆర్డినేటర్ బాచిన చెంచుగరటయ్య బాబుతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

పింఛన్‌ల ఘనత టీడీపీదే

» అధికారంలోకి రాగానే రూ.4వేలు

» కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి



పథకాలపై అవగాహన కల్పిస్తున్న గొట్టిపాటి

బల్లికురవ, మే 1 : పేదకు పింఛన్‌లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అద్దంకి పట్టణంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే రవికుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరిగి కూటమి సూపర్‌సిక్స్ పథకాలు, మేనిఫెస్టోపై ఓటర్లను కలిసి వారికి వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని చెప్పారు. రూ.35 ఉన్న పింఛన్‌ను టీడీపీ రెండు వేలు చేసిందన్నారు. వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీకి ఐదేళ్లు పట్టిందన్నారు. వృద్ధులతో జగన్‌రెడ్డి ఆటలాడుకున్నాన్నారు. తీవ్రమైన ఎండల కాలంలో వృద్ధుల చేతికి పింఛన్ ఇవ్వకుండా బ్యాంకు ఖాతాలకు వేయడం సరికాదన్నారు. గత నెలలో కూడా 33 మంది వృద్ధులు ఎండల కారణంగా మృతిచెందిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తించి వెంటనే ఇళ్లకు పింఛన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనవద్దని ఈసీ ఆదేశించిందన్నారు. టీడీపీ రాగానే వలంటీర్లకు రూ.10వేల జీతంతో వ్యవస్థను పునరుద్ధరిస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. మంచి చదువులు ఉన్న వలంటీర్లకు ఉన్నతమైన ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. అందరికీ మంచి పాలన రావాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

ప్రజాగళం సభ సూపర్ సక్సెస్

స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం

కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం





చీరాలలో బుధవారం జరిగిన చంద్రబాబు సభకు వెల్లువలా తరలివస్తున్న మహిళలు (ఇన్‌సెట్లో) వాహనాల్లో పెద్దఎత్తున వస్తున్న కార్యకర్తలు

చీరాల, మే 1 : చీరాల బైపాస్‌రోడ్డులో 216 జాతీయ రహదారి పక్కనున్న టీడీపీ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ప్రజాగళం సభ సూపర్ సెక్సెస్ అయింది. చంద్రబాబు ప్రసంగం కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని దారులూ ప్రజాగళం సభకు చేరాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల శ్రేణులతో 216 జాతీయ రహదారి సుమారు 3 కిలోమీటర్లు మేర కూటమి పార్టీల శ్రేణులతో కిక్కిరిసింది. సభకు అందరూ స్వచ్ఛందంగా రావడం, అంచనాలకు మించి హాజరుతో నాయకులంతా రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రణాళికబద్ధంగా ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు నిర్వర్తించడం అందుకు కారణంగా శ్రేణులు చెప్పన్నాయి. సభకు హాజరైన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివురుగప్పిన నిప్పులా తన రాజకీయ చతురతను ప్రజాగళం సభను సూపర్ సక్సెస్ చేసి నిరూపించుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సభకు హాజరైన వారికి భోజనాలు, మంచి నీరు పూర్తి స్థాయిలో అందేవిధంగా కొండయ్య కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్ తమ వంతు బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించారు. బాపట్ల పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడిగా నియమితులైన బాచిన చెంచుగరటయ్య తనదైన రాజకీయ మంత్రాంగాన్ని చాటారు. కొండయ్య ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించాలో ఆచితూచి నిర్ణయం తీసుకున్నారు. శ్రేణుల మధ్య బేదాభిప్రాయాలు కలగకుండా ఏకతాటిపైకి తెచ్చి సభ సక్సెస్ చేయడంపై కూటమిలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ప్రజాగళం సభకు సంబంధించిన ముందస్తు సమచారం మూడు రోజులే అయినప్పటికీ అన్ని పనులను యుద్ధప్రాతిపదికన చేయించడంలో కొండయ్య తన మార్క్ కార్యదక్షతను చూపారు. వాస్తవానికి పట్టణంలో గడియార స్తంభం సెంటర్లో సభ ఏర్పాటు చేయాలని ముందస్తుగా భావించినా పార్టీ కార్యాలయం సమీపంలోని పొలాల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. సభ సక్సెస్ చేయడంపై పార్టీ నాయకుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమ య్యాయి. లోటుపాట్లు లేకుండా సభ సక్సెస్ కావడం వెనుక ఉమ్మడి కృషి ఉన్నప్పటికీ ప్రత్యేకించి కొండయ్య మార్క్ కనిపిస్తోందని కూటమి శ్రేణులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇది కొండయ్యకు మంచి మైలేజీ తెస్తుందంటున్నారు. సుమారు 25వేల మంది చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరైనట్లు అంచనా.



సభలో మూడు సిలిండర్లు చూపుతున్న మహిళలు



గ్రామాల నుంచి దండులా కదిలి వస్తున్న టీడీపీ కార్యకర్తలు

ప్రైవేటు వైద్యశాలల్లో ఫైర్‌సేఫ్టీ పరికరాలు ఉంచుకోవాలి

ఒంగోలు(కలెక్టరేట్), మే 1: జిల్లాలోని అన్ని ప్రైవేటు వైద్యశాలలో ఫైర్ సెఫ్టీకి సంబంధించిన పరికరాలన్ని సక్రమంగా పనిచేసేలా అందుబాటులో ఉంచుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సురేష‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రైవేటు క్లినికల్ ఎస్టాబ్లిస్మెంట్ యాక్ట్ ప్రకారం ఫైర్ ఎన్‌వోసీకి సంబంధించిన అన్ని పత్రాలు తప్పనిసరిగా అన్ని ఆసుపత్రులలో అందుబాటులో ఉంచాలన్నారు. ఆస్పత్రిలో పని చేసే ప్రతి ఒక్క సిబ్బందికి ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు రక్షణకు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఫైర్ సేఫ్టీ సర్టిఫికెట్స్, లైసెన్సులు ఎప్పటిక ప్పుడు రెన్యువల్ చేయించుకోవాలన్నారు.

5 నుంచి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

మద్దిపాడు, మే 1: ఎన్నికల విధుల్లో పాల్గొనే పీవో, ఏపీవో, ఓపీవో, అత్యవసర సర్వీసుల్లో విధులు నిర్వహిస్తున్న వారు ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని చీమకుర్తిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకున్న వారికి ఓటింగ్ ప్రక్రియ నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియలో పాల్గొనాలని బుధవారం ఓ ప్రకటనలో ఎంపీడీవో తెలిపారు.

రేపు గిద్దలూరుకు పవన్



గిద్దలూరు టౌన్, మే 1 : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 3న శుక్రవారం జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గిద్దలూరు రానున్నారు. ఆ మేరకు కూటమి నాయకులకు సమాచారం అందింది. 3న జయరామ్ లాడ్జి సమీపంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు జనసేన ఇన్‌చార్జ్ బెల్లంకొండ సాయిబాబా విలేకరుల సమావేశంలో తెలిపారు. 3న మధ్యాహ్నం 3గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో వినూత్న పాఠశాల సమీపానికి ఆయన చేరుకొని, అక్కడి నుంచి భారీ ర్యాలీగా సభాస్థలానికి చేరుకుంటారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు.

మన రాష్ట్రం కోసం మేము సైతం

ఐటీ ప్రొఫెషనల్స్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బాలకృష్ణ



మేము సైతం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సినీహీరో బాలకృష్ణ, తేజశ్విని, చందు తదితరులు

ఒంగోలు (కార్పొరేషన్), మే 1 : ఐదేళ్లలో అంధకారంలోకి వెళ్లిన రాష్ట్రంలో వెలుగులు నింపేందుకు ఐటీ ప్రొఫెషనల్స్ మేము సైతం అంటూ ముందుకొచ్చారు. ఈ మేరకు ఐటీ ప్రొఫెషనల్స్ కార్యాచరణ పోస్టర్‌ను టీడీపీ నాయకులు, ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకృష్ణ ఆవిష్కరించారు. స్థానిక కేబీ రెస్టారెంట్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాలకృష్ణ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రం కోసం ప్రొఫెషనల్స్ స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామం అన్నారు. ఐటీ ప్రొఫెషనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు పొడపాటి తేజస్విని మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో యువత భవిష్యత్ అంధకారంగా మారిందన్నారు. ఉద్యోగాలు లేక, ఉన్నత చదువులు చదువుకుని ఏమి చేయాలో తెలియని దుర్భర పరిస్థితిలో యువత ఉందని చెప్పారు. రాష్ట్రంలో చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే యువతకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. ఒంగోలు టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డి గెలుపు కోసం టీడీడబ్ల్యూ వింగ్ పనిచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి బండారు బాబు, సింగమనేని కృష్ణ, కొల్లూరి చందు, సోము, సుధీర్, సుమంత్, హరికృష్ణ, వేణు పాల్గొన్నారు.

రాజకీయ చిత్ర విచిత్రాలు

ఎన్నికల ప్రచారంలో రేషన్ డీలర్, ఫీల్డ్ అసిస్టెంట్




అక్కపల్లిలో వైసీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమణయ్య, పొట్టిపల్లిలో వైసీపీ ప్రచారంలో పాల్గొన్న రేషన్‌డీలర్ సుబ్బారాయుడు

కొమరోలు, మే 1 : మండలంలోని దద్దవాడ పంచాయతీలో బుధవారం జరిగిన వైసీపీ ప్రచారానికి ఆ పార్టీ అభ్యర్థి కుందురు నాగార్జునరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కపల్లి డీలర్ సీగె సుబ్బరాయుడు, ఫీల్డ్ అసిస్టెంటు భూమా రమణయ్యలు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మండలంలోని పొట్టిపల్లి గ్రామం లో జరిగిన వైసీపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో డీలర్ సీగె సుబ్బరాయుడు పాల్గొన్నారు. ఇదే పంచాయతీలోని అక్కపల్లి గ్రామంలో దద్దవాడ ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ భూమా రమణయ్య ప్రచారంలో పాల్గొనారు. ప్రభుత్వం, ప్రభుత్వ అనుబంధ సంస్థలకు చెందిన వారు ప్రచారంలో పాల్గొనడం ఎన్నికల నియమావళిని విస్మరించడమే అని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ విషయమై టీడీపీ ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు నాయకులు తెలిపారు.



ఒంగోలులో సమావేశమైన శ్రీరామమూర్తి, కుసుమకుమారి, పొన్నలూరు శ్రీనివాస ఫణి, గంజాం శ్రీరంగనాథ్, చీమకుర్తి రాఘవేంద్రరావు




పథకం ప్రకారం నిర్వీర్యం

బ్రాహ్మణుల ఓట్లే లక్ష్యంగా 2019 ఎన్నికల ముందు తాము అధికారంలోకి వస్తే బ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.1000 కోట్లు కేటాయిస్తామని, ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలకు తోడు మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడతామని జగన్మోహన రెడ్డి హామీఇచ్చారు. ఆ హామీని నమ్మిన బ్రాహ్మణులు అత్యధిక శాతం వైసీపీకి అండగా నిలిచారు. అధికారంలోకి వచ్చాక జగన్ అందుకు భిన్నంగా వ్యవహరించారు. కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేశారు. రూ.1000 కోట్లలో పదోవంతు కూడా ఇప్పటివరకు కేటాయించలేదని బ్రాహ్మణులు చెబుతున్నారు.

వైసీపీపై బ్రాహ్మణాగ్రహం

- అధికార పార్టీ వైఖరిపట్ల తీవ్ర అసంతృప్తి
- టీడీపీ ఏర్పాటు చేసిన కార్పొరేషన్‌ను పథకం ప్రకారం నిర్వీర్యం
- ఆలయాల ధ్వంసం, అర్చకులపై దాడులు
- ఒంగోలు నగరంతోపాటు జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణుల పొలాలు అధికార పార్టీ నేతల కబ్జా
- తెలుగుదేశంలోకి పలువురు బ్రాహ్మణ నాయకులు
- వారికి వైసీపీ నాయకుల బెదిరింపులు




ఒంగోలు(కల్చరల్), మే 1 : సమాజంలో అగ్రవర్ణంగా పేరొంది, సర్వేజనా సుఖినోభవంతు అనుకునే బ్రాహ్మణుల్లో వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహజ్వాలలు పెల్లుబుకుతున్నాయి. గత ఎన్నికలలో అధికశాతం బ్రాహ్మణులు వైసీపీకి అండగా నిలిచారు. 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తాము తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యామనే ఆవేదన ఇప్పుడు వారిలో బలంగా ఉంది. బ్రాహ్మణుల ఆర్థిక అవసరాలు తీర్చటానికి, వారికి అండగా నిలవటానికి గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్రబాబు బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి తగినన్ని నిధులు కేటాయిస్తే, వైసీపీ వచ్చాక దానిని ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేసిందని బ్రాహ్మణులు విమర్శిస్తున్నారు. కార్పొరేషన్‌కు నిధులు కేటాయించక పోగా, దాని ద్వారా అంతకుముందు అందుతున్న పథకాలన్నీ వైసీపీ ప్రభుత్వం అటకెక్కించింది. అంతేగాకుండా వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అనేక దేవాలయాలు ధ్వంసమయ్యాయి. అర్చకులపై వైసీపీ నాయకుల దాడులు విపరీతంగా పెరిగాయి. ఇన్ని జరుగుతున్నా సీఎం జగన్ అక్రమార్కులపై ఈగను కూడా వాలనివ్వకపోవడంతో బ్రాహ్మణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.

టీడీపీలోకి బ్రాహ్మణ నాయకులు

గత ఎన్నికలలో వైసీపీకి అండగా నిలిచి పార్టీ విజయం కోసం పనిచేసిన బ్రాహ్మణ నాయకులను స్థానిక ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోకపోవటం, కొంతమంది నాయకులకు మాత్రమే విలువ ఇస్తుండటంతో పలువురిలో అసంతృప్తి నెలకొంది. దీంతో వారు తమ సామాజిక వర్గానికి గతంలో అండగా నిలిచిన టీడీపీని ఎంచుకుంటున్నారు. ఇప్పటికే ఒంగోలు బ్రాహ్మణ సేవాసమితి కార్యదర్శి గంజాం శ్రీరంగనాథ్, కార్యవర్గ సభ్యులు ముక్తినూతలపాటి వాసు, ప్రముఖ వేద, జ్యోతిష్య పండితులు వ్యామజాల ప్రసన్నకుమార్ వంటి వారు తమ అనుచరులతో టీడీపీ కూటమి అభ్యర్థి దామచర్ల జనార్దన్ సమక్షంలో పార్టీలో చేరగా, ఈ దిశగా మరికొంత మంది బ్రాహ్మణ ప్రముఖులు సైతం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. టీడీపీలో చేరిన వారికి వైసీపీ నాయకుల నుంచి బెదిరింపులు వస్తున్నాయని, ప్రస్తుతం సమితిలో వారి పదవులకు రాజీనామాలు చేయాలని అంటున్నట్లు వినికిడి. అంతేకాకుండా ఇందుకోసం వారు పలువురు సమితి సభ్యుల నుంచి కూడా సంతకాలను సేకరిస్తున్నట్లు సమాచారం.

అర్చకులపై అమానుష దాడులు

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకవైపు అనేక దేవాలయ భూములను ఆ పార్టీ నేతలు కబ్జా చేశారు. ఒంగోలు నగరంలో సైతం బ్రాహ్మణులకు చెందిన విలువైన స్థలాలను వైసీపీ నేతలు కబ్జా చేసిన ఉదంతాలు లెక్కకుమిక్కిలి వెలుగులోకి వచ్చాయి. మరోవైపు దేవదాయ శాఖ పరిధిలో ఉన్న ఆలయాలకు నిధులు కేటాయించకుండా వాటిని నిర్వీర్యం చేసే ప్రయత్నాలు కొనసాగాయి. ఇక రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో దేవాలయాల విధ్వంసం, రథాలు తగలబడటం వంటివి జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తోంది. ఇదిలా ఉంటే రాష్ట్రంలో అనేకచోట్ల వైసీపీ నాయకులు ఆలయాల్లో అర్చకులను దుర్భాషలాడటం, వారిపై దాడి చేయడం పరిపాటిగా మారింది. తాజాగా కాకినాడలో జరిగిన సంఘటనతో బ్రాహ్మణులలో ఆక్రోశం మరింత పెరిగింది. కొన్నిచోట్ల బ్రాహ్మణులు సాక్షాత్తు గాయత్రి స్వరూపంగా భావించే జంధ్యాన్ని సైతం వైసీపీ నాయకులు తెంచివేసి అవమానించారు. ఇక దేవాలయాలలో అర్చకుల నియామకాన్ని అధికార పార్టీకి చెందిన ప్రయివేటు ఏజెన్సీలకు ఇవ్వాలని కొన్ని దేవాలయాలలో ప్రయత్నించటం, దానిని పురోహిత, బ్రాహ్మణ సంఘాలు తీవ్రంగా ప్రతిఘటించటం జరిగాయి. ఈ విధంగా వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రాహ్మణుల పట్ల తీవ్ర వివక్ష కొనసాగుతుండటమే కాకుండా తమకు రక్షణ లేకుండా పోయిందనే భావన సైతం వారిలో నెలకొంది.



కాకినాడ శివాలయంలో అర్చన సరిగా చేయలేదని అర్చకుడిపై వైసీపీ కార్పొరేటర్ దాడి చేసిన ఘటనలో అధికారులకు వినతిపత్రం ఇస్తున్న పూజారులు

కార్పొరేషన్‌ను రద్దు చేసే కుట్ర



కామరాజుగడ్డ కుసుమకుమారి, బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా మాజీ కో ఆర్డినేటర్

ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు ప్రవేశపెట్టిన అన్న క్యాంటీన్ లాంటి వాటిని ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ తీసివేశారు. అదేవిధంగా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను కూడా చంద్రబాబు ప్రారంభించారని, దానిని కొనసాగిస్తే ఆ ఖ్యాతి చంద్రబాబుకు దక్కుతుందని జగన్ భావిస్తున్నట్లు అనిపిస్తుంది. అందుకే బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసేలా అనేక పన్నాగాలు పన్నారు.

బ్రాహ్మణులు ఏకం కావాలి



టీవీ శ్రీరామమూర్తి, రాష్ట్ర కోఆర్డినేటర్, టీడీపీ బ్రాహ్మణ సాధికార కమిటీ

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో బ్రాహ్మణులపై ముఖ్యంగా ఆలయాల అర్చకులపై దాడులు నిత్యకృత్యమయ్యాయి. సమాజంలో ప్రతి ఒక్కరూ బ్రాహ్మణులను గౌరవిస్తారు. వైసీపీ నాయకులు మాత్రం వారిపై తమ పెత్తనాన్ని చెలాయిస్తూ వారిని దూషించటం, చేయి చేసుకోవటం వంటి చర్యలకు దిగారు. బ్రాహ్మణుల పట్ల వైసీపీకి ఉన్న కక్ష అర్థం అవుతోంది. అర్చకులపై దాడులు చేసిన వారి మీద తక్షణమే కఠిన చర్యలు తీసుకోకుండా ఉదాసీన వైఖరి అవలంబింటం దారుణం. అందుకే రానున్న ఎన్నికల్లో వైసీపీకు బుద్ధి చెప్పేందుకు బ్రాహ్మణులు ఏకం కావాలి.



తాళం వేసి ఉన్న ఒంగోలులోని బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ

నాడు అండగా టీడీపీ ప్రభుత్వం

2014 ఎన్నికల ముందు పాదయాత్రలో బ్రాహ్మణుల కష్టాలను స్వయంగా గమనించిన చంద్రబాబు తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అధికారం చేపట్టిన తర్వాత తన మాటను నిలబెట్టుకుంటూ ఆయన దేశంలోనే తొలిసారిగా ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశారు. అంతేగాకుండా పుష్కలంగా నిధులు కేటాయించారు. బ్రాహ్మణులలో పేదవారు, పురోహితులు, అర్చకులకు ఆసరాగా అనేక పథకాలకు రూపకల్పన చేసి వారికి కార్పొరేషన్ అండగా నిలిచింది. జిల్లాలో సైతం అనేక బ్రాహ్మణ కుటుంబాలకు లక్షలాది రూపాయల నిధులు వివిధ పథకాల ద్వారా అందాయి.

ఒకటొకటిగా పథకాలు రద్దు

- గత టీడీపీ హయాంలో ఏర్పాటుచేసిన ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణుల సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసింది. ప్రస్తుత ప్రభుత్వం కొంతకాలంగా ఒకటొకటిగా వాటిని రద్దు చేయటం లేదా అమలు చేయకుండా కాలాయాపన చేయటం జరుగుతోంది.
- గత టీడీపీ హయాంలో బ్రాహ్మణ కుటుంబాలలోని వృద్ధులకు కార్పొరేషన్ ద్వారా వృద్ధాప్య పింఛన్ లభించేది. ఒక కుటుంబంలో ఇద్దరు లేక ముగ్గురు వృద్ధులు ఉన్నప్పటికీ అందరికీ పింఛన్ వచ్చేది.
- జగన్ ప్రభుత్వం ఒక కుటుంబంలో కేవలం ఒకరికే పింఛన్ అంటూ కోతపెట్టటమే కాకుండా ఆ ఒకరికి కూడా కార్పొరేషన్ ద్వారా కాకుండా సామాజిక పింఛన్ పథకానికి మార్పు చేశారు. ఈ క్రమంలో గతంలో పింఛన్ పొందుతున్న అనేకమంది బ్రాహ్మణ వృద్ధుల పేర్లు సామాజిక పింఛన్ పథకంలో కనిపించకుండా పోయి వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
- గత టీడీపీ హయాంలో వయసుతో నిమిత్తం లేకుండా, భర్తను కోల్పోయినా లేదా భర్త వదిలేసిన ఒంటరి బ్రాహ్మణ మహిళలకు సైతం నెలవారీ పింఛన్ కార్పొరేషన్ ద్వారా అందేది.
- వైసీపీ ప్రభుత్వం ఆ పింఛన్‌ను సైతం నిలుపుదల చేసింది.
- విదేశాలకు వెళ్లి చదువుకోవాలనుకునే బ్రాహ్మణ విద్యార్థులకు కార్పొరేషన్ ద్వారా ఆర్థిక సహాయం గతంలో అందేది.
- వైసీపీ ప్రభుత్వం దానిని సైతం నిలిపివేసింది.
- బ్రాహ్మణులు చనిపోయినప్పుడు దహనక్రియల ఖర్చుల కోసం 'గరుడ' పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేసేవిధంగా గత ప్రభుత్వం ఏర్పాటుచేసింది. అప్పట్లో ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్న పది నుంచి పదిహేను రోజులలో రు.10 వేలు నేరుగా చనిపోయిన వ్యక్తి వారసులకు అందేవి.
- ప్రస్తుతం ఈ పథకం కింద దరఖాస్తు చేసుకుని జిల్లాలో అనేక మంది నెలల తరబడి ఎదురుచూస్తున్నారు.
- కారు వంటి నాలుగు చక్రాల వాహనాలు కొనుగోలు చేసుకుని దానిని అద్దెకు తిప్పటం ద్వారా స్వయం ఉపాధి పొందేవిధంగా గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ ద్వారా బ్రాహ్మణ యువతకు రుణాలు ఇచ్చారు.
- వైసీపీ ప్రభుత్వ హయాంలో అది అమలు కావటం లేదు. ఇలా అనేక పథకాలను నిలిపివేసింది.

తూర్పున టీడీపీ ప్రచార హోరు

- ముమ్మరంగా సాగిస్తున్న దామచర్ల, స్వామి, బీఎన్
- అండగా బంధువులు, ఆత్మీయులు
- పోలింగ్ కేంద్రం స్థాయిలో కదిలిన కేడర్,
- ఊరూవాడా పసుపు సైనికులతో సందడి
- లోకేష్, బాలకృష్ణ పర్యటనలతో మరింత జోష్

ఒంగోలు మే 1, (ఆంధ్రజ్యోతి) : జిల్లా తూర్పు ప్రాంతంలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టీడీపీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. కీలక ఘట్టమైన నామినేషన్ల దాఖలు, పరిశీలన, ఉపసంహరణలు అన్ని ముగిసి రంగంలో ఉన్న అభ్యర్థులు, బ్యాలెట్ పత్రాల నమూనాలపై కూడా స్పష్టత రావడంతో పూర్తి స్థాయిలో ప్రచారంలో నిమగ్నమయ్యారు. ఎన్నికల ప్రచారానికి కూడా మరో పది రోజులు మాత్రమే గడువు ఉంది. పోటీలో ఉన్న టీడీపీ అభ్యర్థి దామచర్ల జనార్దన్(ఒంగోలు), డాక్టర్ స్వామి(కొండపి), బీఎన్ విజయకుమార్(సంతనూతలపాడు)లు ఉదయం నుంచి రాత్రి వరకు ఎండను సైతం లెక్క చేయకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. నాలుగు రోజుల క్రితం వరకు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేసిన వారు ప్రస్తుతం ప్రచార రథాలపై వీధుల్లో తిరగడానికి, కాలనీల్లో గ్రూపు మీటింగ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారు. అలా బుధవారం ఒంగోలు అభ్యర్థి దామచర్ల జనార్దన్ నగరంలోని వీఐపీ రోడ్డులో రెండు డివిజన్లు కలిసి వచ్చేలా రోడ్డుషో నిర్వహించగా మండుతున్న ఎండలో సైతం పెద్దసంఖ్యలో కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. కొండపి అభ్యర్థి డాక్టర్ స్వామి టంగుటూరు మండలం ఆలకూరపాడు, అనంతవరం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ముమ్మరంగా పొగాకు గ్రేడింగ్ పనులు జరుగుతుండటంతో స్థానిక నేతలతో కలిసి గ్రేడింగ్ పందిళ్ల వద్దకు వెళ్లి మహిళలను కలిసి ఓట్లు అభ్యర్థించారు. సంతనూతలపాడు అభ్యర్థి బీఎన్ విజయకుమార్ కామేపల్లివారిపాలెం, ఇలపావులూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థులకు మద్దతుగా వారి కుటుంబ సభ్యులు గ్రామాలు, కాలనీలలో ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. మంగళవారం ఒకే రోజు తూర్పు ప్రాంతంలో పర్యటించిన యువనేత నారా లోకేష్, సినీ హీరో నందమూరి బాలకృష్ణ సభలతో మరింత జోష్ వచ్చింది. ఒంగోలు నగరంలోని పలు డివిజన్లతో పాటు కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో బుధవారం కేడర్ విస్తృతంగా ప్రచారం కొనసాగించింది.



గ్రేడింగ్ మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే స్వామి



ఎన్నికల ప్రచారంలో బీఎన్ విజయ్‌కుమార్

దామచర్లకు బ్రహ్మరథం..!

వీఐపీరోడ్‌లో వెల్లువెత్తిన అభిమానం

ఒంగోలు (కార్పొరేషన్), మే 1 : తెలుగుదేశం పార్టీ కూటమి ఒంగోలు అభ్యర్థిగా పోటీ చేస్తున్న దామచర్ల జనార్దన్‌కు నగరంలోని 34వ డివిజన్‌లోని ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బుధవారం వీఐపీరోడ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం, రోడ్‌షోకు ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ శ్రేణులు, మహిళలు కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఐదేళ్లపాటు వైసీపీ పాలనలో విసుగుచెందిన ప్రజలు టీడీపీ గెలుపు కోసం దామచర్ల ప్రచార కార్యక్రమంలో పాల్గొని నినాదాలు చేశారు. అనంతరం దామచర్ల మాట్లాడుతూ ఒంగోలు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన నాయకుడుగా మీ ముందుకు వచ్చానని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, అవినీతికి ఆస్కారం లేని పాలన టీడీపీతోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.



వీఐపీ రోడ్డులో దామచర్ల రోడ్డుషోలో అశేషజనవాహిని

మద్యం కోసం బారులు

- రోడ్లపై వరకు నిల్చుంటున్న మందుబాబులు
- మధ్యాహ్నానికే ప్రభుత్వ దుకాణాల మూత
- బ్లాక్ మార్కెట్‌కు తరలింపు

మార్కాపురం, మే 1 : రాష్ట్రంలో నాణ్యత లేని 'జే' బ్రాండ్ మద్యం సరఫరాతో ప్రభుత్వాధినేత జగన్ లక్షలు గడించాడన్న ఆరోపణలు ప్రతిపక్షాలు చేస్తున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత కూడా యథేచ్ఛగా నాసిరకం బ్రాండ్ల('జే'బ్రాండ్) మద్యాన్ని ప్రభుత్వం యథేచ్ఛగా సరఫరా చేస్తోంది. గత ఏడాదిలో ఏ నెలలో, ఏ షాపులో ఎంత మద్యం విక్రయించారన్న లెక్కల ఆధారంగా చేసుకొని ఇప్పుడు ప్రభుత్వ మద్యం దుకాణాలలో ఏరోజుకారోజు విక్రయాలు చేస్తున్నారు. నిబంధనల మేరకు విక్రయిస్తున్నామని ఎస్‌ఈబీ అధికారులు చెబుతున్నప్పటికీ ప్రభుత్వ మద్యం దుకాణాలో అమ్మకాలు వైసీపీ నేతల కనుసన్నల్లోనే నడుస్తున్నాయనడం యథార్థం. పేరుకు ప్రభుత్వ మద్యం దుకాణాలలో విక్రయాలు చేస్తున్నట్లు చూపినప్పటికీ దొడ్డిదారిలో అధికారపార్టీ నాయకులు ఏర్పాటు చేసుకున్న రహస్య స్థావరాలకు చేరుతున్నాయి. మద్యం దుకాణాలలో పనిచేస్తున్న సిబ్బంది నియామకాలు సైతం వైసీపీ నేతల కనుసన్నల్లోనే జరిగాయి. దీంతో ఉద్యోగాలు పొందిన సిబ్బంది విధేయత ప్రదర్శిస్తూ చేతివాటం చూపుతున్నారు. నాలుగురాళ్లు వెనకేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు సైతం తమవాటా తాము తీసుకుంటూ మిన్నకుంటున్నారు.

బ్లాక్ మార్కెట్‌కు ప్రభుత్వ మద్యం

ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారా విక్రయించాల్సిన మద్యం ఆపద్ధర్మ అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో బ్లాక్ మార్కెట్‌కు తరలివెళ్తోంది. అధికారపార్టీ నాయకులు మనుషులను ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ దుకాణాల నుంచి మద్యం కొనుగోలు చేసి తరలించడం ఒక కోణం కాగా, సిబ్బంది సహకారంతో 'నోస్టాక్' నెపంతో దుకాణాలు మూసి వేసి మద్యాన్ని తరలించడం మరో కోణం. ఇలా మద్యం తరలించడం ద్వారా ఒక్కొక్క క్వార్టర్‌కు రూ.30లు రాజకీయ నాయకులు అదనంగా ఖర్చు చేస్తున్నారు. అదనంగా పెట్టిన రూ.30లను దుకాణంలో పనిచేసే సిబ్బంది, అధికారులు వాటాలుగా పంచుకుంటున్నారు.

రోడ్లపైకి క్యూ కడుతున్న మందుబాబులు

ఎన్నికల నిబంధనల పేరుతో ఎస్‌ఈబీ అధికారులు మద్యం విక్రయాలకు రేషన్ విధించారు. దీంతో ప్రతి రోజూ మధ్యాహ్నానికే విక్రయాలు నిలిపివేసి దుకాణాలు మూసివేస్తున్నారు. దీంతో మందుబాబులు బార్లలో అధిక ధరలకు మద్యం కొనుగోలు చేయలేక దుకాణాల ఎదుట క్యూ కడుతున్నారు. 45 డిగ్రీల ఎండ తీవ్రతను సైతం లెక్క చేయకుండా ఎండలో నిలబడి మరీ మందు కొంటున్నామని వారు విమర్శిస్తున్నారు.



మార్కాపురంలో ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద బారులు తీరిన మందుబాబులు

సామాన్య కార్యకర్తకు ఒక్క అవకాశం ఇవ్వండి

- పుల్లలచెరువు ప్రచారంలో టీడీపీ కూటమి అభ్యర్థి ఎరిక్షన్‌బాబు
- ఎర్రగొండపాలెంలో పాస్టర్లతో ఆత్మీయ సమావేశం


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు, మే 1: ప్రస్తుత ఎన్నికల్లో టీడీపీ నుంచి సామాన్య కార్యకర్తగా తాను పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు పేర్కొన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే వైపాలెం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు. బుధవారం పుల్లలచెరువు మండలం ఐటీవరం పంచాయతీ రెంటపల్లి, సిద్దెనపాలెం, సుద్దకురువతాండల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరుగలాంటే టీడీపీని ఆదరించాలన్నారు. నియోజకవర్గంలో ప్రతి గడపలో సమస్య తెలిసిన వ్యక్తిని అని అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే వృద్ధులకు నెలకు 4వేల పింఛన్, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాసు సిలిండర్లు, నెలకు 18 నుంచి 60 ఏళ్ల లోపు మహిళకు 1500 ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, టీడీపీ నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి, కాకర్ల కోటయ్య, గజ్వేల్లి భాస్కర్, ఉప్పల హనుమంతు, కే.కుమార్, మేడికొండ లక్ష్మి నారాయణ, శనగా నారాయణరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్టర్లతో ఆత్మీయ సమావేశం

ఎర్రగొండపాలెం : పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చి గౌరవించిన ఘనత టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు దక్కుతుందని టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరక్షన్‌బాబు అన్నారు. ఎర్రగొండపాలెం టీడీపీ కార్యాలయంతో బుధవారం జరిగిన నియోజకవర్గ పాస్టర్లతో ఆయన ఆత్మీయ సమా వేశం నిర్వహించారు. టీడీపీ అధికారం చేపట్టిన వెంటనే నియోజకవర్గంలలో క్రైస్తవ సంఘాల పాస్టర్లను గౌరవించి వారు ఆర్థికంగా నిలదొక్కుకొనేలా ప్రోత్సహిస్తామన్నారు. మే 13న జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి మద్దతుగా నిలవాలని కోరారు. జడ్పీమాజీ ఉపాధ్యక్షులు డాక్టరు మన్నె రవీంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలోని పాస్టర్లకు భరోసా ఇచ్చి నమ్మకం కలిగించిన నాయకుడు టీడీపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబు అని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సాధుసుందర్‌సింగ్, నాయకులు ఎంఐ ప్రసాదు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎల్.అబ్రహం, కిన్నెర దేవసహాయం, చేదూరి గంగయ్య, నవజీవన పాస్టర్ల నియోజకవర్గ అధ్యక్షులు మాకం జీవయ్య, చేదూరి లక్ష్మయ్య, ఐదు మండలాలనుంచి వచ్చిన పాస్టర్లు పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన పాస్టర్లు


ప్రచారం నిర్వహిస్తున్న చెల్సియా, అజిత్‌లు

అభివృద్ధి ప్రధాత చంద్రబాబునాయుడు

పెద్ద దోర్నాల : అభివృద్ధి ప్రధాత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని గూడూరి ఎరిక్షన్‌బాబు కుమార్తె చెల్సియా అన్నారు. మండలంలోని ఐనముక్కల గ్రామంలో చల్సియా, ఎరిక్షన్‌బాబు తనయుడు అజిత్‌లు బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించారు. సైకిల్ గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఎరిక్షన్‌బాబును, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని గెలిపించాలని వారు అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ఏర్వ మల్లికార్జున రెడ్డి, నాయకులు షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చంటి, దేసు నాగేంద్రబాబు, షేక్ ఇస్మాయిల్, భాష, ఎలకపాటి చంచయ్య, బట్టు సుధాకర్ రెడ్డి, జంగిలి పిచ్చయ్యకే సుబ్బారెడ్డి, షేక్ మంజూర్ భాష, బోళ్ల రమణారెడ్డి పాల్గొన్నారు.

అవీ..ఇవీ..

రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు

పెద్దారవీడు, మే 1: రైతులకు రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచిన్నట్లు మండల వ్యవసాయాధికారి కె.బుజ్జిబాయ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం మండలంలో పచ్చిరొట్ట విత్తనాలైన జనుములు, పిల్లిపెసలు, జీలుగులు 50శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. మండలంలో జనుములు 6 టన్నులు, జీలుగలు 4 టన్నులు, పిల్లిపెసర 2 టన్నులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. జీలుగలు క్వింటా రూ.8800 సబ్సిడీ పోను రూ.4400లు, జనుములు రూ.8800లకు రాయితీ పోను రూ.4400లు, పిల్లిపెసర రూ.13,400లకు రాయితీ పోను రూ.6700లు రైతులు చెల్లించాలని తెలిపారు. పచ్చిరొట్ట విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పొలం పాసుబుక్, మొబైల్ నెంబర్లతో రైతుభరోసా కేంద్రాలలో సంప్రదించాలన్నారు.

ఖాళీ చలివేంద్రాలు

గిద్దలూరు, మే 1 : గిద్దలూరు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలు మూన్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. బుధవారం కుమ్మరాంకట్ట కూడలిలో రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాలు ఖాళీగా కనిపించాయి. తాగునీటి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంతో నీటి కోసం వెళ్లిన వారు నిరాశకు గురయ్యారు. ఈ విషయం గురించి సోషల్ మీడియాలో వార్తలు రావడంతో మున్సిపల్ అధికారులు స్పందించి అప్పటికప్పుడు కొన్ని క్యాన్ల నీటిని ఏర్పాటు చేయడం గమనార్హం. ఉదయం నుంచి సాయంత్రం వరకు తగినన్ని నీటిని ఎప్పుడూ చలివేంద్రాలలో ఉంచే ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నైతిక విలువలపై శిక్షణ

గిద్దలూరు, మే 1 : నైతిక విలువలపై విద్యార్థులకు, యువకులకు ఎస్ఐవో ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని చిన్నమసీదు ఆవరణలో వారం రోజులపాటు నైతిక విలువల పెంపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఐవో ప్రతినిధులు ఎస్.ఎం.కదీర్, నాయబ్‌రసూల్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జనరల్ అబ్జర్వర్


సూచనలిస్తున్న మెహతా

త్రిపురాంతకం, మే 1: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మయూర్ కే మెహతా స్థానిక అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. వెల్లంపల్లి, గుట్లఉమ్మడివరం, ఒడ్డుపాలెం, మిట్టపాలెం గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అయా కేంద్రాలలోని సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎర్రగొండపాలెం ఆర్వో శ్రీలేఖ, తహసీల్దారు రామకృష్ణ శివప్రసాద్, ఎస్సై సాంబశివయ్య, ఎంఈవో రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణ


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పొదిలి, మే 1 : రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాతమైన వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని సీఐ మల్లికార్జున్‌రావ్ అన్నారు. బుధవారం మండలంలో కుంచేపల్లి, అక్కచెరువు, మల్లవరం, ఆముదాలపల్లి, అన్నవరం గ్రామాలలో కవాత్తు నిర్వహించారు. అనంతరం ఎస్పీ ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్, ఆర్మ్‌డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో, పోలింగ్ స్టేషన్‌ల వద్ద శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే ఘటనలు జరిగినా వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. ఓటర్లను ప్రలోభపెట్టే, భయాందోళనలకు గురిచేసే కార్యక్రమాలు తెలిసినా వెంటనే తెలియజేయాలన్నారు. అలాంటివారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాంటి ఘటనలు జరిగినప్పుడు 100, 112కు ఫోన్ చేయాలన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

పెద్ద దోర్నాల, మే 1: ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్సై అంకమరావు అన్నారు. మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచెర్ల, గంటవానిపల్లె గ్రామాల్లో కేంద్రబలగాలతో బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అంకమరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎలాంటి ఘర్షణలకు పోకుండా స్వతంత్రంగా ఓటు వేసుకునేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పర్యటిస్తున్నట్లు చెప్పారు.

అక్రమంగా మట్టి తరలింపు

గిద్దలూరు, మే 1 : మండలంలోని అంబవరం గ్రామంలో చెరువుమట్టి అక్రమంగా తరలి వెళుతోంది. అక్రమార్కులు చెరువులో ఉన్న మొరస మట్టిని ట్రాక్టర్ల ద్వారా తవ్వుకుని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. చెరువులో ఎక్కడపడితే అక్కడ గుంతలు చేసి మట్టి తోలుతుండడంతో వర్షం నీరు చేరిన సందర్భాలలో గుంతలు అని తెలియక పిల్లలు, పశువులు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయి. అక్రమ మట్టి తవ్వకాలను నిలుపుదల చేయాలని గ్రామస్థులు రెవెన్యూ అధికారులకు బుధవారం ఫిర్యాదు చేశారు.

టీడీపీలో జోరుగా చేరికలు


టీడీపీలో చేరిన కార్యకర్తలు

తర్లుపాడు, మే 1: మండలంలోని బుడ్డపల్లెలో 20 వైసీపీ కుటుంబాలు బుధవారం టీడీపీలో చేరాయి. దేవెండ్ల నారాయణ, బత్తుల సుబ్బయ్య, బుత్తల కొండయ్య, దేవెండ్ల కొండయ్య, వేముల తిరుపతయ్య, వేముల ఏడుకొండలు, బత్తుల ఆంజనేయులు, మల్లి కృష్ణవేణి, పార్వతమ్మ, బాల నాగమ్మ, బత్తుల శీను, బండారు చిన్న ఆంజనేయులు, పి.ఏడుకొండలతో పాటు మరో 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరికి జడ్పీటీసీ మాజీసభ్యుడు రావి బాసపతిరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపురెడ్డి, మాజీ ఎంపీటీసీ పి.గోపినాథ్ చౌదరి, మాజీ సొసైటీ అధ్యక్షులు తిప్పిరెడ్డి వెలుగొండారెడ్డి, నంద్యాల కాశయ్య, సుబ్బారావు, శీను పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న కందుల రోహిత్‌రెడ్డి

తర్లుపాడు : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టీడీపీని ఆదరించాలని యువనాయకులు కందుల రోహిత్‌రెడ్డి కోరారు. మండలంలోని కలుజువ్వలపాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న మేనిఫెస్టో గురించి ప్రజలకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుతుందన్నారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పులవేముల ఏసుదాసు, నరసింహారావు, అచ్చిరెడ్డి, నాలి బాలయ్య, నంబుల లక్ష్మయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే గిద్దలూరు అభివృద్ధికి బాటలు

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి


అయ్యావారు పల్లె నుంచి టీడీపీలో చేరిన కార్యకర్తలు

గిద్దలూరు టౌన్, మే 1 : టీడీపీతోనే గిద్దలూరు నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పడతాయని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. బుధవారం స్థానిక టీడీపీ కార్యాల యంలో అర్ధవీడు మండలం అయ్యావారిపల్లె గ్రామానికి చెందిన శ్రీపతి పుల్లయ్య ఆధ్వర్యంలో 30 కుటుంబాలు టీడీపీలో చేరాయి. అలాగే పాపినేనిపల్లె సర్పంచ్ పుల్లారావు ఆధ్వర్యంలో మండ్ల శ్రీనివాసులు, బోగం నడిపిరాజు, కేసనబోయిన నరసింహ, శ్రీనులు ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరారు.

సోదరుడి గెలుపు కోసం..

టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరి గీత బుధవారం రాచర్ల మండలం యడవల్లి పంచాయతీలోని యడవల్లి, చెర్లోపల్లి, అంకిరెడ్డిపల్లి గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గీత మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలు టీడీపీతోనే తీరుతాయన్నారు. ఆ దిశగా ముత్తుముల అశోక్‌రెడ్డి అభివృద్ధి చేసి చూపిస్తారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ముత్తుముల అశోక్‌రెడ్డికి, పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాసరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి

గిద్దలూరు టౌన్ : ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి రాగానే మాజీ సైనికుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, ఈ ప్రాంతంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తానని టీడీపీ అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని చీతిరాల కళ్యాణ మండపం నందు నియోజకవర్గంలోని మాజీ సైనికులు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ దేశరక్షణలో ఈ ప్రాంతం నుంచి అధిక సంఖ్యలో సైనికులు ఉండడం మన ప్రాంతానికి గర్వకారణమన్నారు. ఈహెచ్ఎస్ వైద్యశాలకు, మిలటరీ క్యాంటీన్‌కు ప్రభుత్వ స్థలం మంజూరు చేస్తామన్నారు. ఎన్‌డీఏ కూటమి శాసనసభ అభ్యర్థిగా తాను, పార్లమెంటు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాసుల రెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. సైనిక కుటుంబాలు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. సమావేశంలో మాజీ సైనిక ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ ఎస్.వేణుగోపాల్, సభ్యులు కోటారెడ్డి, నరసింహులు, లక్ష్మణ్‌బాబు, యోగేశ్వరరావు, ఎఆర్‌కెరెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మీరంగయ్య, చెన్నయ్య, పాల్గొన్నారు.

కొమరోలు : స్థానికుడైన గిద్దలూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్‌రెడ్డిని ఆదరించాలని మాజీ ఎంపీటీసీ సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని ఇడమకల్లు పంచాయతీలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత టీడీపీ హయాంలో ఎమ్మెల్యే ఉన్న అశోక్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులు గుర్తుచేశారు. మండల నాయకులు పాల్గొన్నారు.

కంభంలో 44 డిగ్రీల ఉష్ణోగ్రత


నిర్మానుష్యంగా ఉన్న వీధి

కంభం, మే 1 : నాలుగు రోజులుగా కంభం మండలంలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు ఉండడంతో ప్రధాన రహదారులన్నీ ఉదయం 10గంటలకే నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎన్నికల సమయంలో ఆయా పార్టీల అభ్యర్థులు, కార్యకర్తలు, నాయకులతో రోడ్లన్నీ జనసంచారంతో, ప్రచారంతో కళకళలాడాల్సిన రోడ్లు వడగాల్పుల దెబ్బకు ఉదయం 9 గంటలకే ప్రచారాలు ముగించుకుని ఇళ్లకు పరుగులు పెడుతున్నారు. మే నెల ప్రారంభంలోనే ఇలా ఉంటే ఈ నెలాఖరు వరకు ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

కందుల సమక్షంలో టీడీపీలోకి చేరికలు


టీడీపీలో చేరిన కార్యకర్తలతో నారాయణరెడ్డి

పొదిలి, మే 1 : మండలంలోని టీ సల్లూరు గ్రామంలోని ఎస్సీ పాలేనికి చెందిన 40 వైసీపీ కుటుంబాలు బుధవారం కందుల నారాయణరెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరాయి. వారికి కందుల నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో ఇండ్లా కుటుంబాలకు చెందిన వెంకట్రావ్, ప్రసాద్, యేసు, రామయ్య, లక్ష్మయ్య, నరసింహారావ్, లాజర్, దేవసహాయం, రమణయ్య, తిరుపతిస్వామి, మోషే, అక్కులు, లక్ష్మయ్య, డేవిడ్, అబ్రహం, బెన్ని, చినవెంకట్రావ్, చిన్నోజు, కోటేష్, లింగయ్య, లోకరాజు, చినరామయ్య, కొండయ్య, ఇమ్మానియేల్, నెహెమోలు, మండా కుటుంబాలకు చెందిన పెద్దరమేష్, యాకోబ్, సిద్దయ్య, మల్లయ్య, సాంసన్, రమేష్, డేవిడ్, సుబ్బారావు, ఆదేయ్య, తదితరులు టీడీపీలో చేరారు. పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆయన కర్తవ్యబోద చేశారు. కూటమి అభ్యర్థులైన తనను, మాగుంట శ్రీనివాసుల రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపాంచాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పలపాడు మాజీ సర్పంచ్ ఉలవా గోపి తదితర టీడీపీ నాయకులు ఉన్నారు. నగర పంచాయతీలోని కాటూరివారిపాలెం గ్రామంలో జడ్పీటీసీ మాజీ సభ్యులు కాటూరి పెద్దబాబు ఆధ్వర్యంలో విఘ్నేశ్వరరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలు టీడీపీలో చేరాయి.

చెన్నుడి రథోత్సవ వేళ.. ఇల వైకుంఠ శోభ


గజవాహనంపై సార్వభౌమునిగా చెన్నకేశవుడు, రథోత్సవానికి హాజరైన భక్తులు

మార్కాపురంవన్‌టౌన్, మే 1: మార్కాపురం ప్రజల ఇలవేల్పు శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవుని రథోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. వైకుంఠం ఇలకు వచ్చిందా...? అనుకుంటూ భక్తులు దేవదేవుని దివ్య మంగళ స్వరూపం తిలకించి పులకించారు. నాలుగు మాడవీధులు భక్త జనులతో జన సంద్రాని తలపించాయి. విశేష సుగంధ భరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకృతులైన శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవుని ఉత్సవరులు భక్తులను పారవశ్యంలో ముంచారు. రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో విశేష అలంకరణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాలుగు మాడవీధులలో రథంపై విహరించిన చెన్నుడు తిరిగి ఆలయానికి చేరుకున్నాడు. ఎన్‌డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి, పలువురు అధికారులు, ప్రముఖులు రథోత్సవంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ ధర్మకర్తలు పాల్గొన్నారు. మార్కాపురం డీఎస్పీ సుందరరావు ఆధ్వర్యంలో సీఐ ఆవుల వెంకటేశ్వర్లు, ఎస్సైలు సబ్ డివిజన్‌లోని పోలీసు సిబ్బందితో అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు పాటించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవం సక్రమంగా జరిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. వరుణుడు కూడా కరుణించి ఆకాశంలో కారు మబ్బులు కమ్ముకున్నాయి. రథం లాగే వేళ దేవదేవుని అనుగ్రహంతో చల్లని వాతావరణం నెలకొంది.


రథంపైకి స్వామిని తీసుకెళ్తున్న అర్చకులు

ఆధ్యాత్మిక శోభలో మార్కాపురం

బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీలక్ష్మీ చెన్నకేశవుడు బుధవారం తెల్లవారుజామున గజవాహనంపై సార్వభౌముని అలంకారంలో నగరోత్సవంలో విహరించారు. మహిళలు, చిన్నారుల కోలాటాలు ఆకట్టుకున్నాయి. ఉభయ దాత పెరుమాళ్ల వెంకట సుబ్రహ్మణ్యం(బుల్లి), ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, ధర్మకర్తలు, ఈవో గొలమారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


పామూరులోని ఎన్జీవో కాలనీలో ప్రచారం నిర్వహిస్తున్న తెలుగు మహిళలు

'మహిళా శక్తి' కుటుంబాలకు రక్ష

పామూరు, ఏప్రిల్ 1: టీడీపీ కూటమి ప్రవేశపెట్టిన మహిళాశక్తి సూపర్‌సిక్స్ పథకాలతో మహిళలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బొల్లా మహాలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని ఎన్జీవో, సత్యనారాయణపురం, తదితర ప్రాంతాల్లో టీడీపీ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా టీడీపీ ప్రవేశపెట్టిన పథకాల గురించి మహిళలకు అవగాహన కల్పిస్తూ వారికి చేకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. కార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి కె.సుభాషిణి, దేవరపు రమణమ్మ, పువ్వాడి వెంకట్‌చౌదరి, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ డీవీ మనోహర్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, పట్టణంలో పలుచోట్ల మాగుంట, ఉగ్రల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో టీడీపీ పట్టణ గౌరవాధ్యక్షుడు షేక్ ఖాజారహంతుల్లా, సయ్యద్ అమీర్‌బాబు, ఇర్రి కోటిరెడ్డి, బి.సత్యం, కోనా చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోరం లేక మండల సమావేశం వాయిదా

తాళ్లూరు, మే 1: కోరం లేక మండల సర్వసభ్యసమావేశం వాయిదా పడినట్టు ఎంపీడీవో కె.యుగకీర్తి తెలిపారు. మండలంలో 14 మంది ఎంపీటీసీలుండగా బుధవారం జరిగిన సమావేశానికి కేవలం ముగ్గురు మాత్రమే హాజరయ్యారు. ప్రతిపక్ష టీడీపీకి చెందిన ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, మాధవరం ఎంపీటీసీ టి.నాగలక్ష్మి, దోసకాయలపాడు ఎంపీటీసీ గూడా సరస్వతి మాత్రమే హాజరయ్యారు. సమావేశం నిర్వహణ కోసం తగినంత మంది ఎంపీటీసీలు రాకపోవటంతో కోరంలేక సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

పీసీపల్లి, మే 1: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. బుధవారం మండలంలోని పెదఅలవలపాడు, పోతవరం, నేరేడుపల్లి, ముద్దపాడు, తలకొండపాడు గ్రామాల్లో స్థానిక పోలీసులతో కలిసి కేంద్ర బలగాలు కవాతు నిర్వహించాయి. ఈసందర్భంగా స్థానిక పోలీసులు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు బండారు రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

పామూరు, మే 1: మండలంలో ప్రతిరోజు 5 వేల మందికి తగ్గకుండా ఉపాధి పనులు కల్పించాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ పీడీ బి.అర్జునరాజు సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందితో మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామంలో పని కావాలని అడిగిన వారందరి పనులు చూపించాలని టెక్నికల్ అసిస్టెంట్లకు ఆదేశించారు. ప్రతిరోజు ఐదువేల మందికి గాను ప్రస్తుతం 4550 మంది పనులకు వస్తున్నారని ఏపీవో మాల్యాద్రి తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పుట్టారెడ్డి, ఏపీడీ రాజారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం నిల్వకేసులో మరొకరు అరెస్టు

ముండ్లమూరు, మే 1: మండలంలోని పెదఉల్లగల్లు పంచాయతీ లక్ష్మీనగర్‌లోని ఒక ఇంటిలో భారీ మొత్తంలో అక్రమ మద్యాన్ని నిల్వ ఉంచారు. ఎస్‌ఈబీ పోలీసులకు అందిన సమాచారం మేరకు గలనెల 17న లక్ష్మీనగర్‌లోని రెండు గృహాల్లో దాడులు చేయగా 221 కేసులు పట్టుబడ్డాయి. ఇందులో 13 మందిని నిందితులుగా చేర్చి ఇప్పటికే 11 మందిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చారు. వారికి రిమాండ్ విధించగా జిల్లా జైల్లో ఉన్నారు. ప్రధాన సూత్రధారి ఐనరెడ్డి నగర్ గ్రామానికి చెంది న వైసీపీ నేత మేడగం రమణారెడ్డి అరెస్టు కాకుండా ఉన్నారు. ఎట్టకేలకు దర్శి ఎస్‌ఈబీ సీఐ సుందర రామయ్య బుధవారం అరెస్టు చేసి అద్దంకి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు సీఐ తెలిపారు. ఈకేసులో మరో వ్యక్తి అరెస్టు కావాల్సి ఉందని తెలిపారు. అతన్ని కూడా త్వరలోనే అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.

అన్నివర్గాలకు చేయూత

వెలిగండ్ల, మే 1: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోతో వైసీపీ దీలా పడిందని కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తనయుడు ముక్కు జయసింహారెడ్డి అన్నారు. బుధవారం వెలిగండ్లలోని టీడీపీ కార్యాలయంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలకు ఆర్థిక చేయూతనివ్వడంతో పాటు.. ఉద్యోగులు, నిరుద్యోగ యువతకు భరోసానిచ్చేలా మేనిఫెస్టో ఉందని అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు చరమగీతం పాడాలి


దర్శిలో ప్రచారం చేస్తున్న డాక్టర్ లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే పాపారావు తదితరులు

దర్శి, మే 1: వైసీపీ అరాచక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భర్త లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పేర్కొన్నారు. దర్శి పట్టణంలోని 6వ వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ టీడీపీ కూటమి విడుదల చేసిన మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలను వివరిస్తూ ప్రయోజనాలను తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం దర్శి పట్టణంలో మృతిచెందిన టీడీపీ సానుభూతిపరురాలు వీరగంధం పిచ్చమ్మ మృతదేహన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షు డు యాదగిరి వాసు, తదితరులు పాల్గొన్నారు.

దొనకొండలో ముమ్మరంగా ప్రచారం

దొనకొండ, మే 1: దొనకొండలో టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపు కోసం గత మూడు రోజులుగా మహిళలు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. డాక్టర్ లక్ష్మి ఆడపడుచు డాక్టర్ హిందూజ తెలుగు మహిళలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ టీడీపీ మేనిఫెస్టోతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో నాయకులు మోడి వెంకటేశ్వర్లు, పులిమి రమణాయాదవ్, కొమ్మతోటి సుబ్బారావు, షేక్ తోహీద్, కుందుర్తి లక్ష్మణ్‌సీతాపతి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక

దర్శి, మే 1: టీడీపీలోకి వలసల జోరు కొనసాగుతోంది. తాజాగా మండలంలోని చలివేంద్ర గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మారం లింగారెడ్డి, బోసిరాజు చిన్నరామమూర్తి, సన్నిబోయిన హరికృష్ణలు అనుచరులతో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భర్త డాక్టర్ లలిత్‌సాగర్ వారికి టీడీపీ కండవాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తేనే న్యాయం జరుగుతుందనే భావనతో ఇతర పార్టీల నుంచి వలసలు జోరుగా జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పత్తిపాటి అంజినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్లలో తెలుగుమహిళల ప్రచారం

వెలిగండ్ల, మే 1: తెలుగు మహిళలు ఎన్నికల ప్రచా రంలో దూసుకుపోతున్నారు. ప్రతి గ్రామంలో ఇంటిఇంటికి తిరుగుతూ టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర న రసింహా రెడ్డికి ఓటువేసి గెలిపించాలని కోరుతున్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను వివ రిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. బుధవారం మండలంలోని వెలిగండ్ల, బీసీ కాలనీ, గోకులం పంచాయతీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జయసింహారెడ్డి, ఇంద్రభూపాల్‌రెడ్డి, పద్మ, పల్లెపోగు చిన్నిమం గమ్మ, సరస్వతి, అనూష, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వైసీపీని సాగనంపితేనే రాష్ట్రానికి భవిష్యత్తు

» టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

» భారీగా చేరికలు


నల్లారెడ్డిపల్లిలో మాట్లాడుతున్న డాక్టర్ ఉగ్ర

కనిగిరి, మే 1: వైసీపీని సాగనంపితేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. పార్టీలో చేరికలతో స్థానిక అమరావతి ప్రాంగణం సందడిగా ఉంటుంది. వివిధ మండలాలకు చెందిన వైసీపీ నేతలు డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరేందుకు ఉత్సాహంగా తరలివస్తున్నారు. ప్రతిరోజు నియోజకవర్గంలో వందలాది కుటుంబాలు టీడీపీలో చేరుతున్నాయి. బుధవారం కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి, పామూరు, వెలిగండ్ల, కనిగిరి మండలాల్లోని వివిధ గ్రామాలు, ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కనిగిరి పట్టణంలోని టకారిపాలెంకు చెందిన 11 కుటుంబాలు, పామూరు పట్టణానికి చెందిన పది కుటుంబాలు, వెలిగండ్ల మండలంలోని కంకణంపాడు, సూదనగుంట్ల గ్రామస్థులు, పీసీపల్లి మండలం మురుగమ్మికి చెందిన గ్రామస్థులు టీడీపీలో చేరారు. డాక్టర్ ఉగ్ర వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈసందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే కనిగిరి ప్రాంతాన్ని అభివృద్ధిచేసే బాధ్యత తమదేనని చెప్పారు. వైసీపీ అరాచకపాలనను ఓడించకపోతే రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన కనిగిరి లాంటి ప్రాంతం ప్రపంచపటంలో కనుమరుగయ్యే ప్రమాదం ఉందన్నారు. కనిగిరి ప్రాంత ప్రజలు కుల,మతాల వ్యామోహంలో అభివృద్ధి చేసే నాయకుడిని గుర్తించకపోవటం బాధాకరమన్నారు. కనిగిరి ప్రాంతా భివృద్దే తన లక్ష్య మన్నారు. తాను చేపట్టిన అభివృద్ధి ప్రణాళికలను ప్రజ ల్లోకి తీసుకువెళ్లాలన్నారు. రిటైర్డ్ జేసీ బాబూరావు మా ట్లాడుతూ కనిగిరి ప్రాంతాభివృద్ధి జరగాలంటే ఉగ్ర నరసింహారెడ్డి లాంటి దక్షత కలిగిన నేతను ఎన్నుకోవాల్సి న అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


వైసీపీని వీడి టీడీపీలో చేరిన పామూరు మండల ప్రజలు


డాక్టర్ ఉగ్ర సమక్షంలో టీడీపీలో చేరిన కనిగిరి పట్టణంలోని టకారిపాలెం వాసులు

సూపర్ సిక్స్‌తో ప్రజలకు మేలు

కనిగిరి, మే 1: వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించకపోతే రాష్ట్రంతో పాటు కనిగిరి ఉనికి కూడా మాయమౌతుందని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నల్లారెడ్డిపల్లి, చీర్లదిన్నె గ్రామాల్లో బుధవారం రాత్రి డాక్టర్ ఉగ్ర రోడ్‌షో ప్రచారం నిర్వహించారు. నల్లారెడ్డిపల్లిలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికి తాగునీటి సరఫరా చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో నివసిస్తున్న ఇల్లు లేని పేదలకు ఇంటిస్థలంతో పాటు పక్కాగృహాన్ని నిర్మించి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చంద్రబాబు రూపొందించిన సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. కనిగిరి ప్రాంతాభివృద్ధికి తాను సంకల్పించిన సూపర్‌ఫైవ్ ప్రణాళికలను నెరవేర్చేందుకు చంద్రబాబు సంపూర్ణ హామీ ఇచ్చినట్టు చెప్పారు. వైసీపీకి ఓటేస్తే మీ భూములు మీ ఆధీనంలో ఉండవన్నారు. అవన్నీ వైసీపీ నేతల అధీనంలోకి పోతాయన్నారు. అందుకోసం జగన్ కొత్తగా చట్టాన్ని తెచ్చి ప్రజల ఆస్తులను ఆయన గుప్పిట్లో పెట్టుకునేందుకు పన్నాగం పన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటేయాలని కోరారు.

ఓటు అనే ఆయుధంతో జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలదే ఉందన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పిచ్చాల శ్రీనివాసులరెడ్డి, బేరి పుల్లారెడ్డి, నారపరెడ్డి (యడవల్లి) శ్రీనివాసులురెడ్డి, ముచ్చుమూరి చెంచిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'మొగిలిగుండాల'ను పూర్తి చేయిస్తా!

» సాగునీటికి అధిక ప్రాధాన్యం

» టీడీపీ కూటమి అభ్యర్థి లక్ష్మి


కొర్రపాటివారిపాలెంలో ప్రచారం చేస్తున్న లక్ష్మి

తాళ్లూరు, మే 1: తాళ్లూరు ప్రాంత ప్రజల సాగునీటి పరిష్కారం కోసం మొగిలిగుండాల రిజర్వాయర్ నిర్మాణం చేయించి రైతాంగ సమస్యలను పరిష్కారిస్తానని టీడీపీ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మండలంలోని బెల్లంకొండవారిపాలెం, కొత్తపాలెం, కొర్రపాటివారిపాలెం, శివరాంపురం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఈప్రాంత రైతాంగంకోసం మొగిలి గుండాల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు మంజూరుచేసి శంకుస్థాపనచేశారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఒక్కఅడుగు కూడా ముందుకు పడలేదన్నారు. తాళ్లూరు ప్రాంతంలో పాడిపరిశ్రమపై ఆధారపడి జీవిస్తూ కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకుంటామన్నారు. కూరగాయల నిల్వచేసేందుకు కోల్డ్ స్టోరేజీలు నిర్మాణానికి కృషిచేస్తానని చెప్పారు. మీ ఆడ బిడ్డగా.. గొట్టిపాటివారసురాలిగా నన్ను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసుల రెడ్డిని, దర్శి అసెంబ్లీ అభ్యర్థిగా తనను అధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, టీడీపీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ పమిడి రమేష్, టీడీపీ మండల అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, ఆర్.వెంకట్రావు, పి.నరసింహారావు, పి.లక్ష్మీనారాయణ, జి.వేణుబాబు, నరసింహారావు, శ్రీదేవి రామయ్య, ముప్పనేని సుబ్బారావు, జి.లక్ష్మీనారాయణ, ఎస్.రామ్మూర్తి, మారిశెట్టి హనుమంతరావు, వై.చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.


శివరాపురం గ్రామంలో గొట్టిపాటి లక్ష్మిని గజమాలతో సత్కరిస్తున్న పార్టీశ్రేణులు

కాగా, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మికి ఆయా గ్రామాల్లో అపూర్వ స్వాగతం లభించింది. శివరాంపురంలో టీడీపీ, జనసేన శ్రేణులు, మహిళలు వేలసంఖ్యలో పాల్గొన్నారు. ఆమె ఉత్సాహంగా ఎండను కూడా లెక్క చేయకుండా ప్రచారం నిర్వహించారు. శివరాంపురం గ్రామంలో గతంలో ఎన్నడూ లేనంతగా ప్రచార కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గెలుపు ఓకే.. మంచి మెజార్టీ రావాలి

» అశ్రద్ధ.. ప్రచారంలో అలుపునకు తావు లేదు

» పాత, కొత్త వారితో సమన్వయం విషయంలో జాగ్రత్త

» బాపట్ల లోక్‌సభ అభ్యర్థులతో చంద్రబాబు

» ప్రతి అసెంబ్లీపై సమీక్ష

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'బాపట్ల లోక్‌సభ పరిధిలోని అన్ని స్థానాల్లో మనం గెలుస్తాం.. ఏ విషయంలోనూ అశ్రద్ధ వహించకూడదు.. ప్రచారంలో అలుపు అనే మాటే రాకూడదు.. గెలుపు ఒక్కటే కాదు.. మంచి మెజార్టీలు వస్తేనే గుర్తింపు వస్తుంది' అని టీడీపీ కూటమి అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పారు. ఆయా నియోజకవర్గాల వారీ పరిస్థితిని కూడా క్షుణ్ణంగా సమీక్షించారు. బుధవారం సాయంత్రం చీరాల వచ్చిన ఆయన ముందుగా తన వాహనంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా అన్ని స్థానాల్లో పరిస్థితి బాగుంది.. గెలుపు అవకాశాలు పూర్తిగా ఉన్నాయి.. కానీ మంచి మెజార్టీ రావాలంటే మీరింకా కష్టపడాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల వారీ సమీక్షించి కొన్ని జాగ్రత్తలను వారికి చెప్పినట్లు తెలిసింది. భారీగా వలసలు పెరిగాయి. పార్టీలో కొత్తగా వచ్చిన వారిని మొదట నుంచి ఉన్న వారిని సమన్వయం చేసుకోవడంలో ఓర్పు, నేర్పు అవసరమని సూచించారు. అద్దంకి, పర్చూరులో భారీగా జరిగిన చేరికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఫిరాయింపుల పైనా సమీక్ష చేసి సూచనలిచ్చారు. జనసేన, బీజేపీ నేతలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వాలి, ఎలా సమన్వయం చేసుకోవాలనే విషయాలపైనా మాట్లాడారు. బాపట్ల, చీరాల నియోజకవర్గాలపై కొన్ని ప్రత్యేక సూచనలు చేసినట్లు తెలిసింది. జనసేన ద్వారా మద్దతు తెలుపుతున్న సామాజికవర్గం వారిని కూడా ఎలా కలుపుకొని పోవాలో సూచించినట్లు తెలుస్తోంది. చీరాలలో దూకుడు పెంచాలని వివరించినట్లు సమాచారం.

రేపల్లె, అద్దంకి అభ్యర్థులైన ఎమ్మెల్యేలు సత్యప్రసాద్, రవికుమార్‌లు కొన్ని అంశాలను ప్రస్తావించగా, స్థానికంగా అందరి అభ్యర్థులు ఎప్పటికప్పుడు మాట్లాడుకోవాలని చెప్పారు. ఒక నియోజకవర్గంపై మరొకరికి తెలిసిన సమాచారాన్ని పంచుకుని సమన్వయం చేసుకోవాలని సూచించారు. లోక్‌సభ అభ్యర్థి అసెంబ్లీ అభ్యర్థులతో సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించినట్లు తెలిసింది. అసెంబ్లీ అభ్యర్థుల సూచనలకు అనుగుణంగా ఆయా నియోజకవర్గాల్లో పర్యటించాలని లోక్‌సభ అభ్యర్థికి సూచించారని సమాచారం. ఇతర పార్టీలు, పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థుల విషయంలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు టీడీపీ విషయంలో చేసిన మోసాలను కార్యకర్తలకు వివరించి ఏమైనా అపోహలుంటే తొలగించాలని సూచించారు. ఆ తర్వాత సభలో చంద్రబాబు తన ప్రసంగంలో చీరాలలో పోటీలో ఉన్న వైసీపీ, స్వతంత్ర అభ్యర్థులపై నిప్పులు చెరిగారు. ఆ స్వార్థపరులను దగ్గరకు రానివ్వదని స్పష్టం చేశారు.

సభ అనంతరం లోక్‌సభ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రత్యేకంగా భేటీ అయి చంద్రబాబు చేసిన సూచనలపై సమీక్ష చేసుకున్నారు. లోక్‌సభ అభ్యర్థి కృష్ణప్రసాద్‌తోపాటు సత్యప్రసాద్, ఆనంద్‌బాబు, వర్మ, కొండయ్యయాదవ్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, బీఎన్ విజయ్‌కుమార్‌తోపాటు లోక్‌సభ ఎన్నికల కో ఆర్డినేటర్ బాచిన చెంచుగరటయ్య బాబుతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

కొర్రపాటివారిపాలెంలో వైసీపీని వీడిన 20 కుటుంబాలు

తాళ్లూరు, మే 1: కొర్రపాటివారిపాలెం గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన ఎన్నికల ప్రచారంలో 20 కుటుంబాలు వైసీపీని వీడి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సమక్షంలో టీడీపీలో చేరారు. గ్రామ సీనియర్ వైసీపీ నేత కొర్రపాటి యల్లమందరావు ఆధ్వర్యంలో ఐదు కుటుంబాలు, ఎస్సీ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు సంఘం సలోమన్ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టీడీపీలో చేరారు. వారికి డాక్టర్ లక్ష్మి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి న్యాయం చేస్తారన్న నమ్మకంతోనే వైసీపీ వీడి టీడీపీలోకి వస్తున్నారు. వైసీపీ పాలనలో నష్టపోయిన అన్నివర్గాల ప్రజలు ఎప్పుడు పోలింగ్ జరుగుతుందా అని ఎదురుచూస్తున్నారని చెప్పారు. టీడీపీ కూటమిని అధికారంలోకి తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

దర్శి, మే 1: నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేందుకు రాజకీయపార్టీలు, ప్రజలు సహకారం అందించాలని ఎన్నికల పరిశీలకుడు అరవిందకుమార్ శౌరస్యా కోరారు. దర్శి అసెంబ్లీ, ఒంగోలు పార్లమెంట్ ఈవీఎంలను రాజకీయ నాయకుల ప్రతినిధుల సమక్షంలో స్థానిక మోడల్ స్కూల్, జూనియర్ కాలేజీలో బుధవారం భద్రరిచారు. అనంతరం ఆర్‌వో కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఈఆర్వో లోకేశ్వరరావు, అసిస్టెంట రిటన్నింగ్ అధికారి జి.సుజాత, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ దేవప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు

» ఏఐటీయూసీ నేత రవీంద్రనాథ్ ధ్వజం

» వాడవాడలా మేడే వేడుకలు



మేడే సందర్భంగా దర్శిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్రనేత రావులపల్లి రవీంద్రనాథ్

దర్శి, మే 1: కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు ఉద్యమాల బాట పట్టాల్సిన సమయం ఆసన్నమైందని ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా బుధవారం దర్శిలో ఏఐటీయూసీ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి తీరనిద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన ఏఐటీయూసీ నాయకుడు జీవరత్నం కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే, మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు టి.రంగారావు, కోటేశ్వరరావు, గర్నెపూడి జాన్, ఆంజనేయులు, కాలేబాషా, తదితరులు పాల్గొన్నారు.


దొనకొండలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరిస్తున్న సంఘ నాయకులు

దొనకొండలో.. దొనకొండ, మే 1: దొనకొండలో సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బుధవారం మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం నాయకుడు చిరుపల్లి అంజయ్య నేతృత్వంలో సీఐటీయూ జెండాను కుందుర్తి నర్సింహులు ఆవిష్కరించారు. సీపీఐ నాయకుడు బెజవాడ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జెండాను సీపీఐ మండల కార్యదర్శి చెన్నుబోయిన గురుమూర్తి ఆవిష్కరించారు.

ముందుగా ఏఐటీయూసీ ఆటోయూనియన్ డ్రైవర్లు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కర్నా హనుమయ్య, కె.బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో.. తాళ్లూరు, మే 1: మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. తాళ్లూరులో సీఐటీయూ, తూర్పుగంగవరంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక పతాకాన్ని ఆవిష్కరించారు. తాళ్లూరులో సీఐటీయూ కార్యదర్శి బి.హనుమంతరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ధ్వజమెత్తారు.

కార్యక్రమంలో పూనూరి రామారావు, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు. తూర్పుగంగవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మోటార్ వర్కర్ యూనియన్ నాయకులు షేక్ మస్తాన్‌వలి, జాస్తిగిరిబాబు, తూము హనుమంతరావు, వెంకటేశ్వర్లు, కె.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పామూరులో.. పామూరు, ఏప్రిల్ 1: పామూరులో సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు పట్టణంలో పలుచోట్ల కార్మిక జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో ఆయా సంఘాల నాయకులు మాల్యాద్రి, బజ్జాల సుబ్బారావు, షేక్ అల్లబక్ష్, రామయ్య, షేక్ ఖాశింసాహెబ్, సీహెచ్ వెంకటేశ్వర్లు, సయ్యద్ మౌలాలి, ఎం.ప్రభాకర్, పి.మస్తాన్‌రావు, ఆకుల మోహన్‌రావు, ఇర్రి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు సంఘటితం కావాలి

కనిగిరి, మే 1: హక్కుల సాధనకు శ్రామిక, కార్మికవర్గాలు సంఘటితం కావాలని విద్యుత్ ఏఈ ఎంహరిబాబు అన్నారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట 1104 యూనియన్ ఆధ్వర్యంలో మేడే వేడుకల్లో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత 1104 యూనియన్ అధ్యక్షుడు ఎస్‌కే నాయబ్‌రసూల్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ హరికృష్ణ, డిప్యూటీ ఏఈ ఆర్.ఉమాకాంత్, ఆర్.వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో స్థానిక దర్శి చెంచయ్య భవనం వద్ద మేడే జెండాను సీపీఐ జిల్లా కార్యదర్శి వై.రవీంద్రబాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలుచేయకుండా మేనమేషాలు లెక్కిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో యాసిన్, ఖాసీంవలి, జీపీ రామారావు, పి.మోహన్, మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

ముండ్లమూరులో.. ముండ్లమూరు, మే 1: మండలంలోని ముండ్లమూరు, మారెళ్ళ, శంకరాపురం గ్రామాల్లో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో సీపీఎం నాయకులు వెల్లంపల్లి ఆంజనేయులు, గంగినేని సత్యనారాయణ, హెల్త్ ఎడ్యుకేటర్ రాజు, వెంకటయ్య, ఎర్రయ్య, రోశయ్య, కౌసల్య, నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
బాపట్ల జిల్లా వార్తలు
3
గురువారం 2 మే 2024




ట్రాక్టర్లపై తరలివస్తున్న మహిళలు


చీరాల సభకు హాజరైన జనసందోహం

జట్టు కుదిరింది

గెలుపు మనదే




జతకట్టాం... ఇక గెలుపే...

బందిపోట్లను మించిన దోపిడి

జగన్ ఓ వ్యాపారి, దళారి. ప్రజలను బలహీనతను సొమ్ము చేసుకున్నాడు. నాసిరకం మద్యంతో 30,000 మంది మహిళల తాళిబొట్లు తెంచాడు. ఇసుకు మాఫియాతో 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ఉసురు పోసుకున్నాడు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లూ బందిపోట్లను మించిన దోపిడి జరిగింది. రూ.13 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేశాడు. సంపద సృష్టి లేక పోవడంతో అప్పిచ్చేవాడు లేకపోవడంతో ప్రభుత్వ ఆస్తులను తాకట్టుపెట్టాడు.

- చీరాలలో ఐటీ టవర్ ఏర్పాటు చేస్తాం
- మాఫియా రాజ్యానికి చరమగీతం పాడతాం
- టూరిజం పరంగా తీరప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం
- ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందిస్తాం
- చీరాల ప్రజాగళం సభలో టీడీపీ అధినేత చంద్రబాబు

ఇబ్బందులున్నా పోరాడారు..

ఎమ్మెల్యేలు అనగాని, గొట్టిపాటి, ఏలూరి సాంబశివరావులు ఇబ్బందులున్నా పార్టీలోనే ఉండి పోరాడారు తప్ప పారిపోలేదు. అడ్డదారులు తొక్కలేదు. టీడీపీపై ఉన్న అభిమానంతో చీరాలలో ఓ పెద్దమనిషిని గెలిపిస్తే ఇప్పుడు ఆయన ఎక్కడున్నాడు. నిక్కచ్చిగా నష్టాన్ని కష్టాన్ని తట్టుకున్న వాళ్లనే ప్రోత్సహిస్తాం.




మా బాబే..

చీరాల, మే 1: బాపట్ల లోక్‌సభ పరిధిలో జట్టు కుదిరింది. గెలుపు మనదే. పది రోజులు కష్టపడండి. భవిష్యత్ బాధ్యత మేం తీసుకుంటాం. రాష్ట్రంలో మాఫియా రాజ్యం ఏలుతోంది. ప్రైవేటు సైన్యంతో సెటిల్‌మెంట్లు జరుగుతున్నాయి. వాటికి చరమగీతం పాడతాం.. అని టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపునిచ్చారు. చీరా ల బైపాస్ 216 జాతీయ రహదారి పక్కనున్న టీడీపీ కార్యాలయం సమీపంలో టీడీపీ కూటమి అభ్యర్థి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రజాగళం బహరంగ సభలో చంద్రబాబు ప్రసంగిం చారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థ పాలనను ఎండగడుతూ, నేతల రౌడీ రాజకీయాలను తూర్పారపడుతూ, వైసీపీ మేనిఫెస్టో డొల్లతనాన్ని తేటతెల్లం చేస్తూ, కూటమి మేనిఫెస్టోతో అన్ని వర్గాలకు చేకూరే ప్రయోజనాలను వివరిస్తూ చంద్రబాబు ప్రసంగం సాగింది. టీడీపీ హయాంలో ఉచితంగా ఇసుక ఇస్తే ఆనాడు ట్రాక్టరు ఇసుకు రూ.వెయ్యికి ఇంటికి చేరితే, సైకో పాలనలో ట్రాక్టర్ ఇసుక రూ.5 వేలు అయిందన్నారు. నాసిరకం మద్యం, దానిలో ఆన్‌లైన్ విధానం లేకుండా సొమ్మును దోచుకుంటున్న జగ్గూబాయ్ దళారి చర్యలను, అరాచకాలను తుదముట్టిస్తామన్నారు. పన్నుల బాదుడులో జగన్ బ్రిటీష్ వాళ్లను మించిపోయాడన్నారు. ఉపాధ్యాయులను బ్రాందీ షాపుల వద్ద కాపలా ఉంచిన ఘనుడు జగన్ అన్నారు. అలాంటి వ్యక్తి విద్యావ్యవస్థ ఏం గౌరవం ఉంటుందని ప్రశ్నించారు. జగన్ చేసిన చెడ్డపనులను నియంత్రిస్తూ, ఒకటి, రెండు మంచి పనులు ఉంటే వాటిని కొనసాగిస్తామన్నారు.

చీరాలకు ప్రత్యేక ప్రాధాన్యం

చీరాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామన్నారు. చీరాలలో ఐటీ టవర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రాంత యువత ఇంటి నుంచే ఉద్యోగాలు చేసేందుకు అవసరమైన వనరులు సమకూరుస్తామన్నారు. టూరిజం పరంగా అభివృద్ధి చేస్తామన్నారు. చీరాల నియోజవకర్గ పరిధిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలపై కొండయ్య చేసిన విజ్ఞప్తులపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. అందులో భాగంగా తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. కుందేరు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. పంట కాల్వల మరమ్మతులకు చర్యలు చేపడతామన్నారు. పట్టణంలో ఫైర్ ఆఫీస్ గేటు, కారంచేడు గేటు సెంటర్లో ఆర్‌వోబీ(రోడ్ ఓవర్ బ్రిడ్జి) నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. టూరిజంగా పరంగా అభివృద్ది చేస్తామన్నారు. నేతన్నలకు పవర్‌లూమ్ ఉంటే 500 యూనిట్ల వరకు, సాధారణ మగ్గాల వారికి 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని హామీ ఇచ్చారు. నేతన్నలకు ఏడాదికి రూ.24 వేలు అందజేస్తామని, వారు జీఎస్టీ చెల్లించే పనిలేదని, ఎవరన్నా చెల్లిస్తే తిరిగి ఇప్పిస్తామని తెలిపారు. బీసీలకు అవసరమైన పరికరాలను పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.

ఆయారాం.. గయారంలు అవసరం లేదు

వారి అవసరాలకు వచ్చి పోయే ఆయారాం.. గయారాంలు తమకు అవసరం లేదని తాజా మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌ను చంద్రబాబు పరోక్షంగా విమర్శించారు. గెలిచి మరలా టీడీపీలోకి వస్తామని చెప్పే వారికి బుద్ధి చెప్పాలన్నారు. మరొకాయన ఎమ్మెల్యేగా గెలిచి పార్టీలో చేరారు.. అన్ని పనులు చేసుకున్నారు.. తర్వాత పారిపోయారన్నారు. రౌడీయిజం చేసి లబ్ధి పొందాలనుకునే వారికి తగిన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.


ప్రసంగిస్తున్న చంద్రబాబు వేదికపై ఎంపీ.ఎమ్మెల్యే అభ్యర్థులు తెన్నేటి కృష్ణప్రసాద్, ఎంఎం కొండయ్య


సూపర్ సిక్స్ పథకాలు చూపిస్తున్న మహిళలు


సెల్‌ఫోన్‌లో బంధిస్తూ..


విజయచిహ్నం చూపిస్తున్న మహిళలు

గ్రానైట్.. హాంఫట్


వేమవరం పరిధిలోని గ్రానైట్ ఫ్యాక్టరీ

- ప్రభుత్వ తీరుతో ప్రమాదంలోకి..
- ఐదేళ్ల నుంచి వైసీపీ దోపిడీతో కుదేలు
- విద్యుత్ బిల్లులు, ప్రభుత్వ వేధింపులతో దీనస్థితిలోకి..
- వేలమంది కార్మికుల ఉపాధి ప్రశ్నార్థకం

బాపట్ల, మే 1 (ఆంధ్రజ్యోతి): వేల మందికి ఉపాధి కల్పిస్తూ, ప్రభుత్వానికి రూ.కోట్లలో రాయల్టీ కడుతూ వెలుగులీనే గ్రానైట్ పరిశ్రమ వైసీపీ ప్రభుత్వ విధానాలతో అంపశయ్యమీదకి చేరింది. మార్టూరు, సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలో దాదాపు 800 గ్రానైట్ పరిశ్రమలు, 40 వరకు క్వారీలు ఉన్నాయి. ప్రభుత్వం మారగానే వీటి నిర్వహణే యజమానులకు భారంగా మారింది. 2019కు ముందు జగన్ పాదయాత్రలో గ్రానైట్ పరిశ్రమలకు ఎన్నో వరాలు కురిపించారు. అధికారం చేపట్టిన తర్వాత వాటిలో ఒక్కటీ పట్టాలెక్కకపోగా, నేతల దోపిడీ, కక్షసాధింపులు పతాకస్థాయికి తీసుకెళ్లిన ఘనత వైసీపీది. అనధికార చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వందల కోట్ల సొమ్మును భోంచేశారు. వైసీపీ నేతల దెబ్బకు కొంతమంది యజమానులు పరిశ్రమలనే మూసివేసుకున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం ఐదేళ్ల నుంచి గ్రానైట్ రంగంపై అవలంభించిన తీరువల్ల వేలమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. యూనిట్ రూ.3.50కే విద్యుత్ ఇస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇవ్వగా దానిని మరిచి రూ.9కి పెంచేశారు. మైనింగ్ అధికారులను ప్రయోగించి రీసర్వేకు కావాల్సిన హద్దురాళ్లను కోయించి ఆ తర్వాత వాటిని తీసుకోకుండా గ్రానైట్ రంగాన్ని నష్టాల బాట పట్టించారు. రూ.22 వేల రాయల్టీకి బదులు రూ.27 వేలు వసూలు చేశారు. కొవిడ్ సమయంలో కట్టిన విద్యుత్ బిల్లులను తిరిగి చెల్లిస్తామని చెప్పి. ఇప్పటికీ పట్టించుకోలేదు.

వందల కోట్లలో దోపిడీ..

గ్రానైట్ రంగాన్ని అనధికారిక ఆదాయ వనరుగా మార్చుకోవడంలో వైసీపీ కొత్త రికార్డులను నెలకొల్పింది. దాదాపు రూ.500 కోట్లు దోచుకున్నారని టీడీపీ ఆరోపిస్తోంది. మార్టూరు, బల్లికురవ పరిధిలో దాదాపు 200 పైగా గ్రానైట్ రవాణా లారీలే లక్ష్యంగా కప్పం కట్టడాన్ని దాదాపుగా వ్యవస్థీకృతం చేశారన్న ఆరోపణలున్నాయి. వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి మూడేళ్లు సాగిన దోపిడీ పర్వం ఒక ఎత్తయితే గడచిన ఏడాదిన్నరగా సాగిన దందా మరో ఎత్తుగా ఉంది. పర్చూరు నియోజకవర్గానికి వైసీపీ నేతగా వచ్చిన ఓ వ్యక్తి ఈ దందాలో అన్ని హద్దులను చెరిపేసి యజమానులను బెంబేలెత్తించారన్న ఆరోపణలున్నాయి. వసూళ్లపై గొంతెత్తిన పరిశ్రమల యజమానులపై అధికారులను రంగంలోకి దింపి భయభ్రాంతులకు గురిచేశారు. వైసీపీ నేతలకు కొందరు అధికారులు సహకరించారు. మరి కొంతమంది అధికారులు గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల్లో దాడులకు తెగబడ్డారు.

ఎమ్మెల్యేలపైనా గురి...

ప్రభుత్వం మారిన దగ్గర నుంచే అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ లక్ష్యంగా పాలకపార్టీ కక్షసాధింపులకు దిగిన సంగతి తెలిసిందే. రవికుమార్ ఫ్యాక్టరీలపై వందల కోట్ల జరిమానాలను ప్రభుత్వం విధించిన సంగతీ విధితమే. చివరకు ఆయన బంధువుల ఫ్యాక్టరీలే లక్ష్యంగా ప్రత్యేక బృందాన్ని మూడు రోజుల పాటు మార్టూరు పరిధిలో హల్‌చల్ చేయించారు. ఇక పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అనుచరుల ఫ్యాక్టరీలే లక్ష్యంగా సోదాల పేరిట హైడ్రామాకు తెరతీసిన సంగతి కూడా తెలిసిందే.

కోలుకోవాలంటే..

ఈ ఐదేళ్లలో కకావికలమైన గ్రానైట్ రంగం కోలుకోవాలంటే అంత ఆషామాషి కాదనే అభిప్రాయాన్ని పరిశ్రమల యజమానులు వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ పునర్ వైభవం సాధించాలంటే రాబోయే ప్రభుత్వం విద్యుత్ బిల్లుల విషయంలో ఉదారంగా వ్యవహరించడంతో పాటు, వేల మంది కార్మికుల ఉపాధిని దృష్టిలో పెట్టుకుని రాయల్టీ విషయంలో మినహాయింపు ఇవ్వాలి. అనధికార కప్పం వసూళ్లకు చెక్ పెట్టగలిగితేనే గ్రానైట్ రంగం కోలుకుంటుందని చెబుతున్నారు.

మే 13.. సైకిల్ గుర్తు.. ఏడుకు ఏడు గెలవాలి


ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చంద్రబాబు

» ఎండని ఇళ్లు దాటకుండా ఓటెయ్యకుంటే కొంపలు మునుగుతాయి

» టీడీపీ జాతీయ అధక్షుడు చంద్రబాబు

చీరాల, మే 1 : మే 13 ... సైకిల్ గుర్తు ... ఏడుకు ఏడు మనమే గెలవాలి.. మీ ఉత్సాహం చూస్తుంటే పోలింగ్ రోజు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించుకునేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నట్లు కనిపిస్తోంది. అయితే ఎండ అని ఎవరు కూడా ఆ రోజు ఓటు వేయకుండా ఇళ్లలో ఉండొద్దు. ఓటు వేయకపోతే కొంపమునుగుతుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని టీడీపీ అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. చీరాల బైపాస్ రోడ్డులో 216 జాతీయ రహదారి పక్కనున్న టీడీపీ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ప్రజాగళం సభకు టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల నుంచి విశేష స్పందన వచ్చింది. వేల సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఈ సందర్భంగా నియోజవకర్గ పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు సభా పరిచయ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు తొలిపలుకులు పలికారు.


మాట్లాడుతున్న కొండయ్య, కృష్ణప్రసాద్.. కూటమి అభ్యర్థులైన ఏలూరి, కృష్ణప్రసాద్, కొండయ్య, గొట్టిపాటిని పరిచయం చేస్తున్న చంద్రబాబు

మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు మాట్లాడుతూ 2019 ఎన్నికల నాటి పరిస్థితులు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను వివరించారు. ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబుతో తనకున్న అనుబంధాన్ని వివరించారు. విజనరీ లీడర్‌గా చంద్రబాబు చేపట్టిన కార్యక్రమాల్లో తన వంతు పాత్రను తెలిపారు. రాష్ట్రంలో నెలకొన్న అరాచక పాలనను తరిమి కొట్టాలంటే కూటమి ప్రభుత్వం రావాలన్నారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎం కొండయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చీరాల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరించారు. తాను చీరాల నియోజవకర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు స్వీకరించి చీరాలలో అడుగుపెట్టేందుకు 8 కిలోమీటర్లు నడచి రావాల్సి వచ్చిందన్నారు. అధికార వైసీపీ సృష్టించిన ఆటంకాలు అందుకు కారణమన్నారు. ఆనాడు ఒక్కడిగా వచ్చిన తాను ఇప్పుడు వేలమంది ఆత్మబంధువులను తయారు చేసుకున్నానన్నారు. చీరాల బాగుపడాలంటే చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నారు. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు, బీచ్‌ల అభివృద్ధి, చీరాల, బాపట్లను జంట నగరాలుగా అభివృద్ధి చేయటం, సాగునీరు, ఎత్తిపోతల పథకాల అభివృద్ధి, కుందేరు, దండుబాట అభివృద్ధి, ఇవన్నీ జరగాలంటే కూటమి ప్రభుత్వం గెలవాలన్నారు. చంద్రబాబు తిరిగి సీఎంగా రావాలన్నారు. అందుకు ఎంపీ అభ్యర్థిగా కృష్ణప్రసాద్‌కు, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు సైకిల్ గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌చార్జులు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు శివనారాయణ, పరిశీలకులు మాజీ ఎంపీ చిరంజీవి, కె. నారాయణ, బాచిన చెంచుగరటయ్య, డాక్టర్ సజ్జా హేమలత, సజ్జా వెంకటేశ్వరరావు, గజవల్లి శ్రీనివాసరావు, కొమ్మనబోయిన రజని, చీరాల గోవర్ధనరెడ్డి, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబుతో ఫొటోలకు పోటీ

ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుతో కలసి ఫొటోలు దిగేందుకు పలువురు నాయకులు పోటీపడ్డారు. పర్చూరు నియోజకవర్గం చినగంజాం మండలం చింతగుంపలకు చెందిన 6వ తరగతి విద్యార్థి కరణం బుచ్చయ్య తాను చంద్రబాబుతో ఫొటో దిగాలని కోరుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆ కుర్రాడిని సభావేదికపైకి పిలిపించి బాబుతో ఫొటో తీయించారు. దీంతో ఆ గ్రామం నుంచి వచ్చిన వారేకాక చుట్టపక్కల వారు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నేత సజ్జా వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా తయారు చేయించిన మగ్గంను జ్ఞాపికగా అందజేశారు. మరో నేత డేటా నాగేశ్వరరావు సభ అనంతరం చంద్రబాబును శాలువాతో సత్కరించారు. ఆ క్రమంలో పలువురు చంద్రబాబుకు పలువురు ప్రత్యేక విజ్ఞప్తులు చేశారు.


చంద్రబాబుతో మాట్లాడుతున్న పాలేటి, పక్కన గరటయ్య

బాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కౌన్సిలర్

ప్రజాగళం సభకు హాజరైన టీడీపీ అధినేత చంద్రబాబు సమక్షంలో వైసీపీకి చెందిన చీరాల 18వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్య(ఉల్లిపాయల సుబ్బయ్య) టీడపీలో చేరారు. చంద్రబాబు పార్టీ కండువాను సుబ్బయ్య మెడలో వేసి పార్టీలోకి స్వాగతించారు. భవిష్యత్‌లో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సుబ్బయ్య తెలిపారు.


బాబుకు విక్టరీ సింబల్‌ను చూపిస్తున్న వృద్ధులు

పింఛన్‌ల ఘనత టీడీపీదే

» అధికారంలోకి రాగానే రూ.4వేలు

» కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి

బల్లికురవ, మే 1 : పేదకు పింఛన్‌లను ప్రవేశపెట్టిన ఘనత టీడీపీదేనని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవివకుమార్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అద్దంకి పట్టణంలోని 11వ వార్డులో ఎమ్మెల్యే రవి కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన ఇంటింటికీ తిరిగి కూటమి సూపర్‌సిక్స్ పథకాలు, మేనిఫెస్టోపై ఓటర్లను కలిసి వారికి వివరించారు. టీడీపీ అధికారంలోకి రాగానే వృద్ధులకు రూ.4వేలు, దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తామని చెప్పారు. రూ.35 ఉన్న పింఛన్‌ను టీడీపీ రెండు వేలు చేసిందన్నారు. వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీకి ఐదేళ్లు పట్టిందన్నారు. వృద్ధులతో జగన్‌రెడ్డి ఆటలాడుకున్నాన్నారు. తీవ్రమైన ఎండల కాలంలో వృద్ధుల చేతికి పింఛన్ ఇవ్వకుండా బ్యాంకు ఖాతాలకు వేయడం సరికాదన్నారు. గత నెలలో కూడా 33 మంది వృద్ధులు ఎండల కారణంగా మృతిచెందిన విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల కమిషన్ గుర్తించి వెంటనే ఇళ్లకు పింఛన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వలంటీర్ వ్యవస్థకు టీడీపీ వ్యతిరేకం కాదన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనవద్దని ఈసీ ఆదేశించిందన్నారు. టీడీపీ రాగానే వలంటీర్లకు రూ.10వేల జీతంతో వ్యవస్థను పునరుద్ధరిస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారన్నారు. మంచి చదువులు ఉన్న వలంటీర్లకు ఉన్నతమైన ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. టీడీపీ పాలనలో పట్టణంలో పెద్ద ఎత్తున సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టిందని అలానే పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌లను అందించామన్నారు. అందరికీ మంచి పాలన రావాలంటే సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ నేతలు టీడీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ ఫణీంద్రబాబు, కౌన్సిలర్ రంగిశెట్టి సుభాషిణిలహరి, అత్తులూరి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్ని శ్రీనివాసరావు, గార్లపాటి శ్రీనివాసరావు, కుందారపు రామారావు, గట్టుపల్లి రామారావు, నరేంద్ర, మాలిక్, బండారు రాఘవ పాల్గొన్నారు.


పథకాలపై అవగాహన కల్పిస్తున్న గొట్టిపాటి

కూటమికి పట్టంగట్టండి : గొట్టిపాటి

పంగులూరు, మే 1 : కూటమి ప్రభుత్వానికి పట్టంగట్టాలని, అధికారంలోకి రాగానే ఎస్సీల సంక్షమం కోసం అన్ని పథకాలను అమలు చేస్తామని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో పంగులూరు కొత్త ఎస్సీ కాలనీకి చెందిన పలు కుటుంబాలవారు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వీరందరికీ కూటమి అభ్యర్థి రవికుమార్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో జజ్జర వెంకటరావు, నాగరాజు, పవన్, అనిల్, దాసరి రాంబాబు, రామకృష్ణ, అరుణకుమార్, వంశీతో పాటు 40 కుటుంబాలు వారు ఉన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ జగన్‌రెడ్డి పాలనలో ఎస్సీలకు సంబంధించిన 27 పథకాలు రద్దయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే నిలిచిపోయిన పథకాలన్నింటినీ అమలు చేస్తామన్నారు. డాక్టర్ అంబేడ్కర్ విదేశీ విద్యా పథకాన్ని అందుబాటులో తెస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రావూరి రమేష్, మేడ సుబ్బారావు, కోటయ్య, సుబ్బారావు, శ్రీకాంత్, నాగేశ్వరావు, చౌదరిబాబు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటేస్తే రైతుల భూములు తాకట్టే : బాబీ

బల్లికురవ. మే 1 : వైసీపీకి మళ్లీ ఓట్లు వేస్తే రైతుల భూములు తాకట్టు పెట్టడం ఖాయమని ఈ విషయాన్ని ప్రజలంతా గుర్తించి తగిన బుద్ధి చెప్పాలని యువనేత గొట్టిపాటి కమల్‌కిషోర్ (బాబీ) కోరారు. బుధవారం మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో అద్దంకి నియెజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా కమల్ కిషోర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా అయన ఉమ్మడి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. 13 సోమవారం జరిగే పోలింగ్ రోజు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కూటమి ఎమ్మెల్యేగా గొట్టిపాటిని, ఎంపీగా కృష్ణప్రశాద్‌ను గెలిపించాలని కోరారు. పలువురు రైతులతో బాబీ మాట్లాడుతూ వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ చట్టం ప్రమాదకరమైనదన్నారు. మీ ఒరిజనల్ పత్రాలు ప్రభుత్వం వద్దనే ఉంచి, రైతులకు తెల్ల పేపర్లు ఇస్తారన్నారు. దీనివల్ల మీ భూములు తాకట్టులోకి వెళ్లిపోయే ప్రమాదముందన్నారు. టీడీపీ రాగానే ఆ చట్టాన్ని రద్దు చేస్తుందని ధైర్యం చెప్పారు. ప్రజలంతా వైసీపీ కుట్రలను తెలుసుకొని ఓటుతో బుద్ధి చెప్పాలని బాబీ విజ్ఞప్తి చేశారు. ఎడ్ల బండిపై బాబీని ఎక్కించి గ్రామంలోకి స్వాగతించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొట్టిపాటి శంకర్, ఆళ్ల చంద్రమౌళి, యాగంటి సింగరయ్య, దివ్వె రామాంజనేయులు, ఏల్చూరి వీరయ్య, షేక్ మస్తాన్‌వలి, పెద మస్తాన్ పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న బాబీ

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనలో వైసీపీ విఫలం

సంతమాగులూరు : నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో వైసీపీ ఘోరంగా విఫలమైందని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ ఆరోపించారు. బుధవారం ముప్పవరంలోని పార్టీ కార్యాలయంలో గొట్టిపాటి సమక్షంలో సంతమాగులూరు మండలం చవిటిపాలెం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు గుడిపూడి ఉమామహేశ్వరరావు, టిక్కి, రామలింగయ్య, కందిమళ్ల వెంకటేశ్వర్లు, కందిమళ్ల ఆంజనేయులు, తన్నీరు అంకమ్మరావు, వల్లెపు అం కమ్మరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు టీడీపీలో చేరారు. వారందరికీ గొట్టిపాటి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో యువత భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.


పంగులూరులో వైసీపీ వీడి టీడీపీలో చేరినవారితో గొట్టిపాటి

సూపర్‌సిక్స్ పథకాలతో ప్రయోజనం

పంగులూరు, మే 1 : కూటమి ప్రభుత్వ ఏర్పాటుతో, సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గు ర్తుపై ఓటువేసి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్‌ను గెలిపించాలని తెన్నేటి శిరీష కోరారు. బుధవారం మండలంలోని కోటపాడు, కొండమూరు గ్రామాలలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని స్థానిక నాయకులతో కలిసి శిరీష ప్రచారం నిర్వహించారు. సూపర్‌సిక్స్ పథకాలతో మహిళలు, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లికి వందనం, ఆడబిడ్డ చదువుకు సాయం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు పెట్టుబడి సాయం, పింఛన్ పెంపు, డ్వాక్రాలకు రూ.10లక్షల వడ్డీలేని రుణం వంటి పథకాలతో పేదలు ఆర్థికంగా బలపడతారని వివరించారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు వరపర్ల సుబ్బారావు, తాటి సుబ్బారావు, మస్తానరావు, కృష్ణమూర్తి, కాటా అంజయ్య మస్తానరావు, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, మంద ఆమోస్, అమర్తపూడి చిన్న, ఉన్నం రవిబాబు టీడీపీ కార్యకర్తలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న తెన్నేటి శిరీష

మేదరమెట్ల : టీడీపీ కూటమి రాగానే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ ఇస్తామని ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్ సతీమణి శిరీషా తెలిపారు. మండలంలోని రాచపూడిలో బుధవారం జరిగిన ప్రచారంలో ఆమె కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, మందా ఆమోస్, మందా నాగేశ్వరావు, జాగర్లమూడి వీరాంజనేయులు, శ్రీనివాసరావు, తిరుపతయ్య, మాతయ్య, ఎలీషా, ఇస్మాయిల్, శేషయ్య, బుల్లియ్య, మరియమ్మ, రవీంద్ర, ఆదాం పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ కో రారు. బుధవారం మండలంలోని తమ్మవరంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మేదరమెట్ల తమ్మవరం రోడ్డు, గోతుల మయంగా మారిందని గ్రామస్థులు హర్షవర్ధన్ దృష్టికి తీసుకురాగా ప్ర భుత్వం వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తా మన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు దెబ్బతిన్న గేట్లు పెట్టకుం డా రిజర్వాయర్‌లో నీళ్ల లే కుండా చేశారన్నారు. రిజర్వాయర్‌లోని ఇసుకను అక్రమంగా తరలించి దొచుకోవడానికే గేట్లు పెట్టలేదన్నారు. 13న జరిగే పోలింగ్ రోజు ఎమ్మెల్యేగా గొట్టిపాటికి, ఎంపీగా కృష్ణప్రసాద్‌ను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కూటమి వస్తేనే అన్నివర్గాల భవిష్యత్

చినగంజాం : కూటమి ప్రభుత్వం వస్తేనే అన్నివర్గాలకు భవిష్యత్ ఉంటుందని తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ఆసోది సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పెదగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని కాటంవారిపాలెం, కోడూరివారిపాలెం గ్రామాల్లో టీడీపీ కూటమి అభ్యర్థులు ఏలూరి కృష్ణప్రసాద్‌లను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం నాయకులు ప్రచారం నిర్వహించారు.

చంద్రబాబు పర్యటన సాగిందిలా

చీరాల, మే 1 : ప్రజాగళం సభకు హాజరయ్యేందుకు బుధవారం చంద్రబాబు హెలికాప్టర్‌లో చీరాల వచ్చారు. గం.4.25లకు హెలికాప్టర్ 216 జాతీయ రహదారి పక్కనున్న టీడీపీ కార్యాలయం వెనుక వైపు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండ్ అయింది. గం.4.27ని లకు చంద్రబాబు హెలికాప్టర్ నుంచి దిగారు. గం.4.41ని.లకు. సభా వేదికపైకి వచ్చారు. ముందుగా వేదికపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ముందుగా ఎంపీ అభ్యర్థి తెన్నేటి కృష్ణప్రసాద్, తరువాత ఎమ్మెల్యే అభ్యర్థి కొండయ్య మాట్లాడారు. తరువాత గం.5.01ని.లకు చంద్రబాబు ప్రసంగం ప్రారంభించారు. ఆద్యంతం శ్రేణుల్లో ఉత్సాహం నింపుతూ బాబు ప్రసంగం సాగింది. గం.5.48ని లకు ప్రసంగం ముగిసింది. అనంతరం హెలికాప్టర్‌లో గుంటూరు బయలువేరి వెళ్లారు.

ఎంఈవోగా అజయ్‌బాబు

ఇంకొల్లు, మే 1 : ఇంకొల్లు మండల నూతన విద్యాశాఖాధికారిగా బీ అజయ్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇంకొల్లుకు ఇద్దరు విద్యాశాఖాధికారులు ఉండగా, రాఘవరావు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. ఆయన స్థానంలో చిన్నగంజాం మండల విద్యాశాఖాధికారిగా పని చేస్తున్న అజయ్‌బాబుకు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు ఇవ్వగా ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

పర్చూరుకు ముంచుకొస్తున్న నీటి ఎద్దడి

» చెరువులకు అరకొరగా సాగర్ జలాలు

» చర్యల్లో అధికారులు విఫలం » ఆందోళనలో ప్రజలు

పర్చూరు, మే 1: నియోజకవర్గ కేంద్రమైన పర్చూరుకు మంచి నీటి కష్టాలు ముంచుకొచ్చే పరిస్థితి నెలకొంది. వేసవిలో నీటి ఎద్దడిని అధిగమించే విధంగా ప్రభుత్వం విడుదల చేసిన సాగర్ జలాలు మూడునాళ్ల ముచ్చటగా ముగిసాయి. నీటిని చెరువులకు నింపుకునేందుకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టకపోవడంతో నీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. ఆయా చెరువులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో సాగర్ జలాలతో చెరువులను నింపాల్సి ఉంది. అయితే అధికారులు సకాలంలో స్పందికపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి నెలకొందని ప్రజలు విమర్శిస్తున్నారు. దీనికితోడు పర్చూరు ఆయకట్టు చివర ఉండడం, సాగర్ కాలువల్లో చిల్లచెట్లు ముళ్ల పొదలు పెరిగిపోయి నీటి సరఫరా మూడు అడుగులు ముందుకు ఆరు అడుగులు వెనక్కి అన్నట్లు సరఫరా సాగింది. దీంతో పర్చూరు చెరువుకు సాగర్ నీరు అరకొరగానే చేరింది. పర్చూరులో ఉన్న రెండు మంచి నీటి చెరువుల్లో ఒక చెరువులో నీరు పూర్తిగా అడుగంటింది. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ఎన్ని రోజులు నీరు అందుబాటులో ఉంటుందో అర్థంకాని పరిస్థితి. పర్చూరులో 20వేలకు పైచిలుకు జనాభా ఉంది. ప్రస్తుతం రెండు రోజులకోసారి పంచాయతీ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు. దీనికి తోడు పర్చూరు ఆర్వో ప్లాంట్ ద్వారా చుట్టపక్కల గ్రామాల ప్రజలు మంచినీటిని వినియోగించుకుంటున్నారు. దీంతో ప్రస్తుతం చెరువుల్లో ఉన్న నీటి పరిమాణం తక్కువగా ఉండడంతో వేసవిలో నీటి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పర్చూరుతోపాటు, పెద్దివారిపాలెం, నాగులపాలెం చెరువుల పరిస్థితి ఇదేవిధంగా ఉంది. ఏది ఏమైనా అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. దీంతో ఈవేసవిలో నీటి ఎద్దడి తప్పదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


ప్రధాన చెరువులో అరకొరగా అడుగంటి ఉన్న నీరు



ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరిన పర్చూరు చెంచు కాలనీ వాసులు

ప్రజల ఆస్తులపై జగన్ కన్ను

- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ మోసం
- వైసీపీ పాలనలో స్థలాలకు రక్షణ కరువు
- టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి

పర్చూరు, మే 1 : ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో జగన్‌రెడ్డి ప్రజల ఆస్తులపై కన్నేసి కాజేసేందుకు ప్రయత్నిస్తున్నారని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో వలపర్ల, మార్టూరు, నాగులపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో టీడీపీ పార్టీలోకి చేరారు. వారికి ఏలూరి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ జగన్‌కు ఒక్క చాన్స్ ఇచ్చిన పాపానికి ప్రజల ఆస్తులకు రక్షణ లేకుండా చేశారని మండిపడ్డారు. రైతుల పాస్‌బుక్‌లపై జగన్ ఫొటోలు ఎందుకని ఐదేళ్ల పాలకుడి ఫొటో శాశ్వత హక్కు పత్రాలపై ఎలా పెడతారని ప్రశ్నించారు. కూటమి ప్రభు త్వం రాగానే ల్యాడ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామన్నారు. రైతు, ప్రజా శ్రేయస్సు మరిచిన వైసీపీ పాలకులు ప్రజా ఆస్తులపై కన్నేయటం సరికాదన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అధికారం చేపట్టిన మొదటి వారంలోనే అమల్లోకి వచ్చేలా చేయడమే కూటమి లక్ష్యమన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, యంత్ర పరికరాలను సబ్సిడీపై అందించే విధంగా చర్యలు చేపడతామన్నారు. తనపై నమ్మకంతో పార్టీలో చేరుతున్న వారి గౌరవాన్ని మరింత పెంచుతానన్నారు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తనవంతు కృషిచేస్తానన్నారు.

మార్టూరు నేతాజీ నగర్‌లో..

మార్టూరు నేతాజీ నగర్‌కు చెందిన మేకతోటి చిన్న హనుమంతురావు, మేకతోటి వీరాంజనేయులు, గుంటూరు తిరుపతయ్య, గుంటూరు శ్రీనివాసరావు, శానం శంకరావు, నాగండ్ల వీరాస్వామి, దారా చందు, చింతగుంట్ల అరుణ్ కుమార్, దారా అనిల్ కుమార్, మేకతోటి శివాజీ, మైనార్టీ సోదరులు పఠాన్ అజిత్, పఠాన్ రహీమా, షేక్. బుజ్జి, షేక్‌రఫీ తదితరులు పార్టీలో చేరారు.

పర్చూరులో ఎస్టీ కాలనీలో భారీ చేరికలు...

పర్చూరులోని చెంచుల కాలనీలో పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ నాయకులు కోడూరి శేషబ్రహ్మాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఏలూరి కండువా వేసి ఆహ్వానించారు. చేరిన వారిలో మల్ల రాజు, మల్ల నాగార్జున, మల్ల జయరాజు, మల్ల షాలెం రాజు, మల్ల శివాజీ, మల్ల వెంకటేష్, తేజ, ఆవుల వంశీ, ఆవుల గోపి, మల్ల ప్రసా ద్, మల్ల శ్రీను, ఆవుల గాంధీ, నల్లబోతుల నాగులు, నల్లబోతుల అబ్రహాం, మల్ల నాగేశ్వరావు, మల్ల పెద్ద నాగరాజు ఉన్నారు.

వలపర్లలో..

మార్టూరు మండలం వలపర్లకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆవుల ఏసయ్య, మల్ల బాలాజీ, ఆవుల గోపి, మల్లా గోపయ్య, మల్ల నాగేశ్వరావు, మల్ల శ్రీనివాస్, రామాంజి, శివయ్య, మల్ల వెంకటేశ్వర్లు, ఆవుల ఏసమ్మ, ఆవుల సాలెమ్మ, ఎర్ర కోటమ్మ, మల్ల సునీత, మల్ల శివమ్మ, మల్ల వెంకటలక్ష్మీ, మల్ల కోటయ్య, ఆవుల వెంకటేష్ తదితర ఎస్టీలు ఏలూరి సమక్షంలో చేరారు.

నాగులపాలెంలో..

పర్చూరు మండలం నాగులపాలెంకు చెందిన ఏజర్ల శ్రీకాంత్, రేటూరి అనిల్, రేటూరి రాజేష్, రేటూరి మహేష్, నరేష్, రేటూరి శ్యామ్, ఏజర్ల నాని సైకిల్ ఎక్కారు.



పోలింగ్ సిబ్బందికి సూచనలు ఇస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

సమర్థవంతంగా పోలింగ్

- అధికారులకు కలెక్టర్ రంజిత్ బాషా ఆదేశం

పర్చూరు, మే 1: సార్వత్రిక ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని బాపట్ల కలెక్టర్ రంజిత్ బాషా అన్నారు. పర్చూరు నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ అధికారులకు బుధవారం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో రిటర్నింగ్ అధికారి జి.రవీందర్ అధ్యక్షతన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పోలింగ్ నిర్వహణలో పీవో, ఏపీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణకు హాజరై మాట్లాడారు. ఈవీఎం, వీవీపీటీ, సీయు అండ్ బీయుల పని విధానం, పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. పోలింగ్ అధికారులు ఏఫామ్ ఎలా పూర్తి చేయాలి, మాక్ పోలింగ్ విధానాన్ని వివరించారు. ఈవీఎం పని విధానంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పర్చూరు, యద్దనపూడి, చిన్నగంజాం, మార్టూరు, కారంచేడు ఏఆర్వోలు సీహెచ్.సుబ్బయ్య, వై.నాగరాజు, జీవీఎస్ ఫణీంద్రబాబు, కె.సంధ్యశ్రీ, మోహన్ బాబు, మాస్టర్ ట్రైనర్స్ ఈ రాజశేఖర్, రాఘవరెడ్డి, దేవేందర్, ఏఎస్‌వో శ్రీమన్నారాయణ, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్స్ హాజరయ్యారు.

ఆర్ఎంపీలకు అవగాహన

ఇంకొల్లు, మే 1 : గ్రామీణ ప్రాంతంలో ప్రాథమిక వైద్య సేవలందించే ఆర్ఎంపీలు రక్తపోటును (బీపీ) పరీక్షించడంపట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ వైద్యులు గుంటూరుకు చెందిన ధృతి సూపర్‌స్పెషాల్టీ ఆసుపత్రి వైద్య నిపుణులు డా.రేవూరి హరికృష్ణ సూచించారు. ఇంకొల్లు రోటరీ గంగ భవనంలో బుధవారం గ్రామీణ వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోగులకు కచ్చితంగా బీపీ, షుగర్ చెక్ చేస్తూ ఉండాలన్నారు. ఎండాకాలంలో బీపీ, షుగర్ హెచ్చుతగ్గులు ఉండడాన్ని గమనించాలన్నారు. కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు రావినూతల శ్రీనివాసరావు, బాషా, నాగండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతులు

మార్టూరు, మే 1: మార్టూరు మంచి నీటి చెరువు కట్టపై విద్యుత్ ట్రాన్స్ ఫ్మార్మర్‌లోని ప్రధాన వైరు కాలిపోవడంతో గత రెండు రోజుల నుంచి మార్టూరు గ్రామంలో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. దాంతో మంచినీటి చెరువు నుంచి నీటిని ఫిల్టర్ బెడ్స్‌కు, ఓవర్‌హెడ్‌కు నీటిని సరఫరా చేసే అవకాశం లేక పోవడంతో మంచినీటి సరఫరా చేయలేకపోయారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌లో కాలిపోయిన వైరు మన ప్రాంతంలో లభించకపోవడంతో బుధవారం ప్రత్యేకంగా చెన్నై నుంచి వైరును తెప్పించారు. సాయంత్రం విద్యుత్ అధికారుల సమక్షంలో ట్రాన్స్ ఫార్మర్‌కు కొత్తగా తీసుకొచ్చిన వైరును ఏర్పాటు చేశారు. దాంతో గురువారం ఉదయం నుంచి గ్రామంలో మంచినీటిని సరఫరా చేస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.



మార్టూరు మంచినీటి చెరువు కట్టపై ట్రాన్స్‌ఫార్మర్‌ను రిపేరు చేస్తున్న సిబ్బంది

పొరుగు మద్యం పరవళ్లు

మంత్రుల ఇలాకాలో డంప్‌లు

సీఎం సభకు హాజరైన వారికి పంపిణీ

ఉదాసీనంగా వ్యవహరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

పట్టుబడిన కీలకవ్యక్తులపై చర్యలు శూన్యం

విషయం తెలిసినా మూలాలపై దృష్టి ఏది?

ఎన్నికల వేళ పొరుగు రాష్ట్రాల మద్యం పరవళ్లు తొక్కుతోంది. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వరుసగా కేసులకొద్దీ బయటపడుతోంది. గోవా, పుదుచ్చేరి, కర్ణాటక నుంచి భారీగా మద్యాన్ని జిల్లాకు అధికార పార్టీ వారు దిగుమతి చేసుకున్నట్లు స్పష్టమవుతోంది. మంగళవారం టంగుటూరులో ముఖ్యమంత్రి సభకు హాజరైన వైసీపీ నాయకుల కార్లలో గోవా మద్యం దొరకడం అందుకు నిదర్శనం. చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడు, టంగుటూరు మండలం జమ్ములపాలెం, కొండపి వద్ద పొరుగు రాష్ట్రాల మద్యం పట్టుబడటం.. అవి మంత్రులు పోటీచేస్తున్న నియోజకవర్గాలు కావడం చర్చనీయాంశమైంది. నెల్లూరు జిల్లా కందుకూరులో పట్టుబడిన గోవా మద్యంతో అప్రమత్తమైన అధికారులు జిల్లాలో తనిఖీలు చేసి కొంతమేర పట్టుకోగలిగారు. అయితే పొరుగు మద్యం ఎలా జిల్లాకు చేరుతుంది, ఎవరు ఈ సాహసానికి పాల్పడుతున్నారు, అధికారపార్టీ నాయకులకు మాత్రమే సరఫరా జరగడం అనేక అనుమానాలకు తావిస్తోంది.

ఒంగోలు (క్రైం), మే 1 : జిల్లాలో పొరుగు మద్యం ఏరులై పారుతోంది. ఒకపక్క ప్రభుత్వ మద్యం దుకాణాలను ఏకపక్షంగా కబ్జా చేసిన అధికార వైసీపీ నాయకులు ఇంకా చాలదన్నట్లు పక్క రాష్ట్రాల మద్యాన్ని కూడా నాలుగైదు కంటైనర్లలో జిల్లాకు తెచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. ఇందుకు ఎక్సైజ్ శాఖ, అధికార యంత్రాంగం పూర్తి సహకారం అందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే ఎన్నికల చెక్‌పోస్టులలో కొనసాగుతున్న తనిఖీల తీరు చూస్తే పొరుగు రాష్ట్రాల నుంచి మద్యాన్ని ఎలా జిల్లాలోకి తీసుకొస్తున్నారనేది ఎవరికీ అర్థం కావడం లేదు. జిల్లా నలుమూలల 18 చెక్‌పోస్టులు ఉన్నాయి. అంతేకాకుండా జిల్లాకేంద్రం ఒంగోలుతోపాటుగా నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో కూడా చెక్‌పోస్టులు పెట్టి తనిఖీలు చేస్తున్నారు. అయినప్పటికీ అధికారపార్టీ వారి కోసం పొరుగు మద్యం దిగుమతి కావడం తనిఖీలపై అనుమానాలకు తావిస్తోంది.

మంత్రుల ఇలాకాలోనే భారీగా...

కొండపి నియోజకవర్గంలో అధికారపార్టీ అభ్యర్థిగా మంత్రి సురేష్ పోటీచేస్తున్నారు. మంగళవారం టంగుటూరులో జరిగిన ముఖ్యమంత్రి సభకు హాజరైన వైసీపీ నేతల కార్లలో 114 బాటిళ్ల గోవా మద్యం పట్టుబడింది. అదేక్రమంలో మంగళవారం రాత్రి కొండపి నియోజకవర్గంలోని మర్రిపూడి మండలంలో తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు వాహనాలలో 26 బాటిళ్ల పుదుచ్చేరి మద్యం దొరికింది. వాటిని సీజ్ చేసి ఇరువురు వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అలాగే మరో మంత్రి మేరుగ నాగార్జున పోటీచేస్తున్న సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి మండలం ఎర్రగుడిపాడులోని పశువుల షెడ్‌లో ఇటీవల నిల్వ ఉంచిన 1,001 బాటిళ్ల గోవా మద్యంను అధికారులు సీజ్ చేశారు.ఇలా మంత్రుల ఇలాకాలో పొరుగు మద్యాన్ని భారీగా సీజ్ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మద్యం షాపుల్లో రేషన్ విధించడంతో పొరుగు రాష్ట్రాల నుంచి భారీగా దిగుమతి చేసుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు.

అడుగు ముందుకు పడని విచారణ

పొరుగు మద్యం భారీగా దిగుమతి చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా ఓటర్లకు పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉంచిన కేసుల విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవ హరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎర్ర గుడిపాడు తరహాలోనే చీమకుర్తి మండలం లో 15 గ్రామాలకు 20 కేసుల చొప్పున సరఫ రా చేసి ఉండవచ్చని తెలుస్తోంది. ఇప్పటికి ఎర్రగుడిపాడు వైసీపీ నేత వెంకట్రావుపైన మాత్రమే కేసు నమోదు చేశారు. అక్కడ వైసీపీ మండల కన్వీనర్ దగ్గర ఉండి ఆయా గ్రామాలకు మద్యం పంపిణీ చేసినట్లు ఆధా రాలు దొరికినప్పటికీ విచారణలో ఒక్క అడుగు ముందుకు వేయలేదు. కాల్‌డేటా ఆధా రంగా విచారణ చేపడతా మని చెప్పిన అధికారు లు ఆ దిశగా ముందుకెళ్లిన దాఖలాలు లేవు. టంగుటూ రులో గోవా మద్యం వైసీపీ నేతల వాహనాల్లో దొరికింది. అందుకు సంబంధించి తొమ్మిది మందిని అరెస్టు చేశారు. వారికి అర్ధరాత్రి మద్యం సరఫరా చేసిన వ్యక్తిని విచారించడానికి కూడా పోలీసులు వెనకాడుతున్న పరిస్థితి. మంత్రి వద్ద కీలకంగా వ్యవహ రించే వ్యక్తి కాల్‌డేటా అధికారులకు అందింది. అయినా అతనిని విచారించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. సీఎం సభ కోసం కొండపి నియోజకవర్గంలో మండలానికి 50 పెట్టెల చొప్పున గోవా మద్యం పంపిణీ చేసినట్లు ప్రాథమికంగా అంచనాకు వచ్చినప్పటికీ విచారణకు వెనకడుగు వేస్తున్నారు.

సీఎం సభకు వచ్చిన వాహనాల్లో గోవా మద్యం

ఆరు కార్లు సీజ్, 114 బాటిళ్లు పట్టివేత

టంగుటూరులో మంగళవారం సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాల్గొన్న సభకు హాజరై వెళుతున్న వాహనాలలో గోవా మద్యాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ గుర్తించారు. సభకు హాజరై వెనుతిరిగి వెళుతున్న వాహనాలను తనిఖీచేయగా ఆరు కార్లలో 114 కార్టర్ బాటిళ్లు దొరికాయి. వాటిని సీజ్ చేసినట్లు ఒంగోలు ఎక్సైజ్ సీఐ జి.సూర్యనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఆరు కార్లను స్వాధీనం చేసుకున్నామని, వాటిలో ఉన్న తొమ్మిది మందిని అరెస్టు చేశామని తెలిపారు. తనిఖీలలో ఎక్సైజ్ ఎస్ఐ సిహెచ్.గీత, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణా, నిల్వలపై ఫిర్యాదులు చేయవచ్చు

జిల్లాలో మద్యం అక్రమంగా నిల్వ, రవాణా చేస్తుంటే కంట్రోల్ రూం ఫోన్ నంబర్ 08592-222275 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా ఎక్సైజ్ శాఖాధికారి పీఎస్.మూర్తి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఇప్పటివరకు 17 మందిపై కేసులు నమోదు చేశామని చెప్పారు.



ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న గోవా మద్యం



ట్రాక్టర్‌లో పడేసిన జెండాలు

పార్టీ జెండాలను తొలగించిన అధికారులు

చీరాల, మే 1 : ప్రజాగళం సభ సందర్భంగా 216 జాతాయ రహదారి వెంట రెండు వైపులా ఏర్పాటు చేసిన టీడీపీ జెండాలను ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించారనే నెపంతో అధికారులు తొలగించారు. కొత్తపేట పంచాయతీ అధికారులు ఆదేశాల మేరకు సిబ్బంది జెండాలను తొలగించారు. వీటిని అడ్డుకునేందుకు పార్టీ శ్రేణులు ప్రయత్నించగా ఇవి అధికారుల ఉత్తర్వులని, తామేమీ చేయలేమని సిబ్బంది చెప్తూ జెండాలు తొలగించారు. దీంతో కూటమి శ్రేణులు వారిపై నిరసన తెలిపారు.

ప్రజాగళం సభ సూపర్ సక్సెస్

స్వచ్ఛందంగా తరలివచ్చిన జనం

కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహం

చీరాల, మే 1 : చీరాల బైపాస్‌రోడ్డులో 216 జాతీయ రహదారి పక్కనున్న టీడీపీ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన ప్రజాగళం సభ సూపర్ సెక్సెస్ అయింది. చంద్రబాబు ప్రసంగం కూటమి శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. నియోజకవర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి అన్ని దారులూ ప్రజాగళం సభకు చేరాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల శ్రేణులతో 216 జాతీయ రహదారి సుమారు 3 కిలోమీటర్లు మేర కూటమి పార్టీల శ్రేణులతో కిక్కిరిసింది. సభకు అందరూ స్వచ్ఛందంగా రావడం, అంచనాలకు మించి హాజరుతో నాయకులంతా రావడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రణాళికబద్ధంగా ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు నిర్వర్తించడం అందుకు కారణంగా శ్రేణులు చెప్తున్నాయి. సభకు హాజరైన వారికి ఎలాంటి అసౌకర్యం లేకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి నివురుగప్పిన నిప్పులా తన రాజకీయ చతురతను ప్రజాగళం సభను సూపర్ సక్సెస్ చేసి నిరూపించుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. సభకు హాజరైన వారికి భోజనాలు, మంచినీరు పూర్తి స్థాయిలో అందే విధంగా కొండయ్య కుమారులు గౌరీఅమర్‌నాథ్, మహేంద్రనాథ్ తమ వంతు బాధ్యతను పరిపూర్ణంగా నిర్వహించారు. బాపట్ల పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడిగా నియమితులైన బాచిన చెంచుగరటయ్య తనదైన రాజకీయ మంత్రాంగాన్ని చాటారు. కొండయ్య ఎవరెవరికి ఏఏ బాధ్యతలు అప్పగించాలో ఆచితూచి నిర్ణయం తీసుకున్నారు. శ్రేణుల మధ్య బేధాభిప్రాయాలు కలగకుండా ఏకతాటిపైకి తెచ్చి సభ సక్సెస్ చేయడంపై కూటమిలో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది. ప్రజాగళం సభకు సంబంధించిన ముందస్తు సమాచారం మూడు రోజులే అయినప్పటికీ అన్ని పనులను యుద్ధప్రాతిపదికన చేయించడంలో కొండయ్య తన మార్క్ కార్యదక్షతను చూపారు. వాస్తవానికి పట్టణంలో గడియార స్తంభం సెంటర్లో సభ ఏర్పాటు చేయాలని ముందస్తుగా భావించినా పార్టీ కార్యాలయం సమీపంలోని పొలాల్లో నిర్వహించేలా నిర్ణయం తీసుకున్నారు. సభ సక్సెస్ చేయడంపై పార్టీ నాయకుల్లోనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమ య్యాయి. లోటుపాట్లు లేకుండా సభ సక్సెస్ కావడం వెనుక ఉమ్మడి కృషి ఉన్నప్పటికీ ప్రత్యేకించి కొండయ్య మార్క్ కనిపిస్తోందని కూటమి శ్రేణులు బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇది కొండయ్యకు మంచి మైలేజీ తెస్తుందంటున్నారు. సుమారు 25వేల మంది చంద్రబాబు ప్రజాగళం సభకు హాజరైనట్లు అంచనా.





చీరాలలో బుధవారం జరిగిన చంద్రబాబు సభకు వెల్లువలా తరలివస్తున్న మహిళలు (ఇన్‌సెట్లో) వాహనాల్లో పెద్దఎత్తున వస్తున్న కార్యకర్తలు



సభలో మూడు సిలిండర్లు చూపుతున్న మహిళలు



గ్రామాల నుంచి దండులా కదిలి వస్తున్న టీడీపీ కార్యకర్తలు

గెలుపు ఓకే.. మంచి మెజార్టీ రావాలి

- అశ్రద్ధ.. ప్రచారంలో అలుపునకు తావు ఉండకూడదు
- పాత, కొత్త వారితో సమన్వయంలో జాగ్రత్త
- బాపట్ల లోక్‌సభ అభ్యర్థులతో చంద్రబాబు
- ప్రతి అసెంబ్లీపై సమీక్ష

(ఆంధ్రజ్యోతి, ఒంగోలు)

'బాపట్ల లోక్‌సభ పరిధిలోని అన్ని స్థానాల్లో మనం గెలుస్తాం.. ఏ విషయంలోనూ అశ్రద్ధ వహించకూడదు.. ప్రచారంలో అలుపు అనే మాటే రాకూడదు.. గెలుపు ఒక్కటే కాదు.. మంచి మెజార్టీలు వస్తేనే గుర్తింపు వస్తుంది' అని టీడీపీ కూటమి అభ్యర్థులకు ఆ పార్టీ అధినేత చంద్రబాబు చెప్పారు. ఆయా నియోజకవర్గాల వారీ పరిస్థితిని కూడా క్లుప్తంగా సమీక్షించారు. బుధవారం సాయంత్రం చీరాల వచ్చిన ఆయన ముందుగా తన వాహనంలో పోటీలో ఉన్న అభ్యర్థులతో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా అన్ని స్థానాల్లో పరిస్థితి బాగుంది.. గెలుపు అవకాశాలు పూర్తిగా ఉన్నాయి.. కానీ మంచి మెజార్టీ రావాలంటే మీరింకా కష్టపడాలని సూచించారు. ఆయా నియోజకవర్గాల వారీ సమీక్షించి కొన్ని జాగ్రత్తలను వారికి చెప్పినట్లు తెలిసింది. భారీగా వలసలు పెరిగాయి. పార్టీలో కొత్తగా వచ్చిన వారిని మొదట నుంచి ఉన్న వారిని సమన్వయం చేసుకోవడంలో ఓర్పు, నేర్పు అవసరమని సూచించారు. అద్దంకి, పర్చూరులో భారీగా జరిగిన చేరికలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని నియెజకవర్గాల్లో ఫిరాయింపులపైనా సమీక్ష చేసి సూచనలిచ్చారు. జనసేన, బీజేపీ నేతలకు ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వాలి, ఎలా సమన్వయం చేసుకోవాలనే విషయాలపైనా మాట్లాడారు. బాపట్ల, చీరాల నియోజకవర్గాలపై కొన్ని ప్రత్యేక సూచనలు చేసినట్లు తెలిసింది. జనసేన ద్వారా మద్దతు తెలుపుతున్న సామాజికవర్గం వారిని కూడా ఎలా కలుపుకొని పోవాలో సూచించినట్లు తెలుస్తోంది. చీరాలలో దూకుడు పెంచాలని వివరించినట్లు సమాచారం. రేపల్లె, అద్దంకి అభ్యర్థులైన ఎమ్మెల్యేలు సత్యప్రసాద్, రవికుమార్‌లు కొన్ని అంశాలను ప్రస్తావించగా, స్థానికంగా అందరి అభ్యర్థులు ఎప్పటికప్పుడు మాట్లాడుకోవాలని చెప్పారు. ఒక నియోజకవర్గంపై మరొకరికి తెలిసిన సమాచారాన్ని పంచుకుని సమన్వయం చేసుకోవాలని సూచించారు. లోక్‌సభ అభ్యర్థి అసెంబ్లీ అభ్యర్థులతో సమన్వయాన్ని పెంచుకోవాలని సూచించినట్లు తెలిసింది. అసెంబ్లీ అభ్యర్థుల సూచనలకు అనుగుణంగా ఆయా నియోజకవర్గాల్లో పర్యటించాలని లోక్‌సభ అభ్యర్థికి సూచించారని సమాచారం. ఇతర పార్టీలు, పోటీలో ఉన్న స్వతంత్ర అభ్యర్థుల విషయంలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించుకోవాలని సూచించారు. పోటీలో ఉన్న ఇద్దరు అభ్యర్థులు టీడీపీ విషయంలో చేసిన మోసాలను కార్యకర్తలకు వివరించి ఏమైనా అపోహలుంటే తొలగించాలని సూచించారు. ఆ తర్వాత సభలో చంద్రబాబు తన ప్రసంగంలో చీరాలలో పోటీలో ఉన్న వైసీపీ, స్వతంత్ర అభ్యర్థులపై నిప్పులు చెరిగారు. ఆ స్వార్థపరులను దగ్గరకు రానివ్వదని స్పష్టం చేశారు.

సభ అనంతరం లోక్‌సభ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థులతో ప్రత్యేకంగా భేటీ అయ్యా చంద్రబాబు చేసిన సూచనలపై సమీక్ష చేసుకున్నారు. లోక్‌సభ అభ్యర్థి కృష్ణప్రసాద్‌తోపాటు సత్యప్రసాద్, ఆనంద్‌బాబు, వర్మ, కొండయ్యయాదవ్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, బీఎన్ విజయ్ కుమార్‌తోపాటు లోక్‌సభ ఎన్నికల కో ఆర్డినేటర్ బాచిన చెంచుగరటయ్య బాబుతో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాల జప్తునకు నోటీసులు జారీ

మేదరమెట్ల, మే 1 : మేదరమెట్లలోని ప్రముఖ ప్రైవేటు పాఠశాలను జప్తు చేయాలని ఆర్‌జేడీ ఆదేశాల మేరకు ఎంఈవో ఎల్ పున్నయ్య నోటీసులు అందజేశారు. బుధవారం మేదరమెట్లలో సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాల హెచ్ఎం ఆరోగ్యదాస్‌కు ఎంఈవో పున్నయ్య నోటీసులు అందించారు. గతంలో సెయింట్ ఆర్నాల్డ్ పాఠశాలలో పీఈటీగా పనిచేసిన మస్తాన్‌వలి తనను అన్యాయంగా పాఠశాల నుంచి తీసివేశారని, తనను పాఠశాలలో కొనసాగించాలని హైకోర్టుకు వెళ్లాడు. పాఠశాల యాజమాన్యం సక్రమంగా స్పందించకపోవడంతో హైకోర్టు జప్తు నోటీసు జారీ చేసిందని పున్నయ్య తెలిపారు. పాఠశాల రికార్డులు జప్తు చేయాలని ఎంఈవో తెలుపగా పాఠశాల ప్రధాన కార్యాలయం సికింద్రాబాద్‌లో ఉన్నదని, ఆడిట్ నిమిత్తం అక్కడకు పంపించామని, 9 రోజులు గడువు కావాలని ఆరోగ్యదాస్ పున్నయ్యను కోరారు.

నేడు అన్నదానం

మార్టూరు, మే 1: శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కల్యాణం జరిగి 16 రోజులు అయిన సందర్భంగా గురువారం మధ్యాహ్నం స్థానిక గన్నవరం రోడ్‌లో వస్త్ర దుకాణ నిర్వాహకుల సహకారంతో భారీ అన్నదానం ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు బుధవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి భక్తులు హాజరుకావాలని వారు కోరారు.

ఉద్యోగాలకు ఎంపికైన డీసీఆర్ఎం ఫార్మసీ విద్యార్థులు

ఇంకొల్లు, మే 1 : ఇంకొల్లు డీసీఆర్ఎం ఫార్మశీ కళాశాలలో బుధవారం డీవీస్ లేబొరేటరీస్ లిమిటెడ్ నిర్వహించిన ప్రాంగణ ఇంటర్వ్యూలో కళాశాల విద్యార్థులు 8మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా.ఏ.వేణు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను దగ్గుబాటి విద్యా సంస్థల డైరెక్టర్ చిలుకూరి శ్రీధరరావు అభినందించారు.

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
గురువారం 2 మే 2024

యువతరం అడిగారంటే..!

? ఫీజు రీయింబర్స్‌మెంట్లు అమలు చేస్తారా

! పాత పద్ధతిలోనే ఫీజు రీయింబర్స్‌మెంట్లు ఇవ్వడమే కాకుండా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పెయిడ్ సీట్ల విధానాన్ని పూర్తిగా రద్దు చేయిస్తా. గతంలో ఏవిధంగా స్కాలర్‌షిప్పులు ఉన్నాయో అవన్నీ అమల్లోకి వస్తాయి.

? కార్మికులకు మీరిచ్చే భరోసా

! గతంలో చంద్రన్న బీమా ద్వారా అసంఘటిత రంగంలోని కార్మికులందరికీ ప్రమాద బీమా ఉండేది. దీని వల్ల అనేక కుటుంబాలకు ఈ పథకం అండగా నిలిచింది. దానినే మరింత మెరుగ్గా తిరిగి అమల్లోకి తీసుకువస్తాం. కార్మికులను ఎంత వరకు ఆదుకోవాలో అంతా చేస్తా.

? చదువుకున్నోళ్లకు ఉద్యోగాలు ఇప్పిస్తారా

! మా ఆరాటమంతా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే. ముఖ్యంగా నెల్లూరు తయారీ పరిశ్రమలను తీసుకువస్తాం. ఇందుకు నా హామీ. రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలను తీసుకువచ్చి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలన్నది కూటమి తొలి లక్ష్యంగా పెట్టుకుంది.

? అప్పులు తీర్చాలి. ఉద్యోగులకు జీతాలివ్వాలి. మరి డబ్బులెలా..? అద్భుతం ఏమైనా చేస్తారా

! ఎస్.. మా దగ్గర అద్భుతం ఉంది. దాని పేరే సీబీఎన్. సంపదను సృష్టించడం చంద్రబాబు బాగా తెలుసు. అప్పులు తీరుస్తూనే మెరుగైన జీతాలిస్తాం. ప్రజలకు సంక్షేమంతోపాటు కనీస అవసరాలన్నీ తీరుస్తాం. అవినీతి, ఆర్థిక దోపిడీని అరికడితే చాలు. రాష్ట్రాన్ని అందంగా తీర్చిదిద్దవచ్చు.

? స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను మళ్లీ ప్రారంభిస్తారా ?

! స్కిల్స్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవాలని చంద్రబాబు పదే పదే చెబుతుంటారు. అందుకే పెద్ద కంపెనీతో ఒప్పందం చేసుకొని స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేశాము. ఐటీ రంగంలో స్కిల్స్ డెవలప్ చేయడం ఒక్కటే కాదు.. ఆల్టర్నేట్ స్కిల్స్ కూడా నేర్పించాము. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో స్కిల్ డెవలప్ మెంట్‌ను ముందుకు తీసుకెళతాము.



నెల్లూరులోని వీఆర్సీ మైదానంలో యువతనుద్దేశించి ప్రసంగిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

పారిశ్రామిక హబ్‌గా మారుస్తాం!

- పోర్టు, శ్రీసిటీ అనుసంధానంతో పరిశ్రమల ఏర్పాటు
- మూడేళ్లలో నెల్లూరులో విమానం ఎగురుతుంది
- నగరంలో 43 వేల ఇళ్లు పూర్తి చేస్తాం
- వంద రోజుల్లోపు అన్నా క్యాంటీన్ల ప్రారంభం
- యువతతో ముఖాముఖిలో టీడీపీ నేత నారా లోకేష్
- విజయసాయిరెడ్డితో జాగ్రత్త అంటూ హెచ్చరిక



టీడీపీ అభ్యర్థులతో సెల్ఫీ తీసుకుంటూ..



యువతతో కరచాలనం చేస్తూ..

నెల్లూరు, మే 1 (ఆంధ్రజ్యోతి) : కూటమి అధికారంలోకి రాగానే నెల్లూరు జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారు. పోర్టు, శ్రీసిటీ అనుసంధానంతో ఎక్కువగా పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు సృష్టిస్తామని వివరించారు. ఉద్యోగం వచ్చే వరకు ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని పేర్కొన్నారు. బుధవారం నెల్లూరులోని వీఆర్సీ మైదానంలో యువగళం కార్యక్రమంలో భాగంగా యువతతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. యువతతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. యువత అడిగిన ప్రశ్నలన్నింటికీ ఆయన సమాధానం చెప్పారు. కూటమి అధికారంలోకి వచ్చాక విద్యార్థులు, యువత సమస్యలను ఎలా పరిష్కరించబోతున్నామన్నది వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో నెల్లూరు జిల్లాకు సెంబ్ కార్ప్, గమేశా వంటి అనేక పరిశ్రమలను తీసుకొచ్చామని గుర్తు చేశారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా!? అని ప్రశ్నించారు. రూ.3 వేల కోట్లతో కేంద్ర రక్షణ సంస్థ పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకొస్తే జగన్మోహన్‌రెడ్డి అహంకారంతో ఆ సంస్థ పక్క రాష్ట్రానికి తరలిపోయిందని అన్నారు. గతంలో ఒప్పందాలు చేసుకొని వెనక్కు వెళ్లిపోయిన కంపెనీలతో మళ్లీ సంప్రదిస్తామని, వాటిలో మెజారిటీ కంపెనీలను నెల్లూరుకు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కూటమి అధికారంలోకి రాగానే మొదటి మూడేళ్లలో దగదర్తిలో విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు.

● పేదల సొంతింటి కల నెరవేరుస్తాం

అత్యాధునిక షీర్ వాల్ టెక్నాలజీతో నెల్లూరులో 43 వేల ఇళ్ల నిర్మాణాలను తమ హయాంలో ప్రారంభించామని లోకేష్ గుర్తు చేశారు. పూర్తయిన ఇళ్లకు వైసీపీ రంగులు వేసుకుంది తప్ప పేదలకు అప్పగించలేదని దుయ్యబట్టారు. అధికారంలోకి రాగానే ఆ ఇళ్లన్నీ పూర్తి చేసి పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వంలో నారాయణ సారథ్యంలో రూ.4 వేల కోట్లతో నెల్లూరు నగర రూపురేఖలు మార్చామని చెప్పారు. నెల్లూరులో పెండింగ్ పనులన్నీ తాము పూర్తి చేస్తామని ప్రకటించారు. తనకు పాఠాలు చెప్పిన గురువు నారాయణ మాస్టారు అని గుర్తు చేసుకున్నారు. సొంత నిధులతో ప్రజాసేవ చేస్తున్న గొప్ప వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అని ప్రశంసించారు. గెలిపించిన ప్రజలకు సేవ చేయలేకపోతు న్నామని బాధతో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వైసీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. వీరు ముగ్గురు ట్రిపుల్ ఇంజన్ వంటి వారని, వారిని గెలిపిస్తే నెల్లూరు అభివృద్ధి పరుగులు పెడుతుందని లోకేష్ చెప్పారు. ఈదఫా నెల్లూరు జిల్లాలో పదికి పది సీట్లు గెలిపించాలని, అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని ప్రజలను కోరారు.

● ఏ2తో జాగ్రత్త

జగన్మోహన్‌రెడ్డి చేసిన అన్ని కుంభకోణాల్లో ఏ2గా విజయసాయిరెడ్డి ఉన్నారని లోకేష్ విమర్శించారు. వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్‌గా వైజాగ్‌ను సర్వనాశనం చేశారని ఆరోపించారు. అలాంటి విజయసాయి ఇప్పుడు నెల్లూరుకు వచ్చారని, ఆయనకు ఓటేస్తే ఇంటి బయట కంప కూడా ఎత్తుకెళ్తారని విమర్శించారు. ఏ2తో జాగ్రత్తగా ఉండాలని, పొరపాటున ఆయనను రానీయ వద్దని ప్రజలకు సూచించారు. ఒకరింట్లో చెత్త మరొకరి ఇంటి ముందు బంగారమవుతుందా అంటూ మాజీ మంత్రి అనీల్ కుమార్‌పై లోకేష్ సెటైర్లు వేశారు. అనీల్‌ను నెల్లూరు ప్రజలు తరి మేస్తే నరసరావుపేటలో తేలారని ఎద్దేవా చేశారు. వైసీపీ ప్రభుత్వం లో ప్రశ్నించి చంద్రబాబు, పవన్, తనతో పాటు కార్యకర్తలు, ప్రజలపై అక్రమ కేసులు పెట్టారని లోకేష్ ఆరోపించారు. అధికారంలోకి రాగానే దొంగ కేసులను ఎత్తివేస్తామని ప్రకటించారు. చట్టాలు ఉల్లంఘించి వ్యవహరించిన ఏ ఒక్కరినీ వదిలే ప్రసక్తే లేదని, జ్యుడీషియల్ విచారణ వేస్తామని లోకేష్ హెచ్చరించారు.



లోకేష్‌ను కలిసిన ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి



రోడ్డుపక్కన ధాన్యం రాశులపై పట్టలు కప్పి ఉంచిన రైతులు

ధాన్యం ధర ఢమాల్!

- పుట్టి రూ.15,500 అంటున్న దళారులు
- పని చేయని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

జలదంకి, మే 1 : ధాన్యం ధర పడిపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. నెల్లూరు మసూరి రకం (ఎస్ఎల్ఆర్ 34449) పుట్టి మద్దతు ధర రూ.18,500 ఉండగా దళారులు రూ.15,500లకే అడుగుతున్నారు. వారం రోజుల వరకు పుట్టి రూ.18వేలు ఉండగా ఒక్కసారిగా రూ.3వేలు తగ్గించేశారు. అదేవిధంగా మసూరి రకాలైన కేఎస్ఎం 1638, షుగర్‌లెస్ వారం రోజుల క్రితం పుట్టి రూ.23వేలు ఉండగా ప్రస్తుతం రూ.18వేలకు పడిపోయింది. అదును దాటడంతో దిగుబడులు భారీగా తగ్గిపోయాయి. దీనికితోడు ధరలు తగ్గు ముఖం పడుతుండటంతో అన్నదాతలు కుమిలిపోతున్నారు. వారంరోజుల వరకు బహిరంగ మార్కెట్ ఆశాజనకంగా ఉండడంతో రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వైపు చూడలేదు. తాజాగా ధరలు పతనమవడంతో రైతులు ఒక్కసారిగా ఆ కేంద్రాల వైపు చూస్తున్నారు. అయితే, ఎక్కడా కేంద్రాల తలుపులు తెరి చి ఉంచిన దాఖలాలు లేవు. ఏ ఒక్క మిల్లరు కూడా బ్యాంకుగ్యారెంటీలు ఇవ్వకపోవడంతోనే ఈ పరిస్థితి ఏర్పడినట్టు తెలుస్తోంది. జలదంకి మండలంలో కొనుగోలుకేంద్రం మంజూరై ఉన్నా అధికారికంగా ఒక్క గింజ కూడా కొనుగోలు చేయలేదని నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం రైతులు ధాన్యం అమ్మేందుకు వస్తున్నారన్న విషయం జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, అయితే, ఇప్పట్లో కేం ద్రాలు ఏర్పాటు చేసే వీల్లేదని చెబుతున్నారు. లేదా ధాన్యం నిల్వ చేసుకుంటే భవిష్యత్తులో మంచి ధర వస్తుందని అధికారులు చెబుతున్నట్లు అన్నదాతలు అంటున్నారు.

ఉత్తమ పీహెచ్‌సీగా జొన్నవాడ

- ఎన్‌క్యూఏఎస్ సిఫార్సుతో కేంద్ర కమిటీ ర్యాంకు



బుచ్చిరెడ్డిపాళెం, మే1: ఉత్తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)గా జొన్నవాడ ఎంపికైంది. మూడేళ్ల పాటు ఆసుపత్రిలో వైద్యాధికారులు, సిబ్బంది, రోగులకు అందించిన సేవలు, ఆసుపత్రి పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను 2022 నుంచి 2024 వరకు నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ ఫర్ స్టాండర్డ్స్ (ఎన్‌క్యూఏఎస్) బృందం పరిశీలించింది. అనంతరం జొన్నవాడ పీహెచ్‌సీ పనితీరుపై ఎన్‌క్యూఏఎస్ బృందం కేంద్ర కమిటీకి సిఫార్సు చేసింది. దీంతో మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేరు సంస్థ నుంచి 87శాతం మెరుగైన సేవలతో జొన్నవాడ ఆసుపత్రిని ఉత్తమ పీహెచ్‌సీగా గుర్తించింది. ఈ విషయాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య తమకు తెలియచేసి అభినందించారని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అహ్మద్‌బాబు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సిబ్బందిని, క్షేత్రస్థాయి సిబ్బందిని డాక్టర్ అహ్మద్ బాబు అభినందించారు. ఈ గుర్తింపు మూడేళ్లపాటు కొనసాగుతుందని ఆయన తెలిపారు.

అద్దె ఇవ్వు.. వైసీపీకి ఓటెయ్!

- లేకుంటే స్థలం ఇచ్చేదిలే ! ● వ్యాపారులను భయపెడుతున్న నాయకులు
- లేకుంటే ఎక్కువ అద్దెకు ఇచ్చేలా ...

'నువ్వు వ్యాపారివే కావొచ్చు. కానీ ఎన్నికల సీజన్ కదా! వైసీపీకి ఓటేస్తే దుకాణానికి అద్దె తగ్గిస్తాం. లేదా ఇదిగో ఎనిమిది వేలు ఇవ్వాల్సిందే! నీవల్ల కాదంటే చెప్పు. పక్కోరోళ్లు రెడీగా ఉన్నారు. వాళ్లకు ఇచ్చేస్తాం.'

- ఇదీ వైసీపీ నాయకుల బెదిరింపులు. ఇక అసలు విషయానికి వస్తే...



వీరేపల్లి జాతీయ రహదారి పక్కన వెలసిన మామిడి పండ్ల దుకాణాలు

ఉలవపాడు, మే 1 : ఉలవపాడు మండల పరిధిలోని చెన్నై-కోల్ కతా జాతీయ రహదారిపై మామిడి కాయల సీజన్‌లో హైవేకు ఇరువైపులా కొంతమంది షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకో వడం పరిపాటి. అయితే, వీరేపల్లి వద్ద మాత్రం అధికార పార్టీకి చెందిన కొంతమంది స్థలాలను ఆక్రమించుకుంటు న్నారు. ఆ కొత్తగా షాపులు నిర్మించికునే వాళ్లకు ఏడాది కోసం అద్దె అంటూ రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నట్టు సమాచారం. పైగా ఎన్నికల సీజన్ కావడంతో వైసీపీకి ఓటు వేసే వాళ్లకు, సానుభూతిపరులకు మాత్రం తక్కువ లీజుకు షాపులు (పందిరి వేసిన కొట్టాలు), స్థలాలు కేటాయిస్తున్నారు. ఈ వ్యవహారంపై వీరేపల్లికి చెందినకోరేం భాను ప్రతాప్ గత నాలుగు రోజుల క్రితం నేషనల్ హైవే అథారిటీ పీడీకి రాతపూర్వక ఫిర్యాదు చేశారు. వీరేపల్లికి చెందిన నాయకులు హైవే పక్కన పెన్సింగ్ అనుకొని స్థలాలను ఆక్రమించుకొని, అద్దెకు ఇస్తున్నారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. లేదంటూ స్థలాలు ఇవ్వడం లేదని వాపోయారు. ఈ ఫిర్యాదుపై అధికారులు ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

ఓటింగ్ శాతం పెంచేందుకు

అవగాహన సదస్సులు : కలెక్టర్



హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు (హరనాథ పురం), మే 1: ఓటింగ్‌శాతాన్ని పెంచేందుకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ హరి నారాయణన్ చెప్పారు. బుధవారం నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో ఓటరు హెల్ప్‌లైన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈసీ ఆదేశాల మేరకు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లు తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోడానికి హెల్ప్‌లైన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన వివరించారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. స్మార్ట్‌ఫోన్ లేని వారు సమీపంలోని ఓటరు హెల్ప్‌లైన్ కేంద్రాలకు వెళ్లి తమ ఓటు ఎక్కడుందో తెలుసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నుడా వైస్ చైర్మన్ టీ బాపి రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ కేవీ సాంబశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల ర్యాండమైజేషన్

పోలింగ్ కేంద్రాలకు రెండో విడత ఈవీఎంల ర్యాండమైజేషన్‌ను కేంద్ర ఎన్నికల పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పర్యవేక్షణలో కలెక్టర్ హరినారాయణన్ నిర్వహించారు. బుధవారం కలెక్టరేట్‌లోని శంకరన్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. నెల్లూరు పార్లమెంటు పరిధిలోని ఉదయగిరి, కోవూరు, నెల్లూరు సిటీ, నెల్లూరురూరల్, కందుకూరు, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలలోని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను ఆన్‌లైన్ ప్రక్రియలో ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో లవన్న, ఈవీఎంల నోడల్ అధికారి పద్మాదేవి, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

డీఎడ్ సెమిస్టర్ ఫీజులు చెల్లించాలి

నెల్లూరు (విద్య) : డీఎడ్ నాలుగవ సెమిస్టర్ ఫీజులను ఈనెల 8వతేదీ లోపల చెల్లించాలని డీఈవో రామారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులు 4 సబ్జెక్టులకు రూ.250, 3 సబ్జెక్టులకు రూ.175, 2 సబ్జెక్టులకు రూ.150, ఒక్క సబ్జెక్టుకు రూ.125 చొప్పున చెల్లించాలన్నారు. రూ.50 అపరాధ రుసుముతో ఈనెల 15వతేదీ వరకు చెల్లించవచ్చన్నారు. రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు వేరువేరుగా ఫీజు లు చెల్లించాల్సి ఉంటుందని, మరిన్ని వివరాలకు సంబంధిత కళాశాలల్లో సంప్రదించాలని కోరారు.

సోమశిలలో 8.162 టీఎంసీల నిల్వ

అనంతసాగరం: సోమశిల పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 77.988 టీఎంసీలు. బుధవారానికి జలాశయంలో 8.162 టీఎం సీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

బోగోలులో కాంగ్రెస్ ప్రచారం

బిట్రగుంట, మే 1: బోగోలు మండలంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేల్లపల్లి సురేష్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం ఆపార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థి కొప్పుల రాజు, కావలి అసెంబ్లీ అభ్యర్థి పొదలకూరి కల్యాణ్‌లు ప్రచారం నిర్వహించారు. తిప్ప జాతీయ రహదారి వద్ద నుంచి బోగోలు వరకు ర్యాలీ నిర్వహించారు. బోగోలు కూడల్లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కంచి వెంకటేశ్వర్లు, కావలి నియోజకవర్గ మహిళ అధ్యక్షురాలు జీ.మానస, నాయకులు శ్రీకర్, బాబు, హమీద్, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో చలివేంద్రం ప్రారంభం

కావలి, మే 1: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం సహకారంతో ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రాన్ని బుధవారం ప్రముఖ వైద్యుడు, రెడ్‌క్రాస్ కన్వీనర్ బెజవాడ రవి కుమార్ ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు, డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టీవీ రావు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డీ.రవిప్రకాష్, కే.హరినారపరెడ్డి, గాదిరాజు మురళీ క్రిష్ణ, సీ. వేణుగోపాల్‌రావు, బీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య పోరాటం

● ఆత్మీయ సమావేశంలో కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు : ఆత్మీయ సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు


గుడ్లూరు : టీడీపీలో చేరిన మిట్టపాలెం వడ్డెరపాలెం వాసులు

కందుకూరు, మే 1: ఈ ఎన్నికలు రాష్ట్రంలో విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య జరుగుతున్న యుద్ధమని, ఏవైపు నిలవాలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలని కందుకూరు నియోజకవర్గ టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల పిఠాపురం వెళ్లి నాగబాబు సమక్షంలో జనసేనలో చేరిన పట్టణంలోని వైసీపీ ముఖ్య నేతల్లో ఒకరైన దారం మాల్యాద్రి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి పడమర బలిజపాలెంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. బలిజపాలెం వాసులు పెద్దసంఖ్యలో జనసేనలో చేరి కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గంజాయి, మద్యం మత్తులో యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఈ పరిస్థితికి జగన్మోహనరెడ్డి దుర్మార్గపు పాలనే కారణమన్నారు. మూడుపార్టీల కలయిక రాష్ట్రంలో ప్రభంజనాన్ని సృష్టించబో తున్నదని, పవన్‌కళ్యాణ్ రాకతో యువతలో ఉత్సాహం వచ్చిందన్నారు. ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దివి శివరాం, ఒంగోలు మున్సిపల్ మాజీచైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, దారం కృష్ణ, వెంకటరమణయ్య, మధు, గోకరాజు శ్రీను, హరికృష్ణ, నరసింహం, ఏకాంబరం చినమస్తాన్, మేడా మధు, నరసింహారావు, వంది మాలకొండయ్య, ఏకాంబరం శ్రీను, శెట్టికొండయ్య, కామాక్షినాయుడు, టీడీపీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, పాలంకి ప్రసాదు, అల్లం వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, డేగా దొరస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.


కందుకూరు సుల్తాన్‌మొహిద్దీన్ నగర్‌లో ప్రచారం చేస్తున్న సౌజన్య

గనిగుంటలో టీడీపీలో చేరిక

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని గనిగుంటకు చెందిన పలు కుటుంబాల వారు బుధవారం వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరి మోహనరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన దామచర్ల శ్రీనివాసులు, కొండమూరి ప్రభాకర్, దేవరకొండ అంజయ్య, దామచర్ల వెంకటేశ్వర్లు, గొర్రెపాటి సుబ్బారావు, కొండమూరి సురేష్ కుటుంబాల వారు మోటారు సైకిళ్లపై ర్యాలీగా గుడ్లూరుకు వెళ్లి అక్కడ ప్రచారంలో ఉన్న టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. నాగేశ్వరరావు వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో టీడీపీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దామా మల్లేశ్వరరావు, పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన కందుకూరు వైసీపీ కార్యకర్తలతో నాగేశ్వరరావు

సుల్తాన్ మొహిద్దీన్‌నగర్‌లో ఇంటూరి సౌజన్య ప్రచారం

పట్టణంలోని సుల్తాన్‌మొహిద్దీన్ నగర్‌లో టీడీపీ కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు సతీమణి ఇంటూరి సౌజన్య బుధవారం రాత్రి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా కోటేశ్వర థియేటర్‌లో మున్సిపల్ మాజీ చైర్మన్ కల్లూరి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఆమె ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో షేక్ రఫీ, మల్లెల రమణయ్య, మద్దెల సాయి పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు మిట్టపాలెం వడ్డెరపాలెం ప్రాంతానికి చెందిన పలువురు కాలనీవాసులు బుధవారం అధికార వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మిట్టపాలెంలో ఏర్పాటు చేసిన సభలో ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీలో చేరికలు రోజురోజుకు పెరుగుతున్నాయన్నారు. అందులో భాగంగా దారకానిపాడు ఎస్సీ కాలనీవాసులు కూడా పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు వెన్నంటి ఉండి, తెలుగుదేశంపార్టీ అన్నివిధాలుగా సహాయపడుతుందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని గద్దెదించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని ఇంటూరి దిశా, నిర్దేశం చేశారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో తమకు వరిగిందేమిలేదని, బీసీ వర్గాలను అడ్డుపెట్టుకొని ఓట్లు గుంజుకోవడమే తప్ప వైసీపీ తమ మిట్టపలెం ప్రాంతానికి చేసిందేమిలేదన్నారు. ఇంటూరి నాగేశ్వరరావు నాయకత్వంలో సమష్టిగా పనిచేసి, ఆయన గెలుపునకు అండగా నిలుస్తామన్నారు. పార్టీలో చేరినవారిలో కందుల కొండయ్య, కందులు పోలయ్య, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, పల్లపు నరసింగరావు, కుంచాల శ్రీను, కుంచాల వెకయ్య, కందుల మల్లికార్జున, కందుల అంకమరాజు, తన్నీరు నరసింహం, తన్నీరు అంకమ్మ, కందుల అంజయ్య, కందుల రవి, చల్లా ఆనందమ్మ, పల్లపు కొండయ్య, కందుల మాధవ, పల్లపు వెంకటేశ్వర్లు, కందుల గిరిబాబుతోపాటు మరో 15 కుటుంబాల వారు ఉన్నారు. మిట్టపాలెం ప్రాంతంలో ఏనుగుల దొరువు ఆదునీకరణతోపాటుగా వీదిలైట్లు, మంచినీటి వసతి, పైప లైన్ల నిర్మాణం, శ్మశానవాటిక సమస్యలను పరిష్కరించాలని ఇంటూరికి విన్నవించుకోగా అధికారం చేపట్టిన కొద్దిరోజులలోనే ఈ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జనిగర్ల నాగరాజు, పువ్వాడి వేణు, మేకపోతుల రాఘవులు, చెన్నారెడ్డి మహేష్, కందుల నాగరాజు, చుంటి నరసింగరావు, జాజుల శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీలో భగ్గుమన్న వర్గపోరు!

● సాయికుమార్‌పై సుకుమార్‌రెడ్డి వర్గం దాడికి యత్నం

● ఇంటికొచ్చి భయబ్రాంతులకు గురిచేసి..

అల్లూరు, మే 1 : ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీలో వర్గపోరు తీవ్రస్థాయికి చేరింది. సోమవారం అర్ధరాత్రి అల్లూరుకు చెందిన వైసీపీ నాయకుడు నీలం సాయికుమార్‌పై కావలి ఏఎంసీ మాజీ చైర్మన్ మన్నెమాల సుకుమార్‌రెడ్డి వర్గం దాడికి యత్నించింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దుమారం రేపుతోంది. వివరాల మేరకు.. సాయికుమార్ నార్తుఆములూరులో తమ పార్టీ కార్యకర్తలతో మాట్లాడుకుని తిరిగి అల్లూరుకు వస్తుండగా ఇందుపూరు కాలువ సమీపంలోని డీఎస్‌ఆర్ ట్రస్ట్ వద్దకు చేరుకునేసరికి సుకుమార్ రెడ్డి వర్గానికి చెందిన కొందరు యువకులు ఆయన వాహనానికి ద్విచక్ర వాహనాలు అడ్డుపెట్టి ఆపారు. కారు ఆపిన సాయికుమార్‌కు ఫోన్లో సుకుమార్‌రెడ్డి లైన్లో ఉన్నాడని ఓ వ్యక్తి ఫోన్ ఇవ్వగా సాయి మాట్లాడాడు. సుకుమార్‌రెడ్డి అడిగే ప్రశ్నలు దౌర్జన్యంగా ఉన్నాయని భావించిన సాయికుమార్ ఫోన్ తిరిగి ఇచ్చేశాడు. దీంతో ఆగ్రహించిన సుకుమార్‌రెడ్డి వర్గం యువకులు దుర్భాషలకు దిగారు. కారుపై చేతులతో పిడుగుద్దులు గుద్దగా వారి నుంచి తప్పించుకునేందుకు కారు డ్రైవింగ్ సీటులో ఉన్న సాయికుమార్ కుమారుడు ప్రసన్నసాయి కారును వేగంగా పోనిచ్చి ఇంటికి వెళ్లారు. ద్విచక్ర వాహనాలపై కారుని వెంబడించిన యువకులు అతని ఇంటి వద్దకు చేరుకున్నారు. తీవ్రంగా దుర్భాషలాడుతూ దాడికి యత్నించగా అప్పటికే తండ్రీ కొడుకులు ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. దీంతో తలుపులను కాళ్లతో తన్ని భయబ్రాంతులకు గురిచేశారు. అక్కడ గొడవ జరుగుతుందని తెలుసుకున్న అదే పార్టీకి చెందిన ఓ నాయకుడు అక్కడకు చేరుకొని వారిని వారించి సుకుమార్‌రెడ్డి వర్గాన్ని అక్కడ నుండి పంపించాడు. తెల్లారేసరికి ఈ ఘటన అల్లూరులో గుప్పుమంది. ఈ విషయాన్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్థన్‌రెడ్డిల దృష్టికి తీసుకెళ్లగా అల్లూరులోని విష్ణు నివాసంలో బుధవారం మన్నెమాల సుకుమార్ రెడ్డిని, దండా కృష్ణారెడ్డి, సాయికుమార్ వర్గంతో చర్చలు జరిపారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేస్తామని విష్ణు హామీ ఇచ్చినప్పటికీ సాయికుమార్ వర్గంలో అసంతృప్తి జ్వాలలు రగులుతూనే ఉన్నాయి.

బీజేపీ నేతల ప్రచారం

లింగసముద్రం మే 1 : లింగసముద్రం ఎస్టీ కాలనీలో బుధవారం కందుకూరు బీజేపీ ఇన్‌చార్జి ఘట్టమనేని హరిబాబు, మండల అధ్యక్షుడు మట్లె ఏడుకొండలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ, జనసేన, టీడీపీ ఉమ్మడి నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావులను గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకులు ఈర్ల మోహన్‌రావు, నాగినేని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన షటిల్ పోటీలు

బిట్రగుంట, మే 1: బిట్రగుంట రైల్వే ఇన్స్టిట్యూట్‌లో రెండు రోజుల పాటు రైల్వే కార్మికుల మధ్య జరిగిన ఎంఎన్ ప్రసాద్ మెమోరియల్ షటిల్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. ఆల్ ఇండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ కార్యాలయంలో విజేతలకు కామ్రేడ్ దైవాదీనం, వెంకటేశన్, గోవిందరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పీ.జీవన్‌కుమార్, శ్రీనివాసులు, రాజేష్, రాము, వెంకయ్య పాల్గొన్నారు.

టీడీపీతోనే రజకుల సాధికారత

కావలిటౌన్, మే 1: టీడీపీతోనే రజకుల సాధికారత సాధ్యమని ఆ పార్టీ రజక సాధికార కమిటీ జిల్లా కన్వీనర్ కోవూరు మధు పేర్కొన్నారు. బుధవారం ఆయన స్థానిక రజకులతో సమావేశమయ్యారు. అనంతరం టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిలకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బీసీలందరూ చైతన్యవంతులై బీసీలకు గుర్తింపు నిచ్చే టీడీపీకి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో నియోజవర్గ రజక సాధికార కమిటీ నాయకులు పైడాల శ్రీనివాసులు, పైడాల అరుణ, బిట్రగుంట వెంకటరమణయ్య పాల్గొన్నారు.

సింగపేటలో ప్రచారం

అల్లూరు, మే 1 : మండలంలోని సింగపేట పంచాయతీలోని కొత్తసింగపేటలో స్థానిక నేత బండి అమర్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అల్లుడు బినీత్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మేనల్లుడు ఎ.చందన్‌రెడ్డిలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సేవా తత్పరులైన కావ్య, వేమిరెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరగల రమణయ్య, చాగంటి రామకృష్ణారెడ్డి, గంటా కుమార్, విడవలూరు భాస్కర్, శోభన్, శీలం బాబు, తుమ్మలపెంట రమణయ్య, మల్లూరు సురేష్ పాల్గొన్నారు. అలాగే అల్లూరు పట్టణ పరిధిలోని ఉద్దీపగుంటలో తెలుగు తమ్ముళ్లు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. బండి శ్రీనివాసులు రెడ్డి, తిరువీధి అనూరాధ, కొల్లుకుదురు జగదీష్‌రెడ్డి, కుప్పూరు శ్రీనివాసులు నాయుడు, మేడా శ్రావణ్‌రెడ్డి, పాశం శ్రీనివాసులు పాల్గొన్నారు. అల్లూరు పట్టణ పరిధిలోని 1, 2 వార్డుల్లో లీగల్ సెల్ నాయకుడు రఫీమాలిక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఊటు శ్రీకాంత్‌రెడ్డి, భక్తవత్సలరెడ్డి, యరటపల్లి శేఖర్‌రెడ్డి, అర్షిత్‌రెడ్డి, బట్టా జయప్రకాష్, పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి టీడీపీకే సాధ్యం

దగదర్తి(బిట్రగుంట), మే 1: పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలేపాటి సుబ్బానాయుడు అన్నారు. దగదర్తి మండలం ఉలవపాళ్ల ఎస్టీకాలనీలో బుధవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలంటే నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కావలి ఎమ్మెల్యేగా దగుమాటి క్రిష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. బాబు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు.

తెల్లగుంటలో టీడీపీ ఎన్నికల ప్రచారం

బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంటలో టీడీపీ ఎన్నికల ప్రచారం మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరావు ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. స్థానిక నేతలు సనిగంటి వేణు, ఏటుకూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఐదు కుటుంబాలు టీడీపీలో చేరారు. మండల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్‌రెడ్డి వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చేవూరి రాజా, రాచగిరి వేణు, ఆర్.రాజా, పట్టెం రామచంద్ర, చేవూరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి వేషధారణలో ప్రచారం

కావలిటౌన్, మే 1: టీడీపీ అభ్యర్థుల గెలుపు కోసం టీడీపీ, జిల్లా రైతు సంఘం నాయకుడు రామిరెడ్డి కృష్ణారెడ్డి బ్రహ్మంగారి వేషధారణలో వినూత్నంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం పట్టణ జొన్నాయగుంట ప్రాంతంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ బ్రహ్మంగారి కాలజ్ఞానంలో కావలి కనకపట్నంగా మారుతుందని, అది చంద్రబాబునాయుడు, టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల వల్లే సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోట్లూరు శ్రీనివాసులు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ తిరువీధి ప్రసాద్, వంశీగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


బ్రహ్మంగారి వేషధారణలో కృష్ణారెడ్డి

ఘనంగా మేడే వేడుకలు


కందుకూరు : జెండా ఆవిష్కరిస్తున్న రావుల

కందుకూరు, మే 1: ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను బుధవారం కందుకూరులో ఘనంగా నిర్వహించారు. సీపీఐ అనుబంధ కార్మికసంఘం ఏఐటీయూసీ, సీపీఎం అనుబంధ కార్మికసంఘం సీఐటీయూల ఆధ్వర్యంలో వాడవాడలా అరుణ పతాకాలు రెపరెపలాడాయి. సీపీఐ జాతీయ నాయకుడు రావుల వెంకయ్య, నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబులు ఎర్రజెండాలు ఎగురవేశారు. సీపీఐ కార్యాలయంతో పాటు కేసరిగుంట కాలనీ, ఉప్పుచెరువు, నాంచారమ్మకాలనీ తదితర ప్రాంతాలలో ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బి.వెంకటేశ్వర్లు, ఎస్కే హుస్సేన్, ఆదినారాయణ, ఎం. లక్ష్మీనారాయణ, వై.కొండయ్య, తదితరులు పాల్గొన్నారు. సీపీఎం, సీఐటీయూల ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయంతో పాటు అంబేడ్కర్ బొమ్మసెంటర్, ఉప్పుచెరువు, సుందరయ్యనగర్, కోటారెడ్డి ఆసుపత్రి సెంటర్, ఆర్టీసీ డిపో సెంటర్, ఏరియా ఆసుపత్రి సెంటర్లలో కార్మిక పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్‌ఏ గౌస్, మున్వర్‌సుల్తానా, డి. రామమూర్తి, ఎం.పద్మ, చదలవాడ మల్లికార్జున, టి.రాము, నరసింహం తదితరులు పాల్గొన్నారు.


కావలిటౌన్ : మేడే సంబరాల్లో కార్మికులు

కావలిటౌన్ : పట్టణంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం, ఆటో యూనియన్‌లు, ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎస్‌ల ఆధ్వర్యంలో మేడే వేడుకలు జరిగాయి. సీఐటీయు గౌరవాధ్యక్షుడు పెంచలయ్య పర్యవేక్షణలో ప్రదర్శన జరిగింది. మున్సిపల్ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకుడు తిరుపాల్ జెండా ఆవిష్కరిచారు. కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. సీఐటీయూ నేతలు మల్లికార్జునరావు, వెంక య్య, మధుసూదన్‌రావు, కృష్ణమోహన్, కృష్ణయ్య, శీనయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు. ముసునూరులోని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. ఆర్టీసీ ఎస్‌డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో డిపో వద్ద జెండా ఆవిష్కరించారు.

లింగసముద్రం : లింగసముద్రంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు, చింతా సుధాకర్, ఆర్ అక్కయ్య, ఎస్కే హజరత్, శ్రీనివాసులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు సీహెచ్ రమాదేవి, సీహెచ్ ప్రభావతి, కృష్ణకుమారి, మధులత, సీఐటీయు నాయకులు సురేష్ పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలంలోని ఇబ్రహీంపేటలో రైల్వే కార్మికులు, జువ్వలదిన్నెలో సీపీఎం సీనియర్ నేత కే.వెంకయ్య వ్యవసాయ కార్మికులు మేడే వేడుకలు జరుపుకున్నారు. ఇబ్రహీంపేటలోని సీపీఎం కార్యాలయ ఆవరణలో మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డమ్ము భాస్కర్, శంకరయ్య, ఎన్.రామయ్య, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘ మండల అధ్యక్షుడు తుమ్మల శీనయ్య, బాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

'బుర్రా' ప్రవర్తనతో కమ్మ సామాజిక వర్గానికి అవమానం!

● పార్టీ మారాలని నిర్ణయం : వైసీపీ నాయకులు

కందుకూరు, మే 1: కందుకూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రవర్తన కమ్మ సామాజిక వర్గానికి చాలా అవమానంగా ఉందని వైసీపీ సీనియర్ నాయకుడు కొల్లూరి కొండయ్య, వలేటివారిపాలెం మండల మాజీ కన్వీనర్ దామా మహేష్, మాజీ కౌన్సిలర్ పొడపాటి నాగేశ్వరరావు, వాకా నాగరాజురెడ్డి తదితరులు ఆరోపించారు. బుధవారం సాయంత్రం కందుకూరులో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం కష్టపడ్డవారిని చిన్నచూపు చూడటమే గాక సామాజిక వర్గాల వారీగా కించపరిచేలా ప్రవర్తిస్తున్నారని, నాయకుల పట్ల అమర్యాదగా వ్యవహరిస్తున్నారన్నారు. ఆయన వ్యవహారశైలి నచ్చక పార్టీ మారాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. జగన్ పాదయాత్ర సమయంలో నా ఇంట్లోనే బసచేశారని, ఆయనతో తనకు ఎంతో అనుబంధం ఉందని, అలాంటి నాపట్ల బుర్రా అహంకారపూరితంగా అవమానకరంగా ప్రవర్తించారని కొల్లూరి కొండయ్య విమర్శించారు. కమ్మ సామాజిక వర్గం ఓట్లేయకుంటే నేను గెలవలేనా అని మాట్లాడటమే కాక కమ్మ, రెడ్డి సామాజికవర్గంలోని కొందరి పేర్లు చెప్పి తాను గెలిచాక వారి ఫొటోలు పోస్టాఫీసు సెంటర్‌లో వేయించి ఏ అధికారి వీరికి పనిచేయడానికి లేదని ప్రకటిస్తానని మాట్లాడుతున్నారని ఆరోపించారు. కందుకూరు అభ్యర్థి ఎంపికలో జగన్ పొరపాటు చేశారన్నారు. ఈనెల 3న టీడీపీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావుల సమక్షంలో టీడీపీలో చేరుతున్నట్లు ప్రకటించారు.

కాకర్ల సురేష్ కోసం ఇంటింటి ప్రచారం

కొండాపురం, మే 1: ఉదయగిరి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కాకర్ల సురేష్‌ను గెలపించాలంటూ మండలంలోని భీమవరప్పాడు పంచాయతీలో బుధవారం ఆయన సోదరుడు సునీల్ సతీమణి కాకర్ల సురేఖ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలతోపాటు జనసేన, బీజేపీ ఉమ్మడి మేనిఫెస్టోలో అంశాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేసి దానివలన కలిగే ప్రయోజనాలను వివరించారు. రానున్న ఎన్నికలలో టీడీపీకి ఓటు వేయాలని, ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాకర్ల సురేష్‌ను, నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎమ్.ఓంకారం, పరిశీలకుడు కే.సుబ్బారావు, మాజీ సర్పంచు సీహెచ్.క్రిష్ణ, ఎమ్.వెంకటేశ్వర్లు, వీ.శ్రీనావాసులు, నాయకులు యారవ క్రిష్ణయ్య, పీ.రమేష్, జనసేన నాయకులు ఆకుల వెంకట్, తిప్పినేని రమేష్, బీజేపీ, ఎమ్ఆర్‌పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ నగదు బ్యాంకు ఖాతాలో వేయవద్దు

● అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా

కావలి, మే 1: సామాజిక పింఛన్లు బ్యాంకు ఖాతాలో వేయవద్దని, వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే ఇవ్వాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్ మల్లి కోరారు. ఈ మేరకు బుధవారం కావలి ట్రంకురోడ్డులో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద ధర్నా చేసి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, దివ్యాంగులు బ్యాంకుల వద్దకు వెళ్లాలంటే ఇబ్బందులు పడతారన్నారు. బ్యాంకులలో ఆర్థికలావాదేవీలు జరగకపోవటం వారి ఖాతాలలో బ్యాలెన్స్ సక్రమంగా లేకపోవడం, ఒక వేళ ఏదైనా అప్పులు ఉంటే బ్యాంకర్లు వాటిని తీసుకునే ప్రమాదం ఉందన్నారు. కనుక పింఛన్ ఇళ్ల వద్దనే ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నేతలు జరుగు మల్లి విజయరత్నం, చౌటూరి వెంకటరత్నం, రమేష్, రవికుమార్, జడ్డా వాసు, ముక్కు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డి, ఇంటూరిలను ఆశీర్వదించండి : దివి శివరాం


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

వలేటివారిపాలెం, మే 1 : ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో నెల్లూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరావును ఆశీర్వదించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం కోరారు. వలేటివారిపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో శివరాం పాల్గొన్ని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు సాధు శ్రీలత, నాయకులు కాకుమాను అంజనేయులు, గోచిపాతల మోషే, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, కాకుమాని హర్ష, వీరమోసు అంజయ్య పాల్గొన్నారు.

అనంతసాగరం ఎస్సీ కాలనీ వాసులు టీడీపీలో చేరిక

కందుకూరు : మండలంలోని అనంతసాగరం ఎస్సీ కాలనీలో 10 కుటుంబాల వారు వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే దివి శివరాం సమక్షంలో బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఆయన అనంతసాగరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీలో చేరిన వారిలో ఎస్సీ కాలనీకి చెందిన అక్కిలగుంట మాల్యాద్రి, నరసింహం, మాధవ, కోటేషు, రాకేష్, పెదమాలకొండయ్య, లక్ష్మి, ధనమ్మ, సువార్త, ధనమ్మ, లత, గౌడపేరు మాలకొండయ్య తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు నార్నె రోశయ్య, భైరపనేని కోటయ్య, భైరపనేని రమణయ్య, గోగినేని శివరామయ్య, బోయపాటి శ్రీనివాసులు, భైరపనేని నారాయణ, తదితరులు పాల్గొన్నారు.


31వ వార్డులో క్రిష్ణారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న టీడీపీ శ్రేణులు

ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోవద్దు

● పదేళ్లుగా ఏమి చేశాడో నిలదీయండి ● కావలి పట్టణం, రూరల్‌లో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి ప్రచారం

కావలి/కావలి రూరల్, మే 1: పదేళ్లు ఎమ్మెల్యేగా ఉన్న ప్రతాప్‌కుమార్‌రెడ్డి కావలికి ఏమి చేశాడో ప్రజలు నిలదీయాలనిచ ఆయన మాయమాటలు నమ్మి మోసపోవద్దని ఎన్డీఏ కూటమి కావలి అసెంబ్లీ అభ్యర్థి దగుమాటి వెంకట (కావ్య)క్రిష్ణారెడ్డి తెలిపారు. బుధవారం కావలి పట్టణ 29, 31 వార్డులలో, రూరల్ మండలంలోని సిరిపురం, నారాయణపురం, చలంచర్ల గ్రామాలలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో ప్రజలు ఆయనకు బారీ గజమాలలతో స్వాగతించారు. ఆయనప్రజల్లోకి వెళుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ కూటమి మేనిఫెస్టో ద్వారా కలిగే ప్రయోజనాలను వివరిస్తూ టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటేయాలని విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాపూజీ నగర్‌ను మున్సిపాల్టీ లేఅవుట్ వేసి విక్రయించినా నేటికీ కనీస మౌలిక వసతులు కల్పించకపోవటం దారుణమన్నారు. ఐదేళ్లుగా ఎమ్మెల్యే అధికారంలో ఉండి కూడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇక్కడ ప్రధాన సమస్యలైన డ్రైన్లు, రోడ్ల నిర్మాణం చేపడతానన్నారు. ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దనదాహంతో దాచుకోవటం దోచుకోవటం తప్ప అభివృద్ధిపై ద్యాస లేదన్నారు. కావలిని అరాచకాలకు, గంజాయికి కేంద్రంగా మార్చారన్నారు. ఆయన దోపిడీలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసేందుకు టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించి నారా చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా చేసుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా 29వ వార్డులో ఇద్దరి వైసీపీ నాయకలు, 31వ వార్డులో గంగినాయుడు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు టీడీపీలో చేరగా వారికి కావ్య పార్టీ కండువాలను వేసి ఆహ్వానించారు. కావలి పట్టణంలో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తికొండ క్రిషోర్, మలిశెట్టి వెంకటేశ్వర్లు, మొగిలి కల్లయ్య, మన్నవ రవిచంద్ర, జ్యోతి బాబూరావు, బీజేపీ నాయకలు కందుకూరి సత్య నారాయణ, అంచిపాకల కమల, కే.బ్రహ్మానందం, జనసేన నాయకులు పొబ్బా సాయి విఠల్, టీడీపీ నాయకులు సూరే మదన్‌మోహన్‌రెడ్డి, తటవర్తి వాసు, మంచాల ప్రసాద్, దామా మాల్యాద్రి, కాంద్ర గంగినాయుడు, మధుబాబు నాయుడు, మక్కెన హరిబాబు, విశ్వశాంతిరమణయ్య, తటవర్తి రమేష్ , జేజినాయుడు తదితరులు పాల్గొన్నారు.

● కావలిరూరల్ మండలం సిరిపురం, నారాయణపురం, చలంచర్ల గ్రామాలలో బుధవారం సాయంత్రం టీడీపీ అభ్యర్థి దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఎన్నికల ప్రాచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామాలు మీదుగా కావలి కాలువ పోతున్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఎండిపోతున్న పంటలకు సోమశిల నీరు అందించలేకపోవటంతో రైతులు నానా అగచాట్లు పడ్డారన్నారు. సిరిపురం చెరువుకింద ఉన్న రోడ్డుపైకి చెరువు నుంచి ఊట, మట్టి వస్తూ రోడ్డు దెబ్బతింటున్నా దానికి గోడ కట్టలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. ఈ ప్రాంత చెరువులలో ఉన్న గ్రావెల్, మట్టి అమ్ముకుని కోట్లు గడించారే కానీ చెరువులు బాగుచేద్దామన్న ఆలోచన వైసీపీకి లేదన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించినా ఆయన చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. సిరిపురంలో గిరిజనులకు కనీసం పక్కా ఇళ్లు నిర్మించలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో వేసిన రోడ్లు, డ్రైన్లు తప్ప వైసీపీ పాలనలో ఎక్కడా తట్టెడు మట్టి వేయలేదన్నారు. సిరిపురం ఉప సర్పంచ్ ఉప్పాల జ్వాల రావు, వైసీపీని వీడి టీడీపీలో చేరగా ఆయనను క్రిష్ణారెడ్డి సాదరంగా ఆహ్వా నించారు. ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడు రాంప్రసాద్, గంటా మల్లికార్జున, గుర్రం సునీల్, చాగంటి వెంకటేశ్వర్లు, మానం మోహన్,గుర్రం వెంకటసుబ్బయ్య, కోరా రమేష్, పరుసు తిరుపతి, కన్ని చెన్నయ్య, సుల్తాన్ బాష తదితరులు పాల్గొన్నారు.

● **28వ వార్డులో క్రిష్ణారెడ్డి తనయ ప్రచారం**

కావలి పట్టణం 28వ వార్డులో బుధవారం క్రిష్ణారెడ్డి తనయ సంహితారెడ్డి ఎన్నికల ప్రచారం చేపట్టి ఎమ్మెల్యేగా తన తండ్రిని, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, వార్డు ఇన్‌చార్జి నాగిశెట్టి మాలకొండయ్య, గంగుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.


సిరిపురం ఉపసర్పంచు జ్వాలరావును ఆహ్వానిస్తున్న క్రిష్ణారెడ్డి


28వ వార్డులో ప్రచారం చేస్తున్న క్రిష్ణారెడ్డి తనయ సంహితారెడ్డి

వైసీపీ ప్రభుత్వ పాలనలో జిల్లాలోని సాగునీటి సంఘాలు నిర్వీర్యమయ్యాయి. అధికారంలోకి రావడంతోనే సాగునీటి సంఘాలను రద్దు చేసింది. సాగునీటి సంఘాలు నిర్వీర్యం కావడంతో ఈ ఐదేళ్ల కాలంలో ఒక పంట కాలువలో కూడా పూడికతీత చేపట్టలేదు. దీంతో పంట పొలాలకు నీరు పారక అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు. చివరకు రైతులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సొంత నిధులతో పూడికతీత చేపట్టారు.



అధ్వానంగా పంట కాలువ

- ఐదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థ
- పంట కాలువలు అధ్వానం
- కనీస నిర్వహణ కూడా కరువు
- సాగునీటికి ఆయకట్టుదారుల ఇబ్బందులు
- అన్నదాతలే స్వచ్ఛందంగా పూడికతీత

నీటి సంఘాలకు నీళ్లొదిలారు!

సంగం, మే 1: జిల్లాలో 738 సాగునీటి సంఘాలు ఉండగా, ప్రతి ఐదేళ్లకోసారి వీటికి ఎన్నికలు నిర్వహిస్తారు. ఒక్కో సంఘంలో అధ్యక్షుడితోపాటు ఐదుగురు డైరెక్టర్లను ఎన్నుకుంటారు. వీరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుమతితో ఇరిగేషన్ అధికారుల సమక్షంలో సంఘాలు పనిచేస్తాయి. పొలాల నుంచి రెవెన్యూ శాఖ వసూలు చేసే నీటి తీరువా పన్నుల ద్వారా నిధులు కేటాయిస్తారు. ఈ నిధులతో సాగునీటి సంఘాలు ఆయకట్టు పరిధిలోని అవసరమైన కాలువల్లో పూడికతీత చేపట్టేవారు. ప్రతి ఏటా సీజన్‌కు ముందు నిధుల కోసం ఎదురుచూడకుండా సంఘాల ఆధ్వర్యంలో పంట కాలువల్లో నామినేషన్ కింద పూడికతీత చేపట్టేవారు. తద్వార సాగునీటి కాలువలో సజావుగా నీరు పారడంతో పంటలు పుష్కలంగా పండేవి. నీటి తీరువా పన్ను వసూలు ఆలస్యమైనా ఆరు నెలలకో, ఏడాదికో మంజూరయినప్పుడు బిల్లులు తీసుకునేవారు.

● సాగునీటి సంఘాల రద్దు

2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక జిల్లాలో సాగునీటి సంఘాలను రద్దు చేసింది. వీటి బాధ్యతలను సంఘాల స్థాయిని బట్టి ఆయా ఇరిగేషన్ సెక్షన్ పరిధిలోని ఏఈ, డీఈ, ఈఈ, ఎస్‌ఈలకు అప్పగించారు. దీంతో కాలువల పూడికతీత బాధ్యత అధికారులపై పడింది. అంతేగాక రూ.లక్ష పైబడిన పనులకు టెండర్ విధానం తీసుకువచ్చారు. దీంతో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం యథావిధిగా జిల్లాలోని పంట కాలువల పూడికతీత పనులకు ఇరిగేషన్ అధికారులు టెండర్లు పిలిచారు. వైసీపీ నాయకులు కాంట్రాక్టర్ల అవతారం ఎత్తి టెండర్లను చేజిక్కించుకుని పనులు చేశారు. నిధులు విడుదల కాలేదు. ఈ క్రమంలో టీడీపీ హయాంలో చేసిన పనులకు సాగునీటి సంఘాలకు జిల్లాలో సుమారు రూ. 100 కోట్ల బకాయిలు ప్రభుత్వం ఇవ్వాలి. వాటిని విడుదల చేయకుండా ఆ సంఘాలను రద్దు చేశారు. దీంతో ఆ సంఘాల అధ్యక్షులు కోర్టును ఆశ్రయించారు. ఆ పనులకు అనుమతిచ్చిన జిల్లా కలెక్టర్‌నుబిల్లులు ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో జిల్లా కలెక్టర్లకు సైతం సమస్యలు ఎదురయ్యాయి. ఆ తరువాత కాలువలకు పూడికతీతకు అనుమతి ఇవ్వక, ఇచ్చిన బిల్లులు రావని పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు.


యంత్రం సహాయంతో రైతులే స్వచ్ఛందంగా పూడికతీస్తున్న పంట కాలువ

● పూడిపోయిన కాలువలు

జిల్లాలో ఇటు డెల్టా, నాన్‌డెల్టా (చెరువులు, బావులు) కింద సుమారు 8 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టులో వందలాది కాలువలు ఉన్నాయి. ఈ కాలువల్లో ఏటా పూడిక తీస్తేనే పొలాలకు సాగునీరు అందేది. లేకపోతే సాగునీరు పారుదల కష్టం. సాగునీటి సంఘాలు లేకపోవడం, నిధులు మంజూరు కాకపోవడంతో ఈ నాలుగేళ్ల పంట కాలువలో నాచు, గుర్రపుడెక్క తొలగించిన పాపాన పోలేదు. దీంతో సాగు నీరు పారడం కష్టంగా మారింది.

● రైతులే స్వచ్ఛందంగా..

డెల్టాలో కొన్ని కాలువల్లో పూడికతీసే నాథుడే లేకపోవడంతో రైతులే చందాలు వేసుకుని పూడికతీత చేపట్టారు. ఇలాంటి పరిస్థితి ఏ ప్రభుత్వంలోనూ జరగలేదని అన్నదాతలు అంటున్నారు.

పంట కాలువలు అధ్వానం



తరుణవాయిలో నాకు నాలుగు ఎకరాల పొలం ఉంది. నాలుగేళ్లగా పంట కాలువలు పూడికతీత చేపట్టక అధ్వానంగా తయారయ్యాయి. నీళ్ల పారక దిగుబడి తగ్గిపోయి నష్టాలు వచ్చాయి.

- తిప్పిరెడ్డి, ఏఎస్ కండ్రిక, సంగం

సొంత నిధులతో పూడికతీత



వైసీపీ పాలనలో పంట కాలువల్లో పూడిక తీయలేదు. అధికారుల చుట్టూ తిరిగాం. పట్టించుకున్న నాథుడే లేడు. దీంతో రైతులంతా మాట్లాడుకుని చందాలు వేసుకుని కాలువల్లో పూడికలు తీసుకున్నాం.

- రమణారెడ్డి, రైతు, వెంకటేశ్వరపురం

స్కిల్ సెన్సెస్ అంటే ఏందన్నా..!



అదీ మ్యాటరు

అన్నా... చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్ రెండు రోజుల క్రితం విడుదల చేసిన మేనిఫెస్టో చూసావా..? చూసా తమ్ముడూ.. దాంట్లో స్కిల్‌సెన్సెస్ చేపతామని చెప్పారన్నా... అంటే ఏందన్నా... అర్థం కావట్లే..? ఓ అదా తమ్ముడూ... స్కిల్‌సెన్సెస్ అంటే మనం ఇంతవరకు కులగణాంకాలు, మత గణాంకాలు చూసాం కదా.. అలానే అది నైపుణ్య గణాంకం... చంద్రబాబు విజనరీ కదా... ఆయన గొప్ప ఆలోచనతో ఇంతవరకు దేశంలోనేకాదు.. ప్రపంచంలోనే ఏదేశంలోనూ చేపట్టని విధంగా స్కిల్‌సెన్సెస్‌ను రాష్ట్రంలో చేపట్టనున్నారు. అంటే ప్రతి వ్యక్తికి ఏరంగంలో నైపుణ్యం ఉంది... ఏ రంగంలోనూ నైపుణ్యం లేకపోతే ఏ రంగంపై వారికి ఆసక్తి ఉంది... అని స్త్రీ, పురుషుల వద్ద నుంచి గణాంకాలు సేకరిస్తారు తమ్ముడూ... దీని వల్ల ఏం ఉపయోగం అన్నా.. ఉంది తమ్ముడూ... ఏదైనా ఒక వ్యక్తి తనకు ఏదో ఒక రంగంలో నైపుణ్యం ఉండి, ఆ నైపుణ్యంతో ఆర్థికంగా ఎదగాలంటే పెట్టుబడి లేక తన నైపుణ్యాన్ని వృథా చేసుకుంటాడు. అలా కాకుండా ప్రభుత్వం తరుపున ఏరంగంలో అయితే ఓ వ్యక్తికి నైపుణ్యం ఉంటుందో దానికి తగ్గట్లు ప్రభుత్వం ఆసరా కల్పించి ఆ వ్యక్తి నైపుణ్యం వృథా కాకుండా చేయూతను అందిస్తుంది. దాంట్లో ఆర్థికంగా ఎదిగేలా చేస్తుంది. అయితే తమ్ముడూ ఈ స్కిల్స్ అనేవి పైచదువులు చదివిన వారికే కాదు.. కొద్దిగా చదువుకుని కార్పెంటర్‌గా, రాడ్‌బెండర్‌గా, భవననిర్మాణ కార్మికుడిగా, డ్రైవర్‌గా... ఇలా ఒక్కొక్కరికి ఒక్కో రకం నైపుణ్యం ఉంటుంది కదా..? అవన్నీ ప్రభుత్వం గణాంకాలు సేకరించడం ఈ స్కిల్‌సెన్సెస్ లక్ష్యం... ఓ అలాగా అన్నా ఈ స్కిల్‌సెన్సెస్ వల్ల ఇంత ఉపయోగం ఉందా... సూపర్ అన్నా... అన్నా... చంద్రబాబునాయుడు ఎట్లైనా తెలివైనోడన్నా... ఎప్పుడూ ఆయన మైండ్ సెట్ యువత తన కాళ్ల మీద తాను నిలబడి రాష్ట్రానికి ఎలా ఉపయోగపడతారనే దానిపైనే ఉంటుందన్నా... ఆయన విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రపంచంలో ఏ ప్రభుత్వం చేపట్టని స్కిల్‌సెన్సెస్‌ను చేపతామని చెప్పారన్నా... సూపర్బ్ అన్నా.. చంద్రబాబా.. మజాకా ..!


- జలదంకి

- గతంలో మాస్ రాజకీయాలకు అడ్డా
- నేడు అభివృద్ధికి పట్టం

ముఖచిత్రం

హేమాహేమీల సెగ్మెంట్ నెల్లూరు సిటీ





నెల్లూరు, మే 1 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగరం అంటే ఏసీ సుబ్బారెడ్డి, ఆనం వివేకానందరెడ్డి, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, పోలుబోయిన అనీల్‌కుమార్ వంటి మాస్ లీడర్లు గుర్తుకొస్తారు. వీరంతా ప్రజల మధ్యే తిరుగుతూ రాజకీయం చేసిన నాయకులు. నాడు మాస్ రాజకీయాలకు అడ్డాగా ఉన్న నగర నియోజకవర్గం నేడు అభివృద్ధికి పట్టం కడుతోంది.

ఇప్పుడు నెల్లూరు సిటీగా ఉన్న అసెంబ్లీ నియోజకర్గం 2009కు ముందు నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గంగా ఉండేది. నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఏర్పడ్డాక నెల్లూరును నెల్లూరు సిటీ అసెంబ్లీ సీటుగా మార్పు చేశారు. నెల్లూరు నియోజకవర్గం 1952లో ఏర్పాటైంది. 1952 నుంచి 1983 వరకు నెల్లూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ హవా కొన సాగించింది. అప్పట్లో కాంగ్రెస్‌కు పోటీగా గట్టి రాజకీయ పార్టీలు లేకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులే పోటీకి దిగేవారు. ఆ సమ యంలో ఆనం చెంచు సుబ్బారెడ్డి(ఏసీ సుబ్బారెడ్డి), ఆనం వెంకటరెడ్డి వంటి ఉద్ధండులు నెల్లూరు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. 1983లో టీడీపీ ఆవిర్భవించినప్పటి నుంచి నెల్లూరులో రాజకీయ ముఖచిత్రం మారి పోయింది. 1983లో టీడీపీ తరఫున ఆనం రామ నారాయణరెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1985 ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించగా, 1989లో జక్కా కోదండరామిరెడ్డి ఇండిపెండెంట్‌గా పోటీచేసి విజయం సాధించారు. 1994లో తాళ్లపాక రమేష్‌రెడ్డి టీడీపీ తరఫున విజయం సాధించి ఎన్టీఆర్ మంత్రి వర్గంలో పనిచేశారు. 1999, 2004లలో జరిగిన ఎన్నికల్లో ఆనం వివేకానందరెడ్డి వరుసగా రెండుసార్లు గెలుపొందారు. అప్పుడే రాజకీయాల్లో ఆనం మార్క్ ఏర్పడింది.

ఇక 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో నెల్లూరు సిటీగా రూపాంతరం చెందిన నియోజకవర్గంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ నుంచి పోలుబోయిన అనీల్‌కుమార్ యాదవ్ గెలుపొందారు. ఆయన జగన్మోహన్‌రెడ్డి మంత్రివర్గంలో పనిచేశారు. 2014లో పొంగూరు నారాయణ సిటీ నుంచి పోటీ చేయకపోయినా మున్సిపల్ శాఖ మంత్రిగా ఆయన నెల్లూరు సిటీని సొంత నియోజకవర్గంగా ఎంచుకున్నారు. అలానే 2019లో నారాయణ సిటీ నుంచి పోటీ చేశారు. కాగా 1983 తర్వాత రెండు సార్లు టీడీపీ, మూడుసార్లు కాంగ్రెస్, రెండు సార్లు వైసీపీ, ఓసారి పీఆర్పీ విజయం సాధించా యి. ప్రస్తుతం టీడీపీ నుంచి పొంగూరు నారాయణ, వైసీపీ నుంచి ఎండీ ఖలీల్ అహ్మద్‌లు పోటీ పడుతున్నారు. రాష్ట్ర రాజకీయాల్లో తమ బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న పలువురు ఉద్ధండ రాజకీయ నాయకులు నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించడం విశేషం.

సంవత్సరం	ఎమ్మెల్యే	పార్టీ
2019	పీ అనీల్‌కుమార్ యాదవ్	వైసీపీ
2014	పీ అనీల్‌కుమార్ యాదవ్	వైసీపీ
2009	ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి	పీఆర్‌పీ
2004	ఆనం వివేకానందరెడ్డి	కాంగ్రెస్
1999	ఆనం వివేకానందరెడ్డి	కాంగ్రెస్
1994	తాళ్లపాక రమేష్‌రెడ్డి	టీడీపీ
1989	జక్కా కోదండరామిరెడ్డి	ఇండిపెండెంట్
1985	కూనం వెంకటసుబ్బారెడి	కాంగ్రెస్
1983	ఆనం రామనారాయణరెడ్డి	టీడీపీ
1978	కూనం వెంకటసుబ్బారెడ్డి	కాంగ్రెస్
1972	ఆనం వెంకటరెడ్డి	కాంగ్రెస్
1967	ఎంఆర్ అన్నదాత	జనసంఘ్
1962	గంగా చిన కొండయ్య	కాంగ్రెస్
1955	ఆనం చెంచు సుబ్బారెడ్డి	కాంగ్రెస్

దుస్థితిలో ఉదయగిరి నియోజకవర్గ రోడ్లు

తట్టెడు మట్టి వేయని వైనం

నువ్వు నడిచిన దారే జగనన్నా..!

కొండాపురం, మే 1: గత (2019) సార్వత్రిక ఎన్నికలకు ముందు ప్రతిపక్షనేతగా ఉన్న జగన్మోహనరెడ్డి ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని కలిగిరి, కొండాపురం మండలాల పరిధిలో సుమారు 55 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేశారు. కలిగిరి మండలం తూర్పుగుడ్లదొన గ్రామం నుంచి 40 కిలోమీటర్ల దూరం జగన్ పాదయాత్ర చేశారు. జగన్ నడచిన ఈ రహదారిలో పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఉన్నాయి. ఆయన యాత్ర కొండాపురం మండలం శెట్టిపాలెంలోకి పాదయాత్ర ప్రవేశించి రాళ్లపాడు రిజర్వాయరు వరకు సుమారు 15 కిలోమీటర్ల దూరం సాగింది. ఆరోడ్డులో కూడా అప్పటికే చిన్నపాటి గుంతలు ఉండగా అవి నేడు పెద్ద గుంతలుగా మారాయి. గెలిచిన తర్వాత జగన్ ఈరోడ్డు సంగతే పూర్తిగా మరచి పోయాడు. ఈ విషయమై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


దెబ్బతిన్న కొండాపురం-కలిగిరి రోడ్డు మార్జిను


గుడవళ్లూరు గ్రామం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంత


ఆదిమూర్తిపురం గ్రామానికి వెళ్లే రోడ్డు దుస్థితి

ఈసారి సెలవలన్నీ ఇంటికాడే !

రమేష్: అరే... బావా.. ఈ సారి పిల్లల సెలవలకి ఎక్కడికి పోలేని పరిస్థితిరా... ఈ ఎలక్షన్లు కూడా ఇప్పుడే వచ్చాయి కర్మగాలి..

సాయి: పోస్లే రే మావా. ఖర్చంతా మిగిలిపోయిల్లా... ఎండలు తప్పించుకుంటివి. హాయిగా ఇంటికాడే ఉండు

రమేష్: ఇంటిదగ్గర యాడ్రా ఉండేది. మన పార్టీవోళ్లు ఉంచుతుండ్రా... రోజు ప్రచారాలకి తీసుకోపోతుడ్రే...!

సాయి: పోకపోతే ఏంట్రామావా. పార్టీ అధికారంలోకి రావద్దా... రేపు అధికారంలోకి వస్తేనే కదా... మావ మాట సాగేది.

రమేష్: అది నిజమే కానీ... పాపం పిల్లలు ఫీలైపోతున్నార్రా... సెలవలకు ఎక్కడికి తీసుకుపోవట్లేదని..

సాయి.: ఇంకెంతలే మావ చిర్రుగా 12 రోజులు. కళ్లుమూసుకుని తెరిసేలోపు అయి పోతాయి. ఆ తరువాత నీ ఇష్టం..!

- నెల్లూరు రూరల్



తొలి బీసీ ఎమ్మెల్యే చెంచురామయ్య

తెలుసుకుందాం



నెల్లూరు జిల్లాలో వెనుకబడిన తరగతుల(బీసీల)కు చెందిన తొలి ఎమ్మెల్యేగా పొన్నెబోయిన చెంచురామయ్యయాదవ్ ఎంపికయ్యారు. ఆయన 1972-78 వరకు ఉదయగిరి శాసనసభ్యుడిగా పనిచేశారు. అప్పట్లో మాదాల తిమ్మయ్య(స్వతంత్ర), పొన్నెబోయిన చెంచురామయ్య యాదవ్(కాంగ్రెస్)లు పోటీ చేయగా తిమ్మయ్యకు 15,858 ఓట్లు రాగా, చెంచురామయ్యకు 30,082 ఓట్లు వచ్చాయి. 1975 ఫిబ్రవరి 24న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఉదయగిరి ప్రాంత సమస్యలపై గొంతెత్తారు. పేదలు అధికంగా ఉండే మా నియోజకవర్గ ప్రజలు రాగి సంగటి తింటున్నారని, వరి అన్నానికి నోచుకోలేదని ఆయన గళమెత్తారు. వారి బాధ నేను చూడలేకున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాధారంతోనే పంటలు పండించే తన నియోజకవర్గంలో జలాశయం నిర్మిస్తే రైతులు వరి సాగు చేసి అన్నానికి నోచుకుంటారన్నారు. గండిపాలెంలో జలాశయ నిర్మాణానికి చర్యలు తీసుకోకపోతే ఇక తాను అసెంబ్లీలో అడుగుపెట్టనని భీష్మించారు. ఈ తరుణంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు రూ.1.30 కోట్ల నిధులతో 1975 మండలంలోని గండిపాళెం జలాశయానికి శంకుస్థాపన చేశారు.

- ఉదయగిరి